
శ్రీరస్తు.

ఉద్భటారాధ్య చరిత్రము.

తెనాలి రామలింగకవి ప్రణీతము.



మాహిష్మతీముద్రణశాలయందు

ముద్రితము.

ముక్త్యాల.

1925

వెల రు 1-0-0.

పీఠిక

[శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు.]

నాస్వతంత్రతను నపూర్వములగు సత్ప్రబంధములను వెల్లడించుట సంభవించినది. ఇప్పుడు ప్రకటితమయిన యుద్భటారాధ్యచరిత్ర మట్టియపూర్వసత్ప్రబంధములలో నొక్కటి. దీనికి

కర్త తెనాలి రామలింగకవి.

అనఁగానే దీనిప్రబంధకర్తృత్వము గొంత సమర్థిత మగునుగదా! తెనాలి రామలింగకవియని, తెనాలి రామకృష్ణకవియని యొక్కనినే యిటునిటుగూడఁ లోకము పేర్కొనుట గలదు. తొలుత నాతఁడు శైవుఁడనియు, నప్పుడు రామలింగఁడని పేరొందెననియుఁ, దర్వాత వైష్ణవము పుచ్చుకొనెననియు, నప్పుడు రామకృష్ణుఁడని మార్పుపేర నొందెననియుఁ బ్రతీతి. దీనిని వీరేశలింగముపంతులుగారు మొదలగువారు గొందఱు నమ్మిరి. మఱికొందఱు నమ్మరయిరి. * ఆ రెండుపేళ్లు నొక్కనివే యని నేనును విశ్వసించుచున్నాఁడను. అట్లు విశ్వసించుట కిది వఱకున్న యైతిహ్యమొక్కటియే కాక యపూర్వముగాఁ గొన్ని యాధారములు నాకగపడినవి. తెలుపుచున్నాఁడను:—

[రామలింగఁడే రామకృష్ణుఁడు.]

రామకృష్ణకవికృతములుగా నిదివఱకు దొరకి ప్రకటితములయి యున్న గ్రంథములు రెండు. అవి పాండురంగమాహాత్మ్యమును ఘటికాచలమాహాత్మ్యమును. రామలింగకవికృతిగా నిప్పుడు క్రొత్తగా దొరకి ప్రకటితమయినది యుద్భటారాధ్యచరిత్రము. తొల్త నాతఁడు శైవుఁడుగానుండి తర్వాత వైష్ణవుఁడుగా మాఱెననియే నేనిందు

* విశ్వకర్మవంశ్యుఁడు ధీరజనమనోరంజనకర్త తెనాలి రామలింగకవి యొకఁడున్నాఁడు. అతఁడు వేఱు.

ముందు నిరూపింపనున్నాఁడనుగాన యుద్భటారాధ్యచరిత్రము మును పటి గ్రంథముగాను తక్కినరెంటిని దర్వాతివానిఁగాను దెలుపు చున్నాఁడను.

ఉద్భటారాధ్యచరిత్రమున రామలింగకవి వంశవిషయము నిట్లు తెల్పుకొన్నాఁడు:—

సీ. కౌండిన్యమునిరాజమండలేశ్వరవంశ, పాథోధిసవసుధాభానుమూర్తిఁ
బాలగుమేలేశపదపద్మయుగళద్వయి, ధ్యానధారణసముదాత్తచిత్త
మునితాతయాతయామానామశ్రావిత, విపులమహాయుజార్వేదివేది
రామేశ్వరస్వామిరమణీయకరుణావి, శేషపోషితవిలసితసమగ్ర

గీ. సహజసాహిత్యమాధురీసంయుతాత్మ, లక్కమాంబకు నుసయశోలక్ష్మి వెలయు
రామధీమణికిని బుత్త్రి రామలింగ, నామవిఖ్యాతుఁ గావ్యనిర్ణయధురీణు.

గద్యమునందును,—"వీరేశ్వర గురుతరేణ్యచరణారవిందసట్ప్రగణ సకలకళాధర రామయార్య సుపుత్త్రి సుకవిజనమిత్ర కుమారభారతీబిరుదాభిరామ రామలింగయ ప్రణీత" మనియున్నది.

పాండురంగమాహాత్మ్యమున రామకృష్ణకవి యిట్లు చెప్పు కొన్నాఁడు.

సీ.... శైవవైష్ణవపురాణావళీసానార్థ, ములు నీకుఁ గరతలామలకనిధులు

గీ. లంద్రభూమిచాగ్రహారాధిపైన, శ్రీతెనాల్యగ్రహారవిర్ణేత నగ
శాఖికాకోకిలము నీవు సరసకవివి, రమ్యగుణకృష్ణ! రామయారామకృష్ణ!

క. కౌండిన్యసగోత్రుఁడ వా, ఖండలగురునిభుఁడ ఖిలశావ్యరసనుధా
మండనకుండలుఁడవు భూ, మండలవినుతుఁడవు లక్కమాంబతనయా!.

"శారద నీరూపము రామకృష్ణకవిచంద్రా సాంద్రకీర్తీశ్వరా!"

క. వాక్కాంతాశ్రయ భట్టరు, చిక్కాచార్యుల మహాత్మ శ్రీగురుమూర్తి
నిక్కపుభక్తి భజించెద, నిక్కావ్యకళాకలాప నిర్దేశనకున్.

గద్యమున:— ఇది శ్రీసుత్పరమపద నాథనిరవధికకృపాపరిపాకపరిచితసరస కవితాసనాథ రామకృష్ణకవినాథ ప్రణీతంబైన—అనియున్నది.

III.

రామలింగకవి.	రామకృష్ణకవి.
కౌండిన్యగోత్రుండు	కౌండిన్యగోత్రుండు
శుక్లయజుర్వేది	శుక్లయజుర్వేది
తండ్రి, రామయ	తండ్రి, రామయ
తల్లి, లక్ష్మమ	తల్లి, లక్ష్మమ
కుమారభారతిబిరుదాభి	శారదనీరూపము రా
రాముండు	మకృష్ణకవిచంద్రా!

ఉద్భటచరిత్రము బాల్యమున రచించినదిగాన 'కుమారభారతి' యని బిరుదు చెప్పుకొన్నాఁడు. పాండురంగమాహాత్మ్యము ముదిమి వయసున రచించినదిగాన 'శారద నీరూపము' అని కృతిపతి తన్ను సంబోధించినట్లు చెప్పుకొన్నాఁడు. కాన యీభేదము సంగతమే. ఇన్ని సరిపడియున్నను నుద్భటచరిత్రమున రామలింగయ యని గ్రంథకర్త పేరును పాలగుమ్మి యేలేశ్వరుఁడని గురునిపేరును, పాండురంగ మాహాత్మ్యమున రామకృష్ణుఁడని గ్రంథకర్తపేరును, భట్టరు చిక్కాచార్యులని గురునిపేరును గానవచ్చుట, గద్యములరీతులు భిన్నములుగానుండుట రెండు నొక్కనివే యను సిద్ధాంతమునకుఁ గొంత బాధకముగాఁ గానవచ్చును. ఈభేదములు మతము మార్పుచే నేర్పడినవేయని నే ననెదను.

అందుకు సాధకములు.

ఇందుకుఁ శ్రీవరిణాయ మని తెనాలిరామభద్రకవికృతి యొకటి కలదు.* అం దిట్లున్నది:—

*ఇది తంజాపురిపు సరస్వతీపుస్తకభాండాగారమునఁ గలదు. శ్రీ మానవల్లి రామకృష్ణకవి, యం. ఏ. గారు దీనివిషయము 1914 సంవత్సరాదిసంచికలో "తెనాలికవులు" అను వ్యాసమునఁ దెలిపినారు. వారే దీనిప్రతిని చెన్నపురి గవర్నమెంటు లైబ్రరీకిని ఒసఁగినారు.

IV.

............కవితాఘనతామహా మత్పితామహుఁ
రామయ రామకృష్ణ కవిరాజుఁ దలంచి నుతించి మ్రొక్కెదన్.

గీ. తదనుసంభవ మణిని సుదక్షిణాపరిణయ ముఖకావ్యరచనాధురీణు సాంద్ర
కవికదంబములోనఁ బ్రఖ్యాతిఁ గన్న, యన్నయకవీంద్రు ధీసాంద్రు నభినుతింతు

*   *   *   *   *

సీ. ప్రాజ్ఞి మా పెదతాత పాండురంగాది సత్కృతులు చేసెను రామకృష్ణసుకవి
అనుజుఁడన్నప్ప మా పినతాత రచియించెఁ, బరగ సుదక్షిణాపరిణయంబు
మా తాత శ్రీగిరి చాటుకవిఖ్యాతి, శ్రీశైలమాహాత్మ్యకృతి యొనర్చె
కడిమి మా తండ్రి యమ్మడి రామకృష్ణాఖ్యుఁడవనిఁ గీర్తిఁ గనె సంస్కృతాంధ్రవచనము
గీ, ఔర యనిపించె మా యన్న వీరరాఘవాఖ్యకవి సత్కవితామహత్త్వమున వసు
నిన్నమాచాన సంతాను సెన్నదరమె? ప్రాజ్ఞహృదయాబ్జరవి రామభద్రసుకవి.

దీనింబట్టి చూడఁగాఁ బాండురంగమాహాత్మ్యాదులను రచించిన తెనాలి రామకృష్ణకవియును సుదక్షిణాపరిణయము రచించిన తెనాలి యన్నయకవియును నన్నదమ్ములని యేర్పడుచున్నది. దీనికి సరిగానే సుదక్షిణాపరిణయమున:

గీ. నవ్యసుగుణాభిరామ తెనాలిరామ, పండితాగ్రణి సత్పుత్త్రి భవ్యశాస్త్ర
హారపదాంభోజ సౌముఖ్య యన్నయాఖ్య, నన్నుఁ బిలిపించి యాదరోన్నతి నహించి.

*   *   *   *   *

గద్యము. 'ఇది శ్రీమత్తెనాలిరామేశ్వర శాశ్వతకృపాకటాక్ష లక్షిత కవితాభిరామ రామయపండిత కుమార సహజశైవాచారసంపన్న ధీమదన్నయ నామధేయ ప్రణీతంబైన సుదక్షిణాపరిణయమందు'- అనియున్నది.

ఈ సుదక్షిణాపరిణయ పద్యములవలనఁ గూడఁ దెనాలి రామకృష్ణుఁడు, తెనాలి యన్నయయు నన్నదమ్ములగుట యితరప్రమాణ నిరపేక్షముగానే యేర్పడుచున్నది. ఇద్దరును రామయపండితుని కొడుకులే; తెనాలివారే;

ఒకకాలమువారే (అది ముందు తెలియవలయును) అంతేకాక రామలింగఁడే రామకృష్ణుఁడయ్యె ననుటకుగూడ నీయనుశక్తి నావరణయమే స్వతంత్రముగా సాధించుచున్నది. ఉదాహృత గద్యపద్యములవలన నన్నయ సహజశైవాచారుఁడనియు, తెనాలిలో వెలసిన రామేశ్వరస్వామి యనుగ్రహమునఁ గవిత నేర్చినవాఁడనియు, మఱియు-

గీ. కాళిదాసాది సంస్కృతకవులఁ దలఁచి, ఆంధ్రభాషావిశేష భాషాధిపతుల
నన్నచోడాద్యులను బుద్ధిసన్నుతించి, పాలగుమి భీమగురుని సద్భక్తిఁగొలుతు.

అను పద్యమువలనఁ బాలగుమి భీమయశిష్యుఁడనియు నెఱుకపడుచున్నది. దీనింబట్టి యున్న యీకుటుంబమువారును సహజముగా శైవాచారసంపత్తికలవారనియు, తెనాలిరామలింగస్వామి భక్తులనియుఁ, బాలగుమివారి శిష్యులనియుఁ దలఁపఁగూడును. * మన ప్రస్తుత గ్రంథమగు నుద్భటచరిత్రమును రచించిన రామలింగకవి యుత్కృష్టలక్షణములు గలవాఁడు. అతని శైవాచారనిరతి యుద్భటచరిత్రమున స్పష్టముగాఁ గన్పట్టుచున్నది. మఱియు నాతఁడు 'రామేశ్వరస్వామి రమణీయకరుణావిశేషపోషితవిలసితసమగ్ర, సహజసాహిత్యమాధురీసంయుతాత్ముఁ'డనియు 'పాలగుమి పేరయవరయోగిపాదద్వయీధ్యానధారణాసమాత్తచిత్తుఁ'డనియు: జెప్పుకొన్నాఁడు. పాలగుమి పేరేశ్వరుఁడును బాలగుమిభీమేశ్వరుఁడును నన్నదమ్ములో తండ్రికొడుకులో అయియుండురు.

---

* పాలగుమివా రారాధ్యులు గాఁబోలును. రామలింగకవి కింకను నూఱేండ్లకు ముందొకఁడా యింటిపేరివాఁడు శైవాచార్యుఁడు కొండవీటి రెడ్డిరాజ్యమున నున్నట్టు శాసనమున్నది. శ్లో. పాల్గుమి శ్రీకంఠగురో: పంచాక్షరమంత్రసారరసికస్య । శిష్యాయ శిష్యపతిరప్రదిశద్ద్రాక్షారామపట్టణక్షేత్రం. శక 1386 నాఁటిది, పెదకోమటి వేమారెడ్డి శాసనము శృంగారశ్రీనాథము పదుబంధము చూచునది.

మఱి యన్నయు తన యన్నయగు రామలింగని (శ్రీకరామకృష్ణుని) బ్రస్తుతింపమన్నంత మాత్రాన వారి సౌదర్యవిషయము సందేహింపఁ దగినదేమో యనరాదు. తెనాలిగ్రామభద్రకవి తన తాత లన్నదమ్ములు ముగ్గురనియు, మొదటివాఁడు పాండురంగమాహాత్మ్యకర్త రామకృష్ణుఁడనియు, రెండవవాఁడు తనతండ్రి యగు శ్రీగిరియనియు, మూఁడవవాఁడు సుదక్షిణాపరిణయకర్త యన్నయ యనియు స్పష్టముగాఁ జెప్పినాఁడు గాన యిట్టి సందేహమునకు సందు లేదు.

అన్నయకవి మతము మార్చుకొన్నాఁ డన్నయెడ నాదరముచే నన్నగారిని బ్రస్తుతింపక పోయెనేమో! 'సహజశైవాచార' యన్న పదమాతఁడన్న నమ్ముఁదెచ్చుకొన్న వైష్ణవాచారమునుండి శైవమునస్వముచేఁ జేర్చుకొన్నదేమో! రామకృష్ణకవి తనమతముమార్పును దెలుపుకొనకున్నను, పాండురంగమాహాత్మ్యమున 'శైవవైష్ణవ పురాణావళీ నానార్థరచనా పటిష్ఠైకరమ్యమతిని' † అని తన శైవ ప్రబంధరచనమును దెలుపుకొన్నాఁడు.

తెనాలిలో నుండుటచేత నేతర్వాత తెనాలివారని యింటిపేరు కల్గినది గాని యంతకుముందు వారియింటిపేరు గార్లపాటివారని ప్రాఁతవ్రాఁతలలో నున్నది. గురుజాడ శ్రీరామమూర్తి పంతులుగారు వీరేశలింగము పంతులుగారును దీనిని జెప్పిరి. తెనాలిలోనున్న రామయపండితుఁడు శైవాచారపరుఁడుగాన యక్కడ వెలసియున్న రామలింగస్వామిపేరే తనప్రథమ పుత్త్రునికిఁ బెట్టుకొనెనని నేను దలఁచుచున్నాఁడను. అన్నయ చెప్పుటచేతనే కాక యీక్రిందిసాధనము చేతఁ గూడ నాతఁడు శైవాచారపరుఁడని రామలింగేశ్వరస్వామి భక్తుఁడని యేర్పడుచున్నది.

---

† 'శైవవైష్ణవ పురాణావళీ నానార్థములు నీకుఁ గరతలామలకనిభము' లని పాఠాంతరముకలదు. పాండురంగమాహాత్మ్యమున నీపద్యము పాఠభేదములతో నున్నది.

VII

తెనాలిలో రామలింగేశ్వరస్వామి దేవాలయమున నొకరాతి స్తంభవిగ్రహముపీఠముమీఁద నీశ్లోక మున్నది—

శ్లో. శ్రీతెనాలి నగరే ప[illegible]
ద్గార్లపాటి పురరాజమండితః
శుక్లమాఘసిత పంచమీగురౌ
రామలింగ మమలోత్సవాకృతిమ్.*

రామలింగని యింటిపేరు గార్లపాటివారని యిదివఱకు వ్రాసినవా రెవ్వరుగాని యీశ్లోకము నునికి నెఱిఁగినట్లు తెలియరాలేదు. రామలింగని యింటిపేరు తొల్లి గార్లపాటివారనుట నీశాసనశ్లోకము స్థిరపఱచుచున్నది. ఉద్భటారాధ్యచరిత్రలో రామలింగఁడు తన యింటిపేరేదో చెప్పుకొననేలేదు. రామకృష్ణుఁడై పాండురంగమాహాత్మ్యమునను చెప్పుకొనలేదు 'శ్రీతెనాల్యగ్రహారనివాసి'ననియే తనను జెప్పుకొన్నాఁడు అప్పటికి తెనాలివారని యింటిపేరు స్థిరపడియుండ వచ్చును. అన్నయ సుదక్షిణాపరిణయమునఁ 'తెనాలి' యింటిపేరు చెప్పుకొన్నాఁడు.

మన మిందుచే రామభద్రకవి చెప్పుటచేతను, పల్లిపేరు మొదలగునవి సరిపోవుటచేతను రామకృష్ణుఁడును, నన్నయయు నన్నదమ్ము లని స్పష్టపడినది. ఉద్భట చరిత్రమందుఁ గానవచ్చు రామలింగేశ్వరస్వామి యనుగ్రహము, పాలగుమ్మివారి శిష్యత్వము, శైవాచారము మొదలగునవి సరిపోవుటచేతను, లోకమందుఁ బారంపర్యముగా వచ్చుచున్న ప్రతీతిచేఁగూడ నిర్వాహ మేర్పడుటచేతను, నుద్భటారాధ్యచరిత్రకర్తయగు రామలింగఁడుయే వైష్ణవమతము పుచ్చుకొని రామకృష్ణుఁడై పాండురంగమాహాత్మ్యము రచియించినాఁడని, వారు వేఱువేఱు వ్యక్తులు గారని, నిర్ణయించుట ప్రమాణదూరము కాదు.

---

* పదియేండ్లకుముందు దీశ్లోకమునుగూర్చి గుంటూరిలో శ్రీ మల్లాది సోమయాజులుగారు నాకుఁ జెప్పిరి. మూఁడేండ్లకుముందు నేను జూచితిని. ఇప్పుడొకని (తుడుముడిచి వారి)చే వ్రాయించి పంపెను. శుక్ల సం॥ మాఘ శుద్ధ పంచమీ గురువారము స్వామి కణ్ణుపిళ్లగారి పుస్తకమునుబట్టి చూడఁగా సరిపడుచున్నది.

VIII

పోలికలు.

రామలింగకవియే రామకృష్ణుఁడయ్యెననుట కింకను మఱియొక బలవత్ప్రమాణము చూపెదను. పాండురంగమాహాత్మ్యమున 'శైవ వైష్ణవ పురాణావళీ నానార్థరచనా పటిష్ఠైక రమ్యమతివి' యని చెప్పఁబడుటచే నాతఁడే శైవపురాణకథలు రచియించి యుండవలెననియు నీయుద్భటారాధ్యచరితము వానిలో నిది యగుననియు నను కొంటిమి. తొలుతఁ దాను శైవుఁడై యున్నప్పుడు రచియించిన యుద్భటారాధ్యచరితములోని పద్యములే మార్చి మార్చియుండఁ దర్వాత వైష్ణవుఁడై రచించిన ఘటికాచలమాహాత్మ్యమున నాతఁడు చేసికొన్నాఁడు ఇదిగో చూడుఁడు:—

సీ. అచలముతోఁ ధర్త్ర కల్పించి మతికాని, మృగములు లేఁబులి పొందు నివట
అసమలోచనునకు నర్పించి మతికాని, యతులు కొల్చిరి తేనె లాన వచట
అంధకధ్వంసికి నర్పించి మతికాని, కోయిల లిగురాకు గొఱుక వచట
అంగజారాతికి నర్పించి మతికాని, చిలుకలు పండ్లు భుజింప వచట

గీ, తక్కుఁగల జంతువులు శంభుఁ దలఁచికాని
యుచితవృత్తులఁ గోరి యుండ వచట
నదనము చేయుఁగల యంతవానికైన
నాయరణ్యంబుఁ గొనియాడ నలవి యగునె?

మ. హరిణంబుల్ బులిసెంచు, సింగముగి సయ్యాటంబు లాడుఁ గరిన్
బురిసేడన్ ఫణిడింభజాలముల నిల్పుం గేకి, చిల్పిల్కలన్
గరుణన్ బిల్లుల జాలముల్ బెనుచుఁ గాకంబుల్ నిశాపేక్ష ధీ
కరఘూకంబుల పొంతఁ గన్నెలుచున్ గాంక్షించి తద్భావములన్.

గీ. తబిసి మొత్తంబు పాడి తానమాడి
డిగ్గియల చేరువలను బూదియ యలందు
కాలమునఁ బల్కఁగను 'త్రియంబకం యజామ
హే' యటంచును జలపక్షు లెల్లయెడల.

ఉ. సామగుణంబుఁ గ్రోల్చుఁ బికశాబకపంక్తులు శైవధర్మముల్
ప్రేమ నుపన్యసించు శుకబృందము లీశ్వరయోగశాస్త్రముల్

కోమలకీర శారికలు గూడి పఠించు వినోదలీలలన్
గామునిశోభిఁ బాడు నధికంబుగ నచ్చట భృంగజాలముల్.

సీ. అభ్రగంగాపవిత్రాంబువు లెన్నియో కాని, తల ధరియింతు చందమును సదలు
పదినాలుగువన్నెల పాము లెన్నియో కాని, యందఱు సురగేంద్రహారయుతులు
బాలాంశుచంద్రఖండంబు లెన్నియో కాని, యందఱు ధరియింతు రమృతకరుని
విషరాశిఁ బుట్టిన విషము లెన్నియో కాని, యందఱు హాలాహలాంకగళులు
గీ. గంధగజచర్మ మెందరో కాని యంద, ఱతులగజచర్మపటధారు లైనవారు
కర్మబంధంబు..............., శ్రీలుకొనఖండ విదిత్రింశజ్జాలు ఘనులు.

[ఉద్భటచరిత్ర]

సీ. మొకరిలేఁటులు తూలి పాట్లుపడు తేనియల్, శ్రీమధుకాసి కల్పించి కాని
కోకిలమ్ములు చిగురాకులు గొఱుకవు, శ్రీవనమాలి కల్పించి కాని
లేఁబచ్చికల్ గబళింపవు హరిణముల్, శ్రీనీలమూర్తి కల్పించి కాని
ఫలభుజికిత్రియాలకుఁ జిలుకలు దలఁపవు, శ్రీమాధవునకు నర్పించి కాని
గీ. యుత్తరజంతువులును హరి నాత్మఁ దలంచి, కాని యేవస్తుసమూహముఁ గొనవు వనిత
నాతపోవనమాహాత్మ్య మభినుతింప, నలవియే వేయిమొగంబులవానికైన.

మ. పులు లేదులన్ మృగశాబకంబుల హరుల్ పోషించు నత్యాదృతిన్
గలభానీకముఁ గాకముల్ మెలఁగు ఘూకశ్రేణితోఁ బిల్లులె
ల్లలఁ గాచున్ శిఖికోటి లేఁజిలువలన్ లాలించు మత్స్యల్ల బ
హ్వాలవచ్ఛాయలనుంచి యప్పటి యరణ్యానీప్రదేశంబులన్.

క. ఒకచిత్రమవటి జటిపాళికి మున్ సంజలను గ్రుంకి లేచి సమాధిన్
సకలశమంతంబులు తా,జకమంత్రోచ్చారణాభిరతి మతిఁ బొదలున్.

మ. శుకముల్ ప్రామిమతుల్ గుణించు గణియించున్ ధర్మ మర్మస్థితిన్
బకథల్ శాతక లీరికల్గాను మనీషన్ శేషభాషావిశే
షకళాశాస్త్రము నుపన్యసించు ఒకముల్ సాత్రిజితీప్రాంశా
యుకసామాలి వఠుల్ పఠించు నతలోద్యద్గీతికాచాతురిన్.

సీ. సుడుగాలి దూడిపోవుదు రెన్నియో కాని, యుందఱు శయనీకృతాహివరులు
సురలోకవాహినిస్నురవు లెన్నియో కాని, యుందఱు దివ్యతీర్థాంబుపదులు
నీట జనించుమానికము లెన్నియో కాని, యుందఱు కౌస్తుభహారయుతులు
చలిఁజేఁడివెలుఁగులసాము లెందఱో కాని, యుందఱు నిండుకంజాప్తదృశులు

గీ. ఖగకులాధీశు లెండఱు గలరొ కాని, యంపకము బుద్ధి చెప్పి యడుగువారు
నారదో సినరీతి నవ్వారు ధీరు, లక్ష్మణయమంత్రి సాహిత్యంబు జమ్మరాక.

[ఘటికాచలమాహాత్మ్యము] *

ఉద్భటారాధ్య చరిత్రపద్యముల ఛాయగల పద్యములు పాండురంగ మాహాత్మ్యమునఁ గూడ లేకపోలేదు. కాని ప్రౌఢతరమయిన రచనమగుటచేఁ బాండురంగ మాహాత్మ్యమున నివిశ్వముగాఁ బాడిన పాటలో యనఁదగు పద్యములు గానరావు. ఈ వాదనములన్నియు రామలింగఁడే రామకృష్ణుఁడయ్యెనను సిద్ధాంతమును నిర్వివాదముగా నెలకొల్పఁగలవని నానమ్మకము.

ఐకాత్మ్యసాధకము.

ఇన్ని పరిపడినను ఉద్భటారాధ్యచరిత్ర రచనాకాలమును, పాండురంగ మాహాత్మ్యరచనాకాలమును నొక్కపురుషుని జీవితపరిమాణమునందే పొందవిదిగా నుండినచో నీక సిద్ధాంత మెల్ల నమ్మ్యాయి పోవలసినదే యగును. అట్టి యక్కతేబంత పరిధియుఁ గూడ నున్నది. ఒక్కనికే రెండుపేళ్లను సిద్ధాంతమును నిర్వివాదముగా నిల్పుచున్నది.

ఉద్భటచరిత్ర రచనాకాలము.

కొండవీటి దుర్గాధ్యక్షుఁడుగా నున్న నాదిండ్ల గోపమంత్రికడ ముఖ్యోద్యోగియైన యయారేచనమంత్రి యుద్భటారాధ్యచరిత్రము కృతిగొన్నాఁడు. అదియెల్లఁ గృతిపతిరాశిలోఁ జూడఁదగును. శ్రీకృష్ణదేవరాయలు క్రీ 1515 సం॥ కొండవీడు జయించెను. అప్పటినుండియుగాఁ గృష్ణరాయల యేలుబడి లోనుండెను. రాయలమంత్రియగు సాళ్వ తిమ్మరసు కొండవీటిపాలనమును దన మేనల్లుఁడగు నాదిండ్ల గోపమం

* ఘటికాచలమాహాత్మ్యము తెనాలిరామకృష్ణుని రచితమయినను నది యాతని మనుమని కాలమున (ఆమనుమని పేరులేదు) ఖండోజీరాయఁడను మహారాష్ట్రుని కృతియీయఁబడినది. కాన యందుఁ గృతిపతి రామకృష్ణుని రచనము గాదు. రామకృష్ణుని విషయము నందేమియు లేదు. అది కలావతీ ముద్రాక్షరశాలలో 1902 సం. ముద్రితమయ్యెను.

తి కన్యగించెను. నాదిండ్ల గోపమంత్రి సుప్రఖ్యాతుఁడు. గోపమంత్రి క్రీ. 1517 న దేచమంత్రి కొకయగ్రహారము నొసఁగెను.

దేచమంత్రి శైవాచార పరాయణుఁడు. ప్రోలనారాధ్యుని వంశమువాఁడగు చన్ద్రశేఖర వాచంయమ గుని శిష్యుఁడు. మఱియు మహావిద్వాంసుఁడగు లొల్ల లక్ష్మీధరపండితునకు శిష్యుఁడు. ఆలక్ష్మీధరుఁడు కటాక్షింపఁగా శివపంచస్తవి కితఁడు వ్యాఖ్యానము రచించెను. అందు:—

శ్లో. నాదిండ్ల గోపనృపతే రూకే దేచ ప్రధానతా
క్వచిదర్థః క్వచిన్మైత్రీ క్వచిద్ధర్మః క్వచిద్యశః॥

* * * * * * *

.........యస్యాత్ర దన్త్రీశమాదా, దఖిలమనుపతిం దేచయామాత్యవర్య
స్స్వయం శ్రీచంద్రమౌళి ర్జయతి గురువరః, ప్రోలనారాధ్య వంశ్యః॥

(ఈ గురుని గూర్చి ఉద్భటారాధ్యచరిత్రము వచనరచనను గ్రంథావసానమును గూడఁ జూచునది.)

«సచాయం దేచయామాత్యో మహిమ స్తవటీకాన్
లక్ష్మీధర కటాక్షేణ కురుతే గురుతేజసా॥»

దేచమంత్రి గోపమంత్రిచే నగరిహారాది సమ్మానములఁ బడసి ప్రఖ్యాతుఁడయిన పినవసే యుద్భటచరిత్రము కృతినందియుండును. ఆ కాల మించుమించుగా క్రీ 15౩౦ అని తలఁపవచ్చును. దీనిచేఁ దెనాలి రామలింగకవి కృష్ణదేవరాయలసభలో నున్నాఁడన్న లోకప్రతీతి నిరాధారమయి సందిగ్ధమగుచున్నది.

‡ పాండురంగమాహాత్మ్య రచనాకాలము.

పాండురంగమాహాత్మ్యము విరూరి వేదాద్రిమంత్రి కంకితమయినది. ఆ వేదాద్రిమంత్రి కందాళ యప్పలాచార్యుల శిష్యుఁడు.

‡ శ్రీమానవల్లి రామకృష్ణకవిగారు «తెనాలి కవులు» అనుపేర 1914 ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికలో వ్రాసిన వ్యాసమున పాండురంగమాహాత్మ్య రచనాకాలమును జక్కఁగా నిర్ణయించినారు, దానిసారమే ఇక్కడ చూపఁబడినది.

మంగయగురువరాజు కుమారుఁడగు పెదసంగభూపాలునొద్ద మ్రాయసకాఁడు. చిత్రభారత కృతిపతితండ్రి పెద్దతండ్రులును, వైష్ణవుండును విలాసవంతుఁడగు సారంగతమ్మయ్యయు, నీ కందాళ యప్పలాచార్యులకు శిష్యులు. క్రీ. 1542 పరాభవ వత్సరమున గండికోట సంభుక్త కందాళ ప్పలాచార్యులకు ధారాదాన మొసఁగిన శాసనము గలదఁట. దీనింబట్టి పాండురంగ మాహాత్మ్యరచనాకాల మించుమించుగా క్రీ. 156[illegible], 156[illegible] అగునని తలంపవచ్చును. మఱియును పాండురంగ మాహాత్మ్యమున రామకృష్ణునిచే

భట్టరు చిక్కాచార్యుఁడు.

తన గురుఁడుగా స్తుతింపఁబడినాఁడు. ఈచిక్కాచార్యునికిఁ బలువు రాంధ్రకవులు శిష్యులయి యుండిరి. చాటుధాటీకామాహాత్మ్యము, ఆనందకాననమాహాత్మ్యము మొదలగు ప్రబంధములను రచియించిన లింగముకుంట రామకవి (ఇతఁడు తెనాలి రామకృష్ణకవి యొల్లుఁడు) యును నాతని తమ్ముఁ డగు లింగముకుంట తిమ్మకవియును నిచిక్కాచార్యులకు శిష్యులు.

క. గురురాయ భట్టభద్రుని, వరిమాకు శ్రీరంగనాయకాంతికభవ్యభ-
ట్టరు చిక్కాచార్యుల పాదములుఁ దలఁచి యుదితగుణకు పటుల్ నాశింతున్.

[లింగముకుంట రామకవి.]

సీ. శ్రీవైష్ణవహితుండఁ జిక్కయాభట్టుని, శిష్యుఁడ— [లింగముకుంట తిమ్మకవి.]*

మఱియును రామకృష్ణకవులచేఁ గొనియాడఁబడు కృతి గొన్నవాఁడు కొండ్రాజు తిమ్మరాజుకొడుకగు వెంకటాద్రియును నీయాచార్యుని శిష్యుఁడే.

క. శ్రీమద్భట్టరుచిక్కాచార్య వర్య శిష్య యతులిత శౌర్య
స్ఫూర్తిపాండిత్యవర్య గుణా,త్మోచిత జయకలిత ధైర్యనయతత్త్వనిధీ!

[కామందకము కృతిపతిసంబోధనము.]

---

* సులక్షణసారకర్త (లింగముకుంట తిమ్మకవి) అప్పకవికంటెఁ దర్వాతి వాఁడని కం. వీ. గారు వ్రాయుట ప్రమాదికము.

మఱియు రామాభ్యుదయకృతిపతి, పాండురంగమాహాత్మ్యకృతి పతి యగు విరూరి వేదాద్రిమంత్రిని నేలిన ప్రభువైన పెదనంగభూపాలుని కనుఁ జెల్లెలి కొడుకు. శా. 1503, క్రీ. 1584 స్వభానుసంవత్సరమున వేంకటరామకృష్ణపుత్రులచే నా కొండ్రాజు తిమ్మరాజు కొడు కగు వేంకటాద్రి రామాభ్యుదయకృతి నందుకొన్నాఁడు.

మ. సమసీమంబుగ శాలివాహశకవర్షంబుల్ గణింపై సహ
  స్రపు మీఁదన్ మూఁడు నాల్గునై వెలయఁగా స్వార్భీం దిపించించి రా
  ర కచా తిమ్మజు వేంకటాద్రిప్రభు పేరన్ వేడ్కఁ గాసుంచితి
  యము శ్రీవేంకటరామకృష్ణులు స్వభానవ్యబ్దంబునన్ పూర్తిగాన్.

పిమ్మట్టిమూఁడుగాఁ బాండురంగమాహాత్మ్యరచనాకాలము క్రీ. 1565 ప్రాంతమునందుగా నగునని యూహ్యమగుచున్నది. అట్లుగాఁ దెనాలి రామలింగకవి యింతయుండుగా క్రీ. 1525 కవ్యుటచరిత్రమును, నాటి మున్నడియొద్దనే పాండురంగమాహాత్మ్యమును రచించి యుండునని చెప్పవలసియున్నది. మనకవి తిమ్మరుసుగారి వద్ద యుండెనని సూక్తులిగాదిని రచనాకాలము కూడ నిందువలన దెలియుచున్నది. మఱి పెద్దమార్గములచేఁగూడ మన కవివర్యుని కాలము నిర్ణయింప వచ్చునుగాని యామార్గములు కొంత వ్యాకరణముగాయుండుటచే తను, ఇప్పటికి చెప్పిన కాలమునకే చేకూర్చిగానుండుటచేతను విడ నాడినాఁడను.

కవిస్తుతులు.

నేఁ జూచినంతవఱకుఁ గవిస్తుతులలో 'రామలింగకవి' యన్న పేరే కానవచ్చినది. నవనవ: దెబ్బిపెట్టుకొన్న రామకృష్ణనామము ప్రాచీనకాలమునఁ బ్రఖ్యాతము కాలేదు కాఁబోలును! పాండురంగ మాహాత్మ్యప్రౌఢిమ ప్రఖ్యాతమైనతర్వాత రామకృష్ణనామముగూడ రహికెక్కినది.

ఉ. రంగుగఁ బాండురంగని చరిత్రకలరంగ రచించి చేడ్పడి మా
  ఱంగ భళోక్తులన్ స్వర్యుతి గాంగ నొసంగ్ల హారంగు నింగి ము

ప్రౌఢిన్ బల్కఁగ నేర్తురే ఘటికలో వేలందు పద్యంబులన్
లింగని రామలింగ కవిలింగకళానిధి నిర్ణయింపగన్.

[నాగ్నజితీపరిణయము—పుష్పగిరి నరసింహకవి.]

క. కృతిఁ గాంచె రామలింగని, ఘంటకుఁడౌ తా వదీశరభునకు హ్యదయు
తల్లుల్లాపంబుల పెంగడ, లింగన్న తెనాలి రామలింగనిఁ దలఁతున్.

[వృషచరిత్రము-సరస్వతీసోమయాజి]

పై పద్య మూలమున లింగధారియనికూడఁ జెప్పనున్నది.

„తెనాలి రామలింగకవి” [కూర్మపురాణము, రాజలింగకవి.]

„రాము, లింగకవి రామభద్రుల లీలఁదలఁతు”

[అధ్యాత్మరామాయణము, శరభవ కవి.]

„శ్రీమత్కవి రామలింగని” [చంద్రరేఖావిలాపము, జగ్గన.]

ప్రబంధరత్నాకరములో తెనాలి రామలింగకవి కృతులు కందర్ప కేతువిలాసము, హరిలీలావిలాసము అను వానినుండి కొన్నిపద్యము లుద్ధరింపఁబడినవి. వానింగూర్చి ముందుఁ దెలుపుదును. అందును రామలింగనామమే యున్నది. మఱియొక చాటుపద్య మున్నది-

ఉ. లింగనిషిద్ధుఁ గల్వల చెలింగని మేచకకంధరుం ద్రిశూ
లింగని సంగతాళి లవలింగని కర్దమభూషిత స్వత్రనా
లింగని గన్నకేలి వాలింగని నీలకచుఁ విధాత్రనా
లింగని రామలింగకవి లింగనికీర్తి వాసించు దిక్కులన్.

అప్పకవి మొదలగువారు పెక్కుమంది పెక్కురు రామలింగడనియే పేర్కొనిరి అయినను అతని యెల్లఁడగు లింగమగుంట రామకవియు, మనుమఁడగు రామభద్రకవియు రామకృష్ణనామమును పేర్కొనిరి.

ఘటికాచలమాహాత్మ్యము, ఆనందకానన మాహాత్మ్యము అను కృతులలో:---

సీ. శ్రీరామసేవాప్రసిద్ధుఁ గౌశికగోత్రు, శుభదకాత్యాయనసూత్రపాత్రు
లలితవారితుర్గఁ గాళేయమంత్రికిని గోవమకును దౌహిత్రుఁ బౌత్రకవిపాత్రు
తిరుమలాంబాగర్భవరవార్ధి పూర్ణేందు, ధన్యాత్ము లక్ష్మయ్యధానపుత్రు
నిజపాలకజనకనిష్ఠాగరిష్ఠ రామనచిఅలబ్ధ రామజనధుర్యు

గీ, రామకృష్ణాఖ్యుఁ జాతఁ బ్రకటవిభవు, శుక్లయజురర్థ్యయనుఁ బేర సూరిమాచ
యానుజానిఁ దిమ్మధీనిధి కగ్రజాతు, ననఘు లింగమకుంట రామార్యుఁ దలఁతు. *

ఇట్లు అల్లుఁడగు రామకవియుఁ బూర్వోదాహృతపద్యములను మనుమఁడగు రామభద్రకవియు, రామకృష్ణనామమును పేర్కొనుటకు వారు వైష్ణవమతమందు దృఢమగు నభినివేశము గలవారగుట కారణము గావచ్చును. వారి వైష్ణవమతాభినివేశ మావారిగ్రంథములఁ జూడవచ్చును.

మఱికొన్నికృతులు.

తెనాలి రామలింగనికృతులు మఱిరెండు తెలియవచ్చుచున్నవి. వానిపేళ్లు కందర్పకేతువిలాసము, హరిలీలావిలాసము. ఆప్రబంధము లిప్పుడు గానరావుగాని, వానినుండి కొన్నిపద్యములు ప్రబంధరత్నావళిలో నుద్ధృతములైనవి. వానిని ఆగ్రంథమునఁ జూడఁదగును. ఇవిగాక పాండురంగవిజయము మఱియొకటి యను యీరెండుకృతు లున్నట్లు కొందఱు పేర్కొనుచుండ్రుగాని వానివిషయము నమ్మఁదగినది కాదు.

కథలు.

తెనాలి రామలింగని కథలని దక్షిణహిందూదేశమెల్లఁ బ్రఖ్యాతికెక్కిన పెక్కుకథలున్నవి. వానినెల్ల మనమిప్పుడుఁ జెప్పఁజాలము. అతఁడు హాస్యచతురుఁడై యుండవచ్చును. నిజముగాఁ గొన్నికథ లాతనికి సంబంధించినవే కావచ్చును. లోకులు మఱియొకనివే కాదగుకథ లాతనికిఁ దగిలించియుందురు. పెక్కుకథలు శ్రీకృ

---

* ఆనందకాననమాహాత్మ్యములో 'నిజపాలకజనక' అనుచోట "నిజజనకాగ్రజ" అనియున్నది. దీనిచే రామకవి తన పెద్దతండ్రికి దత్తుఁ డయ్యెనని తెలియవచ్చును. లింగమకుంట రామకవి తెనాలి రామకృష్ణకవి యల్లుఁడని లింగమకుంటవారు కొందరు నేఁటికిని జెప్పుచున్నారు. నేను లింగమకుంటవారి యల్లుఁడగు శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారివల్ల తొల్త నిది విని తర్వాత లింగమకుంటలో విచారించి రామకవికృతుల సంపాదించి యుండుటనుజూచి యిది సత్యమని నమ్మితిని.

ష్ణదేవరాయల గోష్ఠిలో జరిగినవిగా వినవచ్చును. రామలింగఁడు రాయల సమకాలమువాఁడే. కావున నవి సంభావ్యములు గావచ్చును. చాటుపద్యమణిమంజరిలో నేనాతని కథలను సంబంధించిన చాటుపద్యాలఁ గొన్నిటిని జేర్చినాఁడను. క్రొత్తవొక్కటి యిక్కడ వ్రాయుచున్నాఁడను.

క. ఓ యమ్మలార! మిండల, వేయేల మకారకొమ్ము వినకవి గానిన్
వా యెత్తకుండఁ జేసిన, వా యెత్తదు రామరాయవసుధేశుఁ డిటన్.

అళియ రామరాయనికి వాయురోగము వచ్చెనఁట! అంతఃపురస్త్రీలాతనికి మందులనిప్పింప దంటాలు పడుచుండఁగా రామలింగఁ డీపద్యమును జెప్పినాఁడఁట. మకారకొమ్ము వినకవిగాఁ దనఁగా మకారికవి. ఆతని వాయి=నోరు, ఎత్తకుండఁ జేసినచో రామరాయలకు వాయి=వాయురోగము, తలమాయదని పద్యార్థము. మకారికవి వినకవిత్వప్రయోగముచే రాయలకు రోగము వచ్చెనని స్త్రీలను నమ్మించి యాతని యమ్మోగవైభవము నూడఁగొట్టించుట కెత్తిన యుపాయ మిది గాఁబోలునిది!

ఇఁకఁ గవివిషయమును విడిచి ప్రస్తుతగ్రంథమును గైకొందము. శైవాచార్యులలో నొక్కఁడయిన యుద్భటారాధ్యుల చరిత్ర మీందు వర్ణితమయినది.

ఉద్భటుఁడు.

పాల్కురికి సోమనాథకవి రచియించిన బసవపురాణములో సప్తమాశ్వాసమున నీయుద్భటుని చరిత్రము వర్ణితమైనది. ఆకథ నే మనకవి ప్రపంచించి ప్రబంధము చేసినాఁడు. తెలుఁగున మల్లికార్జున పండితారాధ్యుఁడును, నన్నెచోడుఁడును నుద్భటుని స్తుతించిరి.

క. హాలీలా స్తవనవశా, స్థానినిరుపమభక్తిఁ దనదుదేహముతోడన్
మునుచిరవిమానమున నీ, ప్రణుతుఁడు ఉద్భటుఁడు కీర్తిఁ బోవఁడె రుద్రా!

[శివతత్త్వసారము.]

క॥ క్రమమున నుద్భటుఁడు గవి, త్వము మెఱయఁ గుమారసంభవము, సాలం
కారము, గూఢవస్తుమయ కా,వ్యము గాహర (ర?)లీల, చెప్పి హరు మెప్పించెన్
(కుమారసంభవము.)

పయిపద్యములఁబట్టి యుద్భటుఁడు హరలీల, కుమారసంభవము, అలఁకారగ్రంథము (కావ్యాలంకారసంగ్రహము) రచించినాఁడని తెలియనగుచున్నది. ఇందు గావ్యాలంకారసంగ్రహమొకటితక్కఁ దక్కిన విప్పుడు కానరాకున్నవి. ఆతనికుమారసంభవమునుండికొంద ఱాలంకారికులు కొన్నిశ్లోకముల నుద్ధరించిరి. *ఉద్భటుఁడు కాశ్మీర రాజగు జయాడునిసభలో విద్యాపతిగా నుండెనని (క్రీ. 779 నుండి 813 వఱకు) రాజతరంగిణిలోనున్నది.

ఆంధ్రకవు లీతని శివకవులలోఁ జేర్కొనుట మనకథానాయకుడీతఁడే యనుటకు సాధకముగాని యీకథలో నాగ్రంథముల స్మరణము లేకపోవుటయుఁగాలముసరిపడకపోవుటయుఁగొంత బాధకమగుచున్నది. ఈప్రబంధమున నుద్భటుఁడు ముంజభోజునికి శైవదీక్ష నొసఁగిన గురువుగా జెప్పఁబడినాఁడు. ముంజభోజుఁడు దశమశతాబ్దివాఁడు. ఉద్భటుని గ్రంథము లీభోజుని కింకను బూర్వకాలముననే పుట్టినవి. ఈయుద్భటారాధ్య చరిత్రలో ముంజభోజుని పేరున్నను దీనికాకరమయిన బసవపురాణమున భోజుఁడనిమాత్రమే యున్నది. పలువురు భోజులున్నారుగాన యీతఁ డాకాలమువాఁ డయినను గావచ్చును. ముంజభోజు డనుట రామలింగకవి స్వకల్పితముగాన యది యప్రమాణమని త్రోసివేయ వచ్చును. ముదిగొండవారని యిప్పు డాంధ్రదేశమునఁ బ్రఖ్యాతులుగా నున్న యారాధ్యబ్రాహ్మణుల కీయుద్భటారాధ్యుఁడు మూలపురుషు

---

* నన్నిచోడని కుమారసంభవము పీఠికచూడుము.

డని యీప్రబంధమందుఁ గలదు. ఆయుద్భటునిదగ్గఱనుండి ముది గొండవారివంశక్రమముగూడఁ గొంతగ్రంథాంతమున గానవచ్చుచున్నది. ఈవంశక్రమము పాల్కురికి సోమనాథుని గ్రంథముసఁ గానరాదు * కర్ణాటభాషలోఁగూడ నుద్భట చరిత్రములు గలవు. సోమరాజకవి బసవాంకకవి యనువారిర్వురు వానిని రచించిరి. పాల్కురికి సోమనాథుడు కుమారపాలఘూర్జరునిదిగాఁ జెప్పినకథనే కర్ణాటకవులుద్భటునికథగాఁ జెప్పిరి. ఆకర్ణాటకకవులకంటె మనసోమనాథుఁడు ...ర్వుడు. కుమారపాలుస కుద్భటదేవుఁడని నామాంతరముగా నాయుద్భటదేవచరిత్రపీఠికలో శ్రీశ్యామాచార్యులుగారు వ్రాసిరి. అది యెట్లో? మల్లికార్జున పండితారాధ్యుఁడు సోమనాథుడు, వారి నిర్వురను వేర్వేఱుగాఁ బేర్కొనిరి. కుమారపాలుని చరిత్రమున నాతని కానామాంతర మున్నట్టు చెప్పరయిరి. పాల్కురికి సోమనకథ చొప్పున రచియింపఁబడినయీయుద్భటారాధ్యచరిత్రమునకును నాకర్ణాటప్రబంధములకును నేమియు సంబంధము ను గానరాదు.

---

* చంద్రశేఖరగురునివరకు నావంశక్రమమున్నది. ఈచంద్రశేఖరుఁడే దేచయమంత్రి గురుఁడగునని నేననుకొనుచున్నాను.

విజ్ఞప్తి.



శ్రీమదుద్భటారాధ్యచరిత్ర మనెడి యీ పవిత్రగ్రంథము తెనాలి రామలింగ మహాకవి రచించెనని మాతండ్రి మున్నగువారివలన వినియుండి యీచరిత్రము మామూలపురుషుని దివ్యచారిత్రక మగుట నే నీగ్రంథ సంపాదనమునకై భగీరథ ప్రయత్నము లొనర్చితిని గాని "కష్టఃఫలే నహిపునర్నవతాంవిధత్తే" అను కాళిదాసోక్తి ననుసరించి గ్రంథ సంపాదనాయాసము నిందు వివరింపక గ్రంథమును సంపాదించి ప్రకటింపఁగలభాగ్యము కలిగినందులకుఁ గలిగిన నాసంతోషము నించుక వినిపింపఁదలఁచి మనవిఁజేసికొనుచున్నవాఁడను.

ప్రప్రథమమున నీచరిత్రము నైజాం మండలమునుండి సంపాదించి నాకొసంగినవారు మన్మిత్రులును వేములపల్ల్యగ్రహారవాస్తవ్యులును అగు ములుగు సుబ్రహ్మణ్యశాస్త్రిగారు. వీరొసంగిన తాళపత్రగ్రంథము శిథిలావస్థనంది మఱియొకప్రతి యుండినఁగాని వ్రాయుటకు వలనుపడని స్థితిలోఁ బ్రత్యంతర మొసంగినవారు అస్మద్వంశమౌక్తికాయమానులును విద్వద్వరేణ్యులును తాడికొండవాస్తవ్యులునగు బ్ర॥ ముదిగొండ నాగలింగశాస్త్రిగారు. ఈరెండవ ప్రతియందు 1, 3 ఆశ్వాసములొకింత శిథిలమైయున్నవి. ద్వితీయాశ్వాస మసలే లేదు. ఈ 1, 2 ప్రతులసంప్రదింపుతోఁ గొఱతపడిన పద్యభాగము లట్లనేయుంచి లభించినంతవఱకున్నదున్నట్టుల నొకప్రతి నెత్తివ్రాసితిని. తదుపరి నే నిద్దానిసంస్కరణ మెట్లు సమకూరెడునని విచారించుచున్నెడ నుభయశాస్త్రజ్ఞులును భోగేశ్వర సత్యవత్యుపాఖ్యానాదిగ్రంథరచయితలును పెడనవాస్తవ్యులునగు బ్ర॥ మల్లంపల్లి మల్లికార్జునశాస్త్రిగారు లేఖకప్రమాదముల సవరించి లుప్తభాగములఁ జాలవరకుఁ బూరించి దయచేసిరి. అనంతరము దీనిముద్రింపించు ప్రయత్నములో నే నున్నసంగతిని విని సరస్వతీ పత్రికాధిపతులైన మహారాజరాజశ్రీ రాజా వాసిరెడ్డి శ్రీదుర్గా సదాశివేశ్వరప్రసాద్ బహదర్ జయంతిపురం రాజాగారు గురువంశమునకు మూలకందమైన నీయుద్భటారాధ్యచరిత్రము నత్యంతగౌరవ భావముతోఁ దమపత్రికయందుఁ బ్రకటింప నుద్యుక్తులైయుండ నింతలో భాగ్యవశమున మాముక్త్యాల సంస్థానమును దర్శింపవచ్చిన సుప్రసిద్ధవిద్వత్కవివరేణ్యులును మన్మిత్రులునగు బ్ర॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఈయుద్భటచరిత్రమును జూచి తెనాలి రామలింగని కవిత్వమాటఁ గడుంగడు సంతసించి పురాతనగ్రంథములనిన సహజోత్సాహపరులగుశాస్త్రిగారు మాప్రార్థనముపై గ్రంథపరిష్కారమున కియ్యకొని చక్కఁగఁ బరిశోధించి కవిహృదయ మెఱింగినంతమట్టు పూరణముల సంస్కరించి మఱింత మెఱుగుపెట్టుటయ కాక పాండురంగమాహాత్మ్యాదికృతులు రచించిన రామకృష్ణుఁడే రామలింగకవి యని సిద్ధాంతీకరించు విపులమైన పీఠిక వ్రాసియొసంగిరి. నాకీగ్రంథసంపాదనమునకుఁ

ప్రోత్సాహపఱచిన బ్ర॥ శ్రీ॥ సుబ్రహ్మణ్యశాస్త్రి గారికిని బ్ర॥ ముదిగొండ నాగలింగ శాస్త్రులవారికిని సంస్కరించి ప్రకటనానుకూల్య మొనర్చిన బ్ర॥ మల్లంపల్లి మల్లికార్జున శాస్త్రి గారికిని బ్ర॥ వేటూరి ప్రభాకరశాస్త్రి గారికిని కృతజ్ఞతాభివందన శతంబు లర్పించుచున్నవాఁడను.


ఈచరిత్రమును తమ సరస్వతీ పత్రికయందుఁ బ్రకటించి నాకీగ్రంథమును ముద్రించి యొసఁగిన మ॥ రా॥ రా॥ శ్రీ రాజా వాసిరెడ్డి శ్రీదుర్గాసదాశివేశ్వరప్రసాద్ బహదర్ గారు ఇతోధికసర్వైశ్వర్యవిరాజమానులై వంశాభివృద్ధి నొంది యలరుటకు నస్మదుపాస్యదైవమగు నాయుమామహేశ్వరతత్త్వమును బ్రార్థించుచున్నవాఁడను.

ఏమహానుభావులకడనైన నీయుద్భటారాధ్యచరిత్ర యుండి దయచేసిరేని తక్కుంగలలోపముల ద్వితీయముద్రణమున సవరించి వారికి ముద్రితప్రతుల నొసఁగి కృతార్థుఁడ నయ్యెదను.

బుధజనవిధేయుడు,

ముక్త్యాల.

ముదిగొండ బసవయ్యశాస్త్రి.



శ్రీ

ఉద్భటారాధ్యచరిత్రము.

ప్రథమాశ్వాసము.

శా. ... ...

... ... పాదాంభోజుఁ డధ్యాత్మవి
ద్యావిశ్రాంతుఁడు చంద్రశేఖరుఁడు నిత్యశ్రీయుతుం జేయు భ
ద్రావాసుం డగునారదేవకుభు(నిత్యశ్రీయుతుం జేయుతన్.) 1

మ. ... ...
గామరుద్భూక్షణరత్నదీప్తిలసత్కాంతాంగగండస్థలే
ఖ మృగాత్యంతరదత్తనూతనసఖాంకం బంచు నంకించు నా
హిమశైలాత్మజ 2

ఉ. ... ... ణామణికాంతి పర్వని
త్యాకరరత్నగైరికసమంచద్ద్యుతిఁ బొల్పగునీలశైలముం
డీకొను మేను మేటిజగతీధరధారి మహా ...
... ... 3

ఉ. ఆంచితపక్షపాతగతి నారయఁ గూరుట గల్గి శారదా
చంచలనేత్రి హంసికరియఁ జూచునిజాననపద్మమందుఁ గ్రీ
డించ నుతించుపోరి ... ...
... ... ంకంబుగ. సన్నుయమంత్రి దేవనిన్.

సీ. సజలజలాహకశ్యామసమోహనమూర్తి, భూపత్రికాళిక నేత్రపర్వ మొసఁగ
వీరరసాం ... ...
... ... లంబులు, నెలపూవు సమ్మతంపుఁ గలికిఁ బోల్పఁ
దరళదళస్ఫారిధారాంగళ్యంబులును భూష, బహుభాంకురము లున్నతిఁ దలిర్పఁ

గీ. గొంటపటి ... ...
... శ్రీవీర♦శరభమూర్తి, పోలును నూరన్నధీమణి♦ చేసహుంసి. 5

ఉ. అమృతకరావతంసుతల♦ఖండలియేటిజలంబుఁ గ్రోలి తుం
డము గొ ... ...
... ... యోగ్య వి
భ్రమము వహించుహస్తిముఖుఁ ♦ బ్రార్థన చేసెద నిష్టసిద్ధికిన్. 6

శా. అధ్యాత్మకర్మకౌశలస♦మంచితు మానసపద్మకీలితో
తృధ్వజ ... ...
... ... జిన్
సాధ్వనుభావు మద్గురుఁ బ్ర♦సన్ను భజించెద శైలనాహ్వయున్. 7

మ. కలశాంభోనిధియాఁడుబిడ్డ శశికిం ♦ గారాబుతోఁబుట్టు ..
... ...
... ... నిరతైశ్వర్యం బవార్యంబుగా
నలఘుప్రాభవు నూరయన్నవిభు దే♦చామాత్యు నిత్యోన్నతున్. 8

సీ. సింహా ... ...
... ... భోజ, సైంధవీకృత మద♦స్ఫారసాంస
పీయూషకృతమాన♦పిప్పియదపాండురకీర, సరసీకృతాంభోజ♦జాలకప (పస)
... ...
గీ, ... ,రణిత మణినూపురా♦వితరుణ్ంకి (?]
యా సమాకర్ణనప్రహృ♦ష్టాంతరంగ, శారదాదేవి మతిఁ గృతీ♦శ్వరున కొసఁగు.

శా. సంసా(రాహ్వాయసింధు)పోతము జగ♦త్సంబోధదీపాంకురున్
కంసారాతిపదాబ్జబంభరము సా♦క్షాత్పద్మగర్భున్ బుధ
స్తోత్రంసంబున్ (శ్రుతిసంకరోద్దళనపా♦ఢక్షీరభేదక్రియా
హంసంబున్ బరిశీలితస్మృతిరసున్ ♦ వ్యాసున్ బ్రశంసించెదన్. 10

క. శ్రీరామాయణదుగ్ధాంభోరాశిసుధామయూఖు ♦ బుధవినుతగుణో(దా)
దా(రా)ర నఘుమత్తవారణ, వారణరిపుఁ బ్రస్తుతింతు ♦ వాల్మీకిమునిన్. 11

ఉ. సాంద్రికసన్నుతప్రతిభఁ ♦ గాంచి రసజ్ఞత మించి యాదిమ
గ్రంథము లుగ్గడించి ఫణి♦రాట్పరికల్పితశాస్త్రవీధికిన్
బంధువు లైనసత్కవులఁ ♦ బ్రార్థన చేసెద దుష్ప్రబంధసం
బంధమహాంధకారఖర♦భానుగభీరవచోమచర్చికన్. 12

వ. అని యిష్టదేవతాప్రార్థనంబును, విశిష్టసత్కవికీర్తనంబును బరిఢవించి యొక్క ప్రసిద్ధప్రబంధరచనాకౌతూహలంబు మనంబునం దెసంగొని యుండు నవసరంబున. 13

సీ. మహితమూలస్థాన ♦ మల్లికార్జునశిర, స్థలచంద్రచంద్రికా ♦ ధవళితంబు
చెదలువాడపురశ్రీ ♦ రఘూద్వహభుజా, స్తంభరక్షణవిధా ♦ సంభృతంబు
వేదఃపముఖతటా ♦ గోదితపద్మసౌ, గంధికగంధవా ♦ ణింధమంబు
రాజబింబాననా ♦ రాజితగాంధర్వ, మాధురీసాధురీ ♦ తీధరంబు
గీ. కరటికటనిర్గళద్దాన ♦ నిరవధిక, మగ్రమాత్రనవృష్టిజం ♦ బాలితాఖి
లావనీపాలమందిర ♦ ప్రాంగణంబు, గురుసమృద్ధులసయిదోడు ♦ కొండవీడు. 14

మ. పరఁగన్ వారిధివేష్టితాఖిలమహీ ♦ భాగంబునన్ రెడ్డిభూ
వరసింహాసనమై శుభాయతనమై ♦ వర్ధిల్లుతత్పట్టణం
బురుబాహాబలసంపదం బెనుచు భద్రో ♦ ద్యోగి నాదెండ్లగో
పరసాధీశుఁ డశేషబంధుకుముద ♦ ప్రాలేయధామాకృతిన్. 15

సీ. భూధురంధరభావ ♦ మున భోగిపతి యయ్యు, విప్రపరాసక్తి ♦ వృద్ధిఁ బొంది
పరవిక్రమప్రౌఢి ♦ నరసింహుఁ డయ్యు నె, వ్వరు హిరణ్యకశిపు ♦ స్మరణఁ గాంచి
దివ్యభోగవ్యాప్తి ♦ దేవతావిభుఁ డయ్యు, బలపోషణఖ్యాతిఁ ♦ బరిఢవిల్లి
ప్రచురకారుణ్యసం ♦ పద రాఘవుం డయ్యు, శివధర్మపాలన ♦ స్థితి వహించి
గీ. బాణబాణాసనస్ఫూర్తి ♦ ద్రోణుఁ డయ్యు
నవ్యపాంచాలలక్షణో ♦ న్నతి వహించి
జలధివలయిత వసుమతీ ♦ స్థలమునందుఁ
గొమరు దీపించు నాదెండ్ల ♦ గోపవిభుఁడు. 16

సీ. దరహాసచంద్రికా ♦ ధాళధళ్యంబులు, భుజగేంద్రకాంతాక ♦ పోలములకు
తారహారచ్ఛటా ♦ ధాగధగ్యంబులు, చారణకామినీ ♦ స్తనములకును
సంఫుల్లమల్లికా ♦ చాకచక్యంబులు, గంధర్వమదవతీ ♦ కబరికలకు
నవచందనాలేప ♦ నైగనిగ్యంబులు, దివిషన్నితంబినీ ♦ దేహములకు
గీ. ధవళభానుసుధాశార ♦ దావటీర
వరసుధావారినిధిసుధాం ♦ ధఃకరింద్ర
సాంద్రతరకాంతివిభ్రమ ♦ సంగతములు
తిమ్మవిభుగోపమంత్రిస ♦ త్కీర్తిరుచులు. 17

సీ. కరవాలకామారి ◆ కరివధూనయనకజ్జలము హాలహలభో◆జనము గాఁగ
పరిచురదావాంబుధా◆రాపద్మ కర్షహస్తంబులు పరసిర◆జములు గాఁగ
అకలంకమతిమురా◆రికిఁ జతుశ్శ్రుతిపీఠి, సాంద్రపయఃప్రపూర్ణ◆సరసి గాఁగ
గుణమూర్తికములకుఁ ◆ గోవిదశ్రుతిసీమ, లకుటిలగుప్తిరే◆ఖలు గాఁగ

గీ. భూమి సప్తార్ణవీసప్త◆కీమనోజ్ఞ, సర్వసర్వంసహాపూర్ణ◆చంద్రవదన
రాణివాసంబు గా ఖ్యాతి ◆ రాసికెక్కె, గురుయశోహారి నాదెండ్ల◆గోపశౌరి.

సీ. అరిపురజయలక్ష్మి ◆ హరునిఁ బోలెనె కాని, తగులండు విషధర◆త్వంబు నింత
సంపూర్ణతరకాంతిఁ ◆ జందురుఁ బోలెనెకాని, దోషాకరోన్నతి◆దొరలఁ డెంద
నిజభుజాబలరేఖ ◆ విజయుఁ బోలెనె కాని, భీమోన్నతస్ఫూర్తిఁ ◆ బెరుఁగనీఁడు
గాంభీర్యమునఁ బాల◆కడలిఁ బోలెనె కాని, భంగసాంగత్యంబుఁ ◆ బట్టఁ డె

గీ. నఖిలదుర్మంత్రివదనము◆ద్రాపితారుఁ
డాత్మపంకజహీథివి◆హారిశౌరి
కీర్తిగంగాపవిత్రిత◆క్షితితలుండు
గుణయుతమంత్రి నాదెండ్ల ◆ గోపమంత్రి. 19

ఉ. ఆహవకాలపరిహాసి◆తార్జునతేజ సముదీర్ణధైర్యరే
ఖాహృతమేరుసారత మ◆హాద్భుతుఁ డై గుణార్జితేభగ
త్రోహరుఁ (డై చెలంగునల)◆గోపనమంత్రికి రాజకార్య ని
ర్వాహకుఁ డూరదేచనచి◆రప్రపదుండు దలిర్చు నుర్వరన్. 20

సీ. తనదానవిభవంబు ◆ ధనదానవ్యాప్తి, శ్రాణనపరిక్రియఁ ◆ జౌకపలుప
తనవచశ్శుద్ధి శాం◆తనవపౌత్రాదులం, తటివారలకు నద్భు◆తం బొనర్ప
తనమూర్తి చూచినం◆తన మూర్ఛములు నంచి, దర్పితారాతిబృం◆దములు దలఁక
తనమనస్థితి పురా◆తనమహామునిమ్యగ్య, మగుశాంభవత్వంబుఁ ◆ బనిలి ప్రబల

గీ. ప్రబలుఁ డై యొప్పు నాదెండ్ల◆భవ్యవంశ, దీపతిమ్మప్రధానేంద్ర◆గోపసచివ
రాజ్యసంరక్షణక్రియా◆రక్షబుద్ధి, గోచరుం డూఁగయన్నయ◆దేచమంత్రి. 2

వ. ఇట్లు మహనీయమనీషిమనఃకమలదివాకరుండును, వివిధవిరోధిహృదయభీకరుం
డును, రసనాగ్రజాగ్రదశేషవిద్యాసంపత్సంపన్నుండును, నభంగురపరిత్రిభాషచమత్కారుం
డును, విశ్రుతవిశ్రాణనవిజితసముద్రుండును, విశుద్ధస్వాంతవిశ్రాంతవిదుభదు
డును, వనీపకవనోల్లాసనవచైత్రుండును, గాంభీర్యగోత్రుండును, సన్నుతసన
న్నుతమహాభోగసంక్రందనుండును, నిబిడభుజాబలవిడంబితకుమారుండును, గ్ర

మాంబికాకుమారుండును, శాశ్వతైశ్వర్యప్రకాశానుండును నగునాప్రధానపర
మేశ్వరుం డొక్కనాఁడు. 22

మ. కవులుఁ బాఠకులుఁ బ్రధానులు సుధీ,మాంత్రికుల్ పురాణజ్ఞులున్
వివిధార్థుల్ సఖులున్ బురోహితులు సు◆శ్రీనాథులున్ జోస్యులున్
ధవళాత్ము ల్గొలువంగ నిండుకొలువై ◆ దైవారుసూక్ష్మంబుతో
నవధానంబున నుండి శంకరకథా◆వ్యాసక్తి భాసిల్లుచున్. 23

సీ. కౌండిన్యమునిరాజ◆మండనశ్రీవత్స,పాథోధినవసుధా◆భానుమూర్తి
బాలగుమ్మశ్రీప◆పదపయోజద్వయీ,ధ్యానధారణసము◆దాత్తచిత్తు
దానితాయాతయా◆మా(నామ)భాషిత, విపులమహాయజు◆ర్వేదవేది
రామేశ్వరస్వామి◆రమణీయకరుణాబ్ధి, శేషపోషితబాల◆సితసమగ్రి

గీ. సహజసాహిత్యమాధురీ◆సంయుతాత్మ
లక్కమాంబకు ఘనయశో◆లక్ష్మి నెలయు
రామధీమణికిని బుత్త్రి◆ రామలింగ
నామవిఖ్యాతుఁ గావ్యని◆ర్ణయసురేణు. 24

వ. నన్ను సబహుమానంబుగాఁ రావించి సమున్నతాసనంబునఁ గూర్చుండ నియమించి కర్పూరతాంబూలంబు జాంబూనదపాత్రింబున నొసంగి తారహారాంగుళీయకకంకణాకల్పభూషణపట్టమాంజిష్ఠాదివిశిష్టవిస్తారవస్తు ప్రదానపురస్సరంబుగా నిట్లనియె. 25

చ. విలసదయాతయామబహు◆వేదవివేకపవిత్రభాసనం
కలితము లైనవాక్యములఁ ◆ గావ్యముఁ జెప్పఁగ నేర్తు వాదికా
వ్యలకవితానిగుంభన◆ము స్తుతిఁ గాంచినవాఁడ వౌదు నీ
పలుకువచోవిలాసను గు◆ణాకర రామయలింగసత్కవీ. 26

మ. భవపాశత్రుటనక్షమంబు లగునా◆థాలాక్షుగాథావలుల్
చెవులారన్ వినుచుండు నెప్డుఁ బతిఁ డీ◆క్షింపన్ మహాభాగుఁ డ
ట్లవుటన్ మామకబుద్ధి యెల్లపుడు దీ◆వ్యచ్ఛైవశాస్త్రార్థసం
భవసాంద్రామృతసేవఁ దృప్తిఁ గనుచున్ ◆ భాసిల్లు నిత్తంద్రమై. 27

గీ. హరునికంటెను దప్పెత్తు ◆ లధికు లనుచు, వేదవేదులు వివరింప ◆ విందు మెప్పుడుఁ
గాన భక్తసత్కథా◆ఖ్యాత మైన, భక్తచరితంబు వినువారు ◆ పాత్రజనులు.

క. హరభక్తులఁదు నుప్పట, గురుఁ డధికుఁడు తత్ప్రసిద్ధ◆గుణమణిగణవి
స్ఫురణాభిరామమును నీవ రచింపుము కావ్య మొకటి ◆ ప్రస్థానకెక్కన్, 29

మ. అని ప్రార్థించిన దేవధీమణికి నిస్తంద్రప్రీతియుం గీర్తిశో
లనయున్ భాగ్యసమృద్ధియున్ జయముఁ దుల్యస్ఫూర్తి నర్థిల్ల స
జ్జనతావర్ణితరీతి నాంధ్రమహాకావ్యపద్ధతిన్ జక్కఁగన్
వినుతప్రౌఢిరతోద్భటస్ఫుటకథావిఖ్యాతసత్కావ్యమున్. 30

వ. ఇమ్మహాప్రబంధమునకు మంగళాచరణంబుగాఁ గృతిపతివంశావతారం బభి
వర్ణించెద. 31

కృతిపతివంశావతారవర్ణనము.

ఉ. ధన్యవివేకశాలి ప్రమథప్రభుపాదపయోజయుగ్మమూ
ర్ధన్యమనోద్విరేఫపతి ప్రౌఢసదఃపరిభూతపండితం
మన్యుఁడు మాన్యకీర్తినిధి మన్యువిమాయుఁడు సైనయట్టికౌం
డిన్యమహామునీంద్రుఁడు మనీషికులాగ్రణి యొప్పు నెప్పుడున్. 32

శా. ఆవిర్భావము నొందెఁ దత్కులమునం దత్యుగ్రకీర్త్యావృత
ద్యావాపృథ్వ్యవకాశుఁ డీశపదపద్మధ్యానసంధానవి
ద్యావిశ్రాంతుఁడు సత్కృపాభరితశాంతస్వాంతుఁ డారాగ్రహా
రావాసుండు పెదన్నమంత్రిమణి కొమ్మాంబామనోభర్తయై. 33

క. ఆజంపతులకుఁ గలిగిరి, భూజనకల్పద్రుమములు పురహరపూజా
భ్రాజిష్ణు లైలమంత్రియుఁ, దేజోనిధి తిప్పవిభుఁడు దేవప్రభుఁడున్. 34

క. వారలలోఁ గవిజనమం,దారుఁ డుదారుండు కీర్తిధగధగితదిశా
వారణదంతాచలుఁ డగ,ధీరుఁడు ధీరుచిరమూర్తి తిప్పన వెలయున్. 35

గీ. చెప్పఁ జిత్రంబు శ్రీయారతిప్పమంత్రి,యర్థులకు భారవోయుట కఖిలనదులు
వెచ్చపెట్టంగ నీక్షించి వృషభకేతుఁ,డభ్రనది నాఁచికొనియుండు నాత్మమౌళి.

చ. బిసరుహపత్రనేత్ర యగు పేరమకున్ బ్రతివాసరార్చిత
ప్రసవశిలీముఖారిపదపద్మయుగుం డగు తిప్పమంత్రికిన్
మసృణయశోవిభూషితసమస్తదిశావదనుండు నిర్జరేం
ద్రసముఁడు సంభవించె జితతామసుఁ డన్నవిభుండు సొంపునన్. 37

సీ. సింహికాసుతుదంష్ట్రఁ జిక్కి నొవ్వనినాఁటి,సంపూర్ణపూర్ణిమాచంద్రకాంతి
వెలుచఁ గవ్వపుఁగొండ గలఁచి యాడనినాఁటి,క్షీరవారాశిగంభీరగుణము
దారుణతరవజ్రధార యంటనినాఁటి,శైలతాహార్యంబు స్థైర్యమహిమ
వితతభైరవకరాహతిఁ దలంకనినాఁటి,పద్మగర్భునిప్రతిభాభరంబు

గీ. సత్యభామాధిపతి చేతఁ జలన మొందె, బలిమి దేవనినాఁటికల్పద్రుమంబు
వితరణంబున దనయందు వెలయ వెలయు, నూరయన్నప్రధానకంఠీరవుండు. 38

చ. హిమగిరిధైర్యుఁ డన్నవిభుఁ డీశ్వరపెద్దిగడమల్లనార్యుఁగా
రమకుఁ గుమారి యై రమకు నద్భుతసంపద సాటియై మనో
రమకులయోగ్యహారమయి ప్రౌఢి వహించినకృష్ణమాంబ నె
య్యమున వరించి మించె శివుఁ డద్రిసుతన్ వరియించుకైవడిన్. 39

సీ. సర్వసర్వంసహాదుర్వారతరభార,నిర్వాహకభుజుండు పర్వతయ్య
నీలకంధరహిమనాళీకరిపుహార,కైలాసనిభకీర్తి యైలమంత్రి
శ్రీచంద్రశేఖరవాచంయమేంద్రసే,వాచారుతరబుద్ధి దేచమంత్రి
కుంభిలిమండలాఖండదోర్దండాసి,మండలావృతవైరి కొండశౌరి

గీ. యనఁగఁ గలిగిరి సత్పుత్రు లన్ననార్య, భార్యకృష్ణాంబకును నిత్యభాగ్యనిధికిఁ
బ్రణతభూపాలకోటీరమణిమయూఖ,రాజినీరాజితాంఘ్రినీరేజ లగుచు. 40

క. భూభాగజంభభేదను, నాభాగదిలీపతుల్యనరవరమాన్య
శ్రీభరితు నూరవర్యుఁ, బ్రాభవనిధిఁ బ్రస్తుతింతుఁ బటుతరఫణితిన్. 41

సీ. నిటలలోచనజటాపటలాంతరమునకు, భాగీరథీపయోభారధార
జంభభంజనపురీకుంభివల్లభకర్ణ,సీమకు నభిరామచామరంబు
జలజాతభవవధూస్తనకుంభపాళికి, ననవద్యతరహృద్యహారయష్టి
సంపూర్ణపూర్ణిమాచంద్రబింబమునకు, విస్ఫురచ్చంద్రికావిలసనంబు

గీ. నగుచు జగముల విహరించు నహరహంబు, నిర్నిరోధవిహారమానితవిభూతి
మూర్తియూరయ్యసుప్రధానోత్తమప్రవృద్ధసుస్నిగ్ధనవయశోవిశదకాంతి. 42

ఉ. యాచకకామధుగ్ద్రుమ ముదగ్రపరాంతరరాతివిక్రియా
మోచనకారణం బఖిలభూజనసంస్తుతసత్కృపాలస
ల్లోచనపద్మపత్రుఁ డతిలోకగుణాఢ్యుఁడు నై వసుంధరన్
దేచనమంత్రి యొప్పు జగతీధరకార్ముకదత్తచిత్తుఁడై. 43

క. ఖండపరశుపదసేవా, ఖండలనందనుఁడు కీర్తిగర్భీకృతది
ఙ్మండలుఁ డూరన్నయవిభు, కొండన ధైర్యమునఁ బసిఁడికొండన వెలయున్.

వ. వారిలోన. 45

మ. ప్రణుతప్రాభవుఁ డూరదేచవిభుఁ డభ్యర్చించు హస్తాగ్రకం
కణఝుంకారము లంకురింప విరులన్ గంధంబునన్ బత్తిరిన్
మణిహారంబులఁ గాంచనాక్షతల శుంభద్వర్ణపంచాక్షరిన్
బ్రణవాత్మున్ బరమప్రకాశు గిరిజాప్రాణేశు నశ్రాంతమున్. 46

షష్ఠ్యంతములు.

క. ఏతాదృశకులమణికిని, మాతాపితృభక్తియుక్తిమహిమాఢ్యునకున్
కాత్రరజనసురశాఖికి, వాతాశనసార్వభౌమవాగ్వైఖరికిన్. 47

క. శ్రీకరనిజగుణమాణి,క్యాకీర్ణపయోజసంభవాండకరండా
స్తోకాచ్ఛాదనసిచయ,స్త్రీకృతసత్కీర్తినిధికి ♦ ధీసన్నిధికిన్. 48

క. గీష్పతినిభమతికిని వా,స్తోష్పతివిభవునకు నాత్మదోఃఖడ్గలతా
ర్చిష్పతివిపులజ్వాలా,నిష్పిష్టనిఖిలవిమతనృపసంచయునకున్. 49

క. అలఘుతరహరిద్దంతా,వళకర్ణోద్ధూతగంధవాహాధరప్రో
జ్వలితప్రచురప్రతాపా,నలునకు ననసమాన (ప్రౌఢ్య) నయధుర్యునకున్. 50

క. శ్రీచంద్రశేఖరాహ్వయ,వాచంయమచంద్రపాదసరసిరుహసేవా
శ్రీచతురాత్మున కన్నయ,దేచామాత్యునకు సత్యైకనిత్యునకున్. 51

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనినయీమహాప్రబంధంబునకుం
గథాక్రమం బెట్టిదనిన. 52

కథాప్రారంభము.

ఉ. గణ్యము చంపకప్రముఖకాననకోటులయందు సర్వసౌ
గుణ్యనివారణక్షమ మకుంఠితవైభవశోభితంబు స
త్పుణ్యఫలాదికారణము ♦ భూనుతిపాత్రము నైన నైమిశా
రణ్యము (తేజరిల్లు) మునిరాజనికేతనభాసమానమై. 53

సీ. అచలసుతాభర్త ♦ కర్పించి మతికాని, మృగములు లేఁబూరి ♦ మేయ వచ్చు
అసమలోచనునకు ♦ నర్పించి మతికాని, యళులు క్రొవ్విరితేనె ♦ లాన వచ్చు
అంధకధ్వంసికి ♦ నర్పించి మతికాని, కోయిల లిగురాకుఁ ♦ గొఱుక వచ్చు
అంగజారాతికి ♦ నర్పించి మతికాని, చిలుకలు పండ్లు భు♦జింప వచ్చు

గీ. తక్కఁగల జంతువులు శంభుఁ ♦ దలఁచికాని
యుచితవర్తనములఁ గోరి♦యుండ వచ్చు
వదనములు వేయుఁ గలయంత ♦ వానికైన
నాయరణ్యంబుఁ గొనియాడ ♦ నలవి యగునె. 54

మ. హరిణంబుల్ బులి నెంచు సింగ మొగి స♦య్యాటంబు లాడున్ గిరిన్
బురినీడన్ ఫణిడింభజాలముల ని♦ల్పుం గేకి చిల్పిల్కులం
గరుణన్ బిల్లులజాలముల్ పెరుచుఁ గా♦కంబుల్ నిశావేళ భీ
కరఘూకంబులపొంతఁ గన్ను మొగుచున్ ♦ గాక్షించి తద్భాగ్యములన్. 55

గీ. పదిపి మొత్తంబు రేపాడి • [illegible]
[illegible]యలచే[illegible]ను (బహు[illegible] లందు)
కాలమునఁ [illegible] ను [illegible]యం [illegible]కం [illegible]
పే,, [illegible] • [illegible]యో[illegible]. 56

ఉ. సామగానంబుఁ గొల్చుఁ [illegible]పంక్తులు శైవధర్మముల్
పేర్మి నుపన్యసించు [illegible]ప్రంబము [illegible]శాస్త్రముల్
కోకిలకీర కారికలు గూడి [illegible]ంచు వినోదలీలలన్
గా[illegible] సధిక[illegible] ముచ్చట భృంగపాఠముల్. 57

ఉ. పూచిన[illegible]లుం దొరఁగుచున్నపాడిఁ జెల్వగుమావులుం దగన్
గాచినమావులన్ శుకనికాయము [illegible] మావులన్
వావిరియైనఁ బంచజనవాంఛలు తీర్చునవంట్లపోవులన్
జూచి [illegible] నిలువఁ [illegible] తద్వనవీథి దేవతల్. 58

ఉ. నాలుగువేదముల్ గవిసనంబుఁ బఠించి సమస్తశాస్త్రముల్
మూలము ముట్టఁగాఁ దెలిసి మోహముఖాహితులం జయించి సం
శీలితశైవధర్మగతిచేఁ [illegible] సద్భుద్ధస్థితిన్
గాంచునుఁ దొల్చి[illegible] శర్వతపోనిధు లవ్వనంబునన్. 59

క. ధ్యానసమాధ్యక మనుకర్రిలు, వానరమునఁ జేయుచున్న యమాత్మనులసం
పాదితపుణ్యఫలము [illegible] ఘటన సూతుఁ డట సేతెంచెన్. 60

క. ఏతెంచిన సూతుం గని, యాతాపసముఖ్యు [illegible] సతనికి వినయో
పేతమతి సత్కరించే, నాతిథ్యముచేసి రప్పు డధికప్రీతిన్. 61

సీ. అంతట నర్హాసనాసీనుఁ డైయున్న,సూతు సద్వినయసమేతుఁ జూచి
యాపుణ్యతపోధనంబు [illegible] యాతన పమ్ము, నడిగినఁ బనుసేమ మఱిఁ జెప్పి
యుచితభాషణముల [illegible] కాల,యాపనం బొనరించి యనఘచరిత
యఖిలపురాణరహస్య[illegible] మలకమై యుండు నీమనికి నెప్పుడు
గీ, శైవధర్మ[illegible]సారసరణి మిగుల, వినఁ [illegible] జెప్పవే విశదఫణితి
ననుచుఁ దన్నట్లు ప్రార్థించి యడుగ నా,కాంతమునుల కిట్లను నతఁడు ప్రీతి.

చ. అనఘవి[illegible]! [illegible] మానందు మీయెడుం
గనియది లేదు నన్నుఁ బ్రతిజన్మనుతోదయుఁ జేయఁగాఁ దలం
చినపని [illegible] యేనొకటి చెప్పఁగ వింటు [illegible] నిట్లు మీ
యునికి [illegible] భాగ్యసంపదన్. 62

ఉ. వాలుక లెన్నవచ్చు నుడుపఙ్క్తుల లెన్నఁగవచ్చు భూరజో
జాలము లెన్నవచ్చు నతిచంచలవార్ధివికీర్ణవీచికా
మాలిక లెన్నవచ్చు బుధమండలకర్ణపుటామృతంబు తా
బాలశశాంకశేఖరునిభవ్యచరిత్రము లెన్నవచ్చునే? 64

ఉ. అంగద యోగసిద్ధికిఁ బ్రియాసముఁ బొందఁగ నేల సంశయా
బ్ధిం బడు ముంపుచున్నబహుభిన్నపథంబులఁ బోవ నేల భ
క్తిం గనఁజాల   నర బ్రస్తుతి సేయుచుండినన్
దంగటిజున్ను గాదె హిమధామకిరీటుఁడు భక్తకోటికిన్. 65

ఉ. ఆకులఁ గందమూలములఁ బండ్లఫలంబులఁ గూరగాయలం
జేకొని ప్రాణరక్షణముఁ జేసి మహాటవిలోనఁ దీవ్రని
ష్ఠాకలనన్ శరీరము కృశంబుగ నుండిన ముక్తి గల్గునే
ప్రాకట మైనభక్తిఁ బురభంజనుఁ బూజ యొనర్పకుండినన్. 66

సీ. మ్రొక్కు నెవ్వాఁ డష్టమూర్తికి నలవోక, బలె నాతఁ డమరుల బ్రహ్మాతి యందుఁ
జల్లు నెవ్వాఁడు ధూర్జటిమీఁదఁ బుడిసెడు, జలము లాతఁడు సుధాజలధిఁ దేలు
నుతియించు నెవ్వాఁడు శితికంఠు నేకవా, రం బాతఁ డలపచోరమణి నేలు
నిలుపు నెవ్వాఁ డీశు నిమిషమాత్రము మనం, బున నాతఁ డాఖిఁ దిరిపోవఁ దెలియుఁ
గీ. గాన మ్రొక్కంగ నభిషిక్తుఁ గా నొనర్ప, వినుతి సేయంగఁ దలఁచి భావింప నెందుఁ
దగిన దేవాదిదేవుఁ డాతండు సూవె, భుక్తిముక్తు లపేక్షించుభక్తులకును. 67

ఉ. వాసన లేనిపూవు రసవర్ణవ లేసి కవిత్వరేఖ యు
భ్యాసము లేనివిద్య జలజాప్తుఁడు లేనిదినంబు చంద్రికో
ల్లాసము లేనిరాత్రి కమలస్థితి లేనికొలంకు చూవె శై
లాసనివాసు నాత్మలఁ దలంపనిమూఢులజన్మ మారయన్. 68

గీ. చూడఁదగదే వివేకించి సుజనులకును, జంద్రరేఖావతంసునిచరణయుగళి
యెంతచక్కనిదో రమాకాంతుఁ డంత, వాఁడు నందును గనకన్ను వైచె మున్ను.

గీ. శైవు లగువారు చెప్పినజాడయందు, నడువ నేరదు మూఢులగడు సుబుద్ధి
వానపై వానఁ గురిసిన వాను నాకొం..., సమాజకాంతిన్య ముడిగి పాషాణకులము. 70)

సీ. శివపదాంభోరుహ ప్రవిమలోదకపాన, సిద్ధి నాలుక కెవనిఁ జెలఁగదేని
శంభువాసాంగైకసంస్పర్శనంబున, నెమ్మేను పులకల నిలువదేని
త్రిపురదానవవైరిదివ్యలింగస్ఫూర్తి, కన్నులారఁగఁ జూడఁ గలుగదేని
దర్పకధ్వంసిపాదలగ్నప్రసూనాఘ్రాణలీలపై నాసిక దవులదేని

గీ. కాలకంధరసత్కథాకర్ణనంబు, కర్ణపుటవీథి నందంద కదియ దేని
వానిజన్మంబు జన్మమే వాని బ్రతుకు, బ్రతుకె పారదూరుఁడగువాఁడు పశువు వెలియ. 71

క. శివలింగదర్శనంబును, శివపూజావైభవంబు శివసద్గుణసం
శ్రవణంబును మానవులకు, భవనీరదపటలపటుపవమానంబుల్. 72

సీ. ఏవేల్పు పదముల కిందిరావల్లభు, పలకన్ను పూజనాపారిజాత
మేవేల్పు కటిసీమ కిభదైత్యనాయకు, బలితంపుఁ జర్మంబు పట్టుచేల
మేవేల్పు లేనువు నకుసుమబాణాసను, గరువంపునెమ్మేను కమ్మబూది
యేవేల్పు కెంజాయ నేపారుజడలకు, విధికపాలశ్రేణి విరులదండ

గీ. యట్టిభువనాధినాథున కాదిదేవు, నకును మానసపుత్త్రుఁడై ప్రకటమహిమ
వెలయ నుద్భటగురుమూర్తి గలఁ డొకండు, సకలభవపాశలుంఠకచతురబుద్ధి.

గీ. అతులదుర్మతకరటిపంచాననుండు, నిఖిలశైవాగమజ్ఞానసఖమనీషుఁ
డాశ్రితేప్సితదానదివ్యద్రుమంబు, వానియుద్భటుచరిత మెయ్యమున వినుఁడు. 74

వ. మహాత్ములారా! ఇది మీయడిగినప్రశ్నంబునకు సదుత్తరంబై యుండు నీచరిత్రంబు భవలతాలవిత్రంబు, నిశ్శ్రేయసక్షేత్రంబును నై వెలయు నని యక్కథకుండు కథాకథనోన్ముఖుండై మహర్షుల కిట్లనియె. 75

చ. విలసదుదారనాగకులవిశ్రుత మాశ్రితసర్వమంగళం
బలఘుగణేశ్వరంబు హరిదంబరసంకలితంబునుం మహో
జ్జ్వలము మృగాంకశేఖరము సాంద్రసితద్యుతిభాసురంబునై
పొలుపు వహించు తారగిరి భూతపతిం జనభర్తఁ బోలుచున్. 76

ఉ. వాలికకన్నులుం బలుచపట్టుపవన్నెలుఁ దీయమోవులుం
నీలపురంగులం బగడ నేర్చినకొప్పులు నిండుచందురుం
బోలినముద్దుమోములును బుత్తడిబొమ్మల గెల్వఁ బూనికం
బాలనమేనులుం గలుగుసాధ్యసుమధ్యలు వొల్తు రగ్గిరిన్. 77

చ. సమములు గానిపాదములఁ బోలు వాయువదంచి చొప్పనం
దమరికఁ గ్రొత్తలత్తుకలయంకములుం గలిగిన్న గెందమ్ముకూ
టములు ప్రియంబునం గని కటంకమ నుతింతురు సిద్ధదంపతుల్
ప్రమథవిభుండు శాంకరియుఁ బాయక యొక్కటి నున్నచందముల్. 78

ఉ. కిన్నరకామినుల్ పసిఁడికిన్నెర లంది యభిన్నరీతులన్
భిన్ననిపాటఁ గూర్చి జగతీధరకార్ముకపాణిఁ బాడఁగా

మిన్నక యాలకింపుము నమేయగతిం బలికించియున్నారే
ఖిన్నగ మొప్పు సజకలికాకలితాఖిలసానుభా. మై. 79

సీ. చిగురుజొంపంబుల నిగుడినకెంజాయ, రుచి[illegible]స్ఫటారోచి గాఁగ
కలయంగఁ గప్పినకమ్మతెమ్మెరపొదుమ్ము, [illegible] గాఁగ
సోలుచుఁ బూఁదేనెఁ గ్రోలుతుమ్మెదబా,లిక లంచితాత్త[illegible] గాఁగ
తేఁటుకొమ్మలవెంటఁ దనరి ప్రాఁకినవ్యా,లవాలహిమభూమ[illegible] గాఁగ

గీ, ఇసుక చల్లిన రాలక పసరుదాల్చె, నాకు [illegible]హ స్తిచర్మాంబర[illegible]
నలరి సాక్షాత్కరించినహరుని బోలె.పొదుకొనియుంమనకొ[illegible]ములు.

సీ. పరమయోగశక్తి శంకరు మనఃపద్మంబు,పై జేర్చి మో[illegible]పోతుపరు
మౌనసమారాధనాయత్తుఁడై సందడి,గా నిహారము [illegible]
లఖిలపర్ణములయందు నిండుధవళిమ, పట్టి [illegible]
నిటలలోచనునితో[illegible]యాంకంబు, నమరఁ [illegible] నాడుప్రసుధస[illegible]

గీ, పావడంబులు గెల్చి పాత్రభవము చాల్చి, భవుని సారూప్యమున నుండుభక్తసులు
గలిగి జగదేకకల్యాణ[illegible]భూతి,బత్తులు[illegible] శైలావని. 81

చ. గుహాగణమాతృకావలులు కుంజరవక్త్రుఁడు భృంగిరిటి మహా
మహిమయతుండు నందియు సమంచితభక్తిసమృద్ధిఁ గొల్వ న
య్యహిపవలయుండు [illegible] దేవుఁడు హిమాద్రిసుతా[illegible] తద్గిరి
రహి [illegible]యుండు సురరాజముఖామర ప్రాంతాంఘ్రిద్వయుం. 82

క. చిగురులఁ గ్రొవ్విరిగుత్తుల, నగజాధిపుఁ బూజసేయ [illegible] ననా
పగి యొక్కొకాలమున నా,జగతీధావనములెల్ల [illegible]ము దోఁచున్. 83

సీ. భవుఁ గొల్చువారలపాతకంబులరీతి, [illegible] గా[illegible] రాలెఁ బండ్లుఁ
బార్వతీపతిమీఁదఁ బాత్రిణ్ణుల కనురాగ,మునుబోలె నిగురెత్తె భూరుహ[illegible]
నీశానభక్తులయిండ్ల సంపదలీలఁ, గలయంగ ననుచుట గలిగెఁ [illegible]
శశిమౌళిదాసులసంకల్పములభంగి, ఫలియించె నందంబ పాదపములు

గీ, సకలపాదపవికసితస్వచ్ఛగుచ్ఛ,సాంద్రమకరందరసమూస్వాదము[illegible]
మత్తమధుకరజేగీయమాన మగుచు, నుంచి [illegible] నపుడు. 84

క. కుసుమితరక్తాశోక,పరిసక్తిచేఁ బొలుపుమిగులు[illegible]భగగము[illegible]
కుసుమాయుధ [పేరిమస రా?],గ్నిసముత్థితధూమపటలతతికని బోలెక్ దైరె. 85

గీ. బాలచంద్రకళాకలాపమునఁ బొల్చి, గమిచూఁ గరిశోలు నెమ్మిఁ గప్పుతోన్న
హారుని నవలంకా రొమ్ముల నతివయుల్లీ, నీలరుచి మిగుల [illegible]ము. 86

క. కురువిందకమ్రుఁదీఁగెలు, సరిపిందము ననఁగె పెనఁగ సహకారంబుల్
గిరివరతనయాలింగిత,హరమూర్తిం దలఁపఁజేసె నామనివేళన్. 87

వ. ఇవ్విధంబునఁ జిగురులకుం జిగియును, గొన్ననలకుం జెన్నును, విరులకు మురిపెమ్మును, పిందెలకు నందమ్మును, గాయలకు సోయగంబును, దోరలకు గారసంబును, పండులకు మెండును గలిగించి పలాయితహేమంతంబుగ వసంతం బయ్యో నయ్యెడ. 88

ఉ. చల్లనిగాడ్పులన్ సొబగు చల్లెడువెన్నెలఁబువ్వుఁదావులన్
ఉల్లసవిభ్రమస్ఫురణఁ జొక్కపికాళిశుకాళిపల్కులన్
బల్లిగుఁ జైనయష్టిగణభర్త భవానియుఁ దాను వేడ్కఁ బ
ద్ధిల్లఁగ నెల్లచోట విహరింపఁగ నొప్పె సఖీపరీతుఁడై. 89

సీ. కలకంఠకులకుహూకారాంతరములైన,మావిమోకలజాడ మరలి మరలి
నీలయానెత్తావులం జోడుముట్టెడు పువ్వుఁ,బొదరిండ్లనెలవులఁ బొదలి పొదలి
అలిబాలికామనోహరఝంకృతులఁ బొల్చు,దీర్ఘికాతటములఁ దిరిగి తిరిగి
మకరందపంకిలమంజుమార్గంబుల,నీడల నీడల నేఁగి యేఁగి

గీ. చంద్రికాధౌతనిర్మలచంద్రకాంత,నిచితనవపుష్పశయ్యల నిలిచి నిలిచి
కలికిబాగునఁ బొదలలోఁ గలసి తిరిగి, రటుల దంపతు లానందాభ్యంతరమున. 90

క. విపులం బుప్పొడి రేఁపుచుఁ, దరఁగలు గదలించి కొలఁకుతటంబులలోఁ
దిరుగుచు మందసమీరణ, మరయుచు మురిపెమునఁ దిరిగె నఘవునిమీఁదన్. 91

సీ. కమలకర్ణికలు బంగారంపుదుద్దులు,మురువు సూపఁగఁ గర్ణముల ఘటించి
పొగడఁ జోటగుత్తమ్ముపొగడపూవులచీరఁ, గమనీయముగఁ గూర్చి కటి నమర్చి
సింధువారశ్రేణి సీమంతవీథిక, సొబగుముత్యాలచేర్చుక్కఁ జేసి
పాలుపొందుపూఁదేనెఁ బోసి మేదించిన,పొన్నక్రొవ్విరులపుప్పొడి యలంది

గీ. కలయ నవకంపుమొలకలు దొలుకరించు,చంపకాళి మకరంబుసరణిఁ జూపి
శంకరుఁడు పార్వతికి నిట్లు సలిపి వేడ్క, నంబరారాతిమదిలోనిశంక యుడిపె.

ఉ. అల్లన మావికొమ్మచిగురాకు నిజాంచితచంచుధారచేఁ
జిల్లులు వుచ్చి తన్నిసవిశేషము నాలుక సోఁకఁ జొక్కుచున్
దుల్లుపికంబుఁ జూడు మని ధూర్జటి చూపినఁ జూచి పార్వతీ
మల్లికగంధి యంచె ఘననాజ్ఞము కన్నుల నవ్వు నేరఁగాన్. 93

సీ. తరుణశశాంకశేఖరమరాళమునకు, సారగంభీరకాసార మగుచు
కైలాసగిరినాథకలకంఠభర్తృకుఁ, గోమరారుచేమావికొమ్మ యగుచు
సురలోకవాహినీధరషట్పదమునకుఁ, బాళితరుద్బద్ధకంజాత మగుచు
రాజరాజప్రియరాజకీరమునకు, మానితపంజరస్థాన మగుచు
గీ. మరగవల్లభహారమయూరమునకుఁ, జెన్నుమీఱినభూధరశిఖర మగుచు
లలితసౌభాగ్యలక్షణలక్షితాంగి, యద్రినందన వొల్చె విహారవేళ. 94

క. అలకాంతకలితముఖి యగు,నలకాంతయుఁ దానుఁ గూడి గోపతిగమనుం
డలకాంతకలధౌతా,చలకాంతస్థలులఁ గ్రీడ సలుపుచునుండెన్. 95

వ. ఇట్లు సాక్షాత్కరించినపంచశరసామ్రాజ్యలక్ష్మియుంబోలెఁ బ్రేక్షణీయ యగు దాక్షాయణింగూడి క్రీడాపరాయణుండై నారాయణసఖుం డఖండితానందకందళితహృదయారవిందుండై యుండునవసరంబున. 96

సీ. తేటవెన్నెలమించుఁ దెలిచిరా జనిపించు,నకలంకహారవల్లికలతోడ
తేపఁ గాంతులవెల్లిగా వసంతము చల్లు,కటకాంగదకిరీటకములతోడ
తివుట నెత్తావులదిక్కుగుతావుల, నలమి వాసించుమాల్యములతోడ
ప్రకటితంబుగఁ జూపులకు విస్మయముఁ జూపు,రమణీయచిత్రవస్త్రములతోడ
గీ. ప్రమదసల్లాపకోలాహలములతోడఁ,గాంతులొలుకంగఁ దొడసిరాఁ జెంతరాలు
పుష్పదులతోడగంధర్వముఖ్యులటకు,నురువిమానంబు లెక్కి వచ్చిరి ప్రియమున.

ఉ. పొచ్చెము గానినేమమునఁ బోఁడిమికిం దము మెచ్చి ధాత మ
న్నిచ్చినతద్వరస్ఫురణ నెచ్చటఁ గొంకొక యింత లేక క
న్నిచ్చకు వచ్చినట్టుల చరించెడువారలు గాన వారు వా
రచ్చటఁ గేళికై నిలిచి రాత్మవిమానము లోలి డిగ్గుచున్. 98

క. ఇది రజతాచల మిందున్, మదనారి వసించు విబుధమానిత మని నె
మ్మదిఁ దలఁపక గంధర్వులు, తదద్రిపై విడిసి రధికదర్పం బెసఁగన్. 99

క. గంధర్వులు మోహనమృదు,గాంధర్వము గలుగుపుష్పగంధులతో గ
ర్వాంధత నిప్పినమతికలి,బంధురులై తన్నగేంద్రప్రస్థలులన్. 100

సీ. కాంచీకలాపంబు కటిమండలము మీఁద,రొక్కింత సడలినఁ జక్క నిలిపి
వలుదపాలిండ్లకేళ్లివల జాఱి నెలిగొన్న,యాణిముత్తెములపేరనువుపఱచి
కలికిచెక్కులమీఁదఁ దొలకరించినఘర్మ,జలకణంబులఁ గాంతు లొలుకఁ దుడిచి
రాలుపుప్పొడి ధూసరము లైనచూర్ణాల,కంబులు కొనగోళ్లఁ గలయ దువ్వి

గీ. అతులపుష్పావచయఘనాయాసమునఁ దుడుగ, నంకపీఠిక శాంకరి నావరించు
త్రిపురమర్దనుపుష్పమంటపసమీప,వసుధ నిలిచిరి గంధర్వవర్యు లంత. 101

చ. చిలుకలకొల్కు లైనసరసీరుహనేత్రలఁ గూడి వేడుకన్
గొలకొలమంచుఁ దత్త్వచరకోటులు వ్రాలుడు నందికేశ్వరుం
డలికవిలోచనానుచరుఁ డద్భుతమై దివి నింపఁ బర్వత
త్కలికల మోర్వఁజాలక యఖండితకోపకషాయితాత్ముఁడై. 102

ఉ. భీకరరేఖతోఁ బసిఁడిబెత్తముఁ ద్రిప్పుచు ఘర్మబిందుజా
లాకరమౌ మొగంబు తరుణారుణతేజము లీనఁ గన్నులు
ల్కాకళలన్ జ్వలింపఁ దమకంబున శంకరుపుష్పవాటికిం దియ
వ్వాకిట నిల్చి యిట్లనియె వారలతోఁ ద్వరమాణవాణియై. 103

క. చీకులరె మీరలు? లేరుఁడు, లోకేశ్వరుఁ డీవనంబులో నీశ్వరితో
నేకాంతంబున నుండఁగ, నీకాంతలు మీరు వచ్చు టిది తగ వగునే. 104

క. అని తము నిరసించినఁ దానిని నేరికిఁ గొనక వారు దిగ్గన మాత్స్యం
బునఁ బుష్పఁజప్పరము డాసిన నప్పుడ మాత్ర మెఱిఁగి శివుఁడు కుపితుఁడై.

గీ. పులుఁగరంబునఁ బూని మీరలు పిశాచరూపముల నుండుఁడని సైప రూపరేఖ
దప్పి వికటాంగు లైరి గంధర్వనాథు, లెంతవారికిఁ దప్పునే యీశ్వరాజ్ఞ? 106

క. ఆయందము లాచందము, లాయద్భుతరూపరేఖ లామంజుసుధా
సారోక్తులు మిడివోయెను, గాయజహరుకినుకకతన గంధర్వులకున్. 107

క. కొఱకును బోసం బడిక,ల్లుఱక పయిం బడినకరణి నొకపని కై రా
నుఱుమనిపిడు గై వారికిఁ, గఱకంఠునిచేత నీచగతి వాటిల్లెన్. 108

గీ. చంప నలిగియు నొక్కింత చలము మాని,పవమనయనుండు పులి నాకి విడిచినట్లు
చావుతోడుత జోడైనచటులఘోర,కష్టరూపంబు వారికిఁ గలుగఁజేసె. 109

సీ. ఎఱసంజకెంజాయ నెక్కసక్కెంబాడు,చికిచికిపల్లెండ్రు కలవారు
గమకంబులను గచ్చకాయలఁ దలఁపించు,కుఱ్ఱంబు లగునిట్టగుడ్లవారు
ముడిబొమ్మలును బెద్దమీసముల్ వెడఁ గోర,దౌడలు గల్గువక్త్రములవారు
పెనుబీఱనరములు పెనఁగి పైఁ బ్రాకుటఁ, గనుపట్టుపొట్టపొంకములవారు

గీ, కుఱుచలగు హస్తపాదముల్ గుదియఁ బొడిచి,నట్లు బలసిన మెడలతో నరయ నూచ
లైనయూపులతో వికటాంగు లైన,వారు నై రిట్లు గంధర్వవరులు వెలుచ. 110

చ. పెదవుల నెత్తు రంటియును బేదలువారు బరగ్గమేనులన్
గదిసి కిలకిలార్భటంబులు నగ్గిమ్ముకొనన్ నిశతోగ్రదంష్ట్రలన్

[illegible] మాయమున్
[illegible] 111

మ. [illegible]
[illegible]
[illegible] మహా
[illegible] 112

వ. [illegible] మేసులును, [illegible]
[illegible]
[illegible] కలభామం
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] 113

సీ. [illegible]
[illegible] వెలిచి
[illegible]
[illegible]

గీ. [illegible]
[illegible]
[illegible]
[illegible] 114

ఉ. [illegible]! [illegible]! [illegible]
[illegible]
[illegible]
[illegible]! [illegible]! [illegible]! 115

సీ. [illegible]
[illegible]
[illegible]

ఊహింపఁదగునె యిటు గ్రీడాస్థలమ్ము మత్తిలిపతి చేతఁగాని

గీ, అకట నీ బంటుబంటుల నైనమనుష్యు, [illegible] తప్పను నైరింప కుఱికి ఘోర
శాపదావానలంబున గసమసెనాఁడు, చ. [illegible] నీకుఁ బ్రోవు చంద్రజూటి.

చ. తెలియఁగ లోకపూజ్యుఁ దనునీచెలికానిఁ గదేరుఁ గొల్చి మే
ముఱక [illegible] నొంచుట నీకుఁ గొంతె గాదె యి
క్కొలఁదిగఁ గాంచెనేఁటిమున నే [illegible] కాని యం
దఱుఁ గరుణారసాబ్ధిఁ [illegible] మానఁగఁ జెల్లు శంకరా. 117

గీ. మృత్యుదేవత యొర్వదు మిహిరతనయుఁ
డోర్వఁ డిభవైత్యనాయకుఁ డోర్వఁ డెందుఁ
ద్రిపురదానవు లోర్వరు తీవ్రమయిన
నీదుకినుకకు నే నెంత నీలకంఠ! 118

క. కలుషించి తేల త్రిణకల్పుల మనుజు మీఁదఁ గరుణ వోనాడి కటా!
బలుదెగఁ గొని బ్రహ్మాస్త్రం, [illegible] మీఁదఁ బూని యేయఁగఁ దగునే?

వ. అని యనేకప్రకారంబుల [illegible] ప్రార్థింపుచుఁ బ్రీణితుం డైనగంధ
గీ. ఉచితకృత్యంబులన్నియు నుజ్జగించి, మృదులతలశయ్యపై మేను వైచి
ప్రబలమన్మథవిశిఖాగ్ని భక్ష్యమాన,మానసుం డయి పలుకు నిమ్మాడ్కి నధిప! 166

ఉ. పాటలగంధి నీకులుకుపాట నదేటికి వింటి విన్న న
ప్పాట మదీయధైర్యగుణపాటన మేల ఘటించె నింక ని

ప్పాటఁ బ్రనూనబాణశిఖిఁ బ్రాణము నిల్పఁగ నెట్లు నేర్తు హ్రా
త్పాటవ మేది తూలుటయ పాటిలుఁగాక యనేకభంగులన్. 167

గీ. (జలజలోచన యానాఁడు) చంద్రి(నిశిత),బహుకరాఘూరములచేత బ్రదుకు గలిగె
నేని యర్థంబు లీరాని విచ్చినైన, బొందు గొనుకొందు నె ట్లరవిందనయన. 168

సీ. గుతివెన్నకుండఁగఁ గుదియించి కొనకొంగు,పట్టి కరిమ్మ్రాు (ముద్దు వెట్టనైతి)
(ఎగిరి నిలువ)రించి యుచ్చకం బొనరించి, యించుక మాట లాడించనైతి
చెలికత్తియలకైనఁ బిలిచి మీరొలనాఁగ,తెలఁ గట్టినో యని తెలియనైతి
మందయానముతోడ మఱలి యింటికిఁ బోవ, దిగ(దిగ వెంబడిఁ బ)గులనైతి

గీ. అకట యప్పుడు వాత్స్వ హస్తగతని,ధాన మూరక పోనాడి మానసమున
వగచుచుండినఁ గార్యంబు వచ్చునేల, యానమశరతరాపులకు నగమైతిఁ గాక!

చ. మతిఁ బరభావవేది కడుమచ్చికవాఁడని నమ్మి మోసపో
యితి నతఁ డాప్తుఁడేని నను నేటికి నేఁటికి నింటి కేఁగు మీ
వెతనెగ నూనమంచు నను నీడ్చ్కొని తాఁ దనయింట నేఁగెఁ బె
ల్లితరులబుద్ధిలోనఁ జరియించువిమూఢున కేటిసౌఖ్యముల్. 170

క. తెచ్చినవిత్తము వృథగాఁ, బుచ్చక యమ్మచ్చెకంటిపొం దెకఁ గందున్
వెచ్చపడ వారవనితలు, వచ్చుటయే యరుదె ధ్యానికి నైనన్. 171

ఉ. అంచితలీల నొయ్యఁ గళ లంటి మనం బలరించి నేర్పుతోఁ
బంచశరాహవంబునకుఁ బైకొనఁజేయఁడుఁ జొక్కి కించిదా
కుంచితనేత్రకోణ యయి గుబ్బచనుంగవ నాయురంబుఁ జొం
దించి సుఖించునొక్కొ సుదతీతిలకం బొకనాఁడు వేడుకన్. 172

ఉ. పీనొకవేళ గాఢరతి నేర్పుల లోపల దస్సి యాలినన్
మానినిమోవిపల్లవసమానగుణాధరసంభవామృతం
బానఁగ నిచ్చుచుఁ గలదు నప్పనిమున్ మది నూలుకొల్పిన
మ్మానవతీలలామఁ దగుమచ్చిక నెన్నఁడు గారవించెదన్. 173

సీ. కొప్పుత్త నీలపురంగు గొడనచేసి చెలఁగు,కమనీయకుటిలాలకములతోడ
సంపూర్ణశశితేటనాఁటుఁ బా యనుమాటు, మొలపించునిద్దంపుమోముతోడ
హేమకుంభవిభూతియెమ్మె డించినరీతి, తోడికొనవచన్నుదోయితోడ
చిగురుటాకులమేలు చిన్నబుచ్చఁగఁజాలు,సోపానంబగు చిన్నిమోవితోడ

గీ. పులినతలవిభ్రమము పూన్కి గలుమనుని
డాలు పసికొత్తుజఘునమండలముతోడ

వలను మిగిలిన భాగ్యదేవతయ పోలె
వెలుఁగు కలకంఠి యెవ్వఁడు గలుగునొక్కొ! 174

సీ. వకుళపున్నాగచంపకపాటలావనీ, రుహవాటికలఁ గలవిహరణంబు
కలహంసకులపక్షచలితవీచీఘటా, కులసరోవరముల జలకమాట
అమృతనిష్యందమోహనచంద్రికాధౌత, చానితహర్మ్యంబులోనియునికి
కమలరాగోపలఘటితనూతనకేళి, శైలకూటములపై వ్రాలుకడఁక
గీ. విరులు సొమ్ములు పూఁత లంబరము లమిర
భక్ష్యభోజ్యాను లోనగినపనుల నెల్ల
నింపుసనుకొల్పు తనవల్లునిండువదనఁ
గలసి వర్తింపలేకున్న నిలువు సున్న. 175

ఉ. అనసమయంబునందుఁ గమలాప్తుఁడు లోచనగోచరాత్ముఁడై
వననిధినాథుదిక్కునకు వ్రాలె సమస్తదిశాంతరంబులన్
గనకము పూసినట్టిక్రియఁ గావఁగవచ్చెఁ దదంశురక్తిమన్
వనరుహలక్ష్మి కైరవవనంబు(లకుం జనె)తోడుతోడుతన్. 176

సీ. ఈషద్వికుంచితాశేషపత్రసరోజ, జఠరనిర్యత్పుష్పంధయంబు
నీడద్రుమోన్ముఖనిర్భరజవఖగ, స్పష్టకోలాహలాశ్లిష్టదిశము
భావితారాగణప్రతిమల్లమల్లికా, ... నాదికంబు
చక్రవాకస్వాంతసాంద్రశోకానల, సంవర్ధనక్రియాసామిధేని
గీ. కాంతివిస్మేరముఖసరఃకైరవంబు, నీలిమావృతసకలావనీతలంబు
ప్రకటసంధ్యాసమాధిముద్రాబ్రాహ్మణంబుఁ, జాలఁ జూపట్టె పశ్చిమసంధ్యయపుడు.

సీ. కాలకాముకుఁడు దిక్కాంతలపైఁ జల్లు, వలుదకప్పురపుఁబుక్కాలొ యనంగఁ
జనమసంధ్యానాట్యచలదీర్ఘపటుజటా, గళితగంగాశీకరము లనఁగ
నాకాశమండలం బనుమధూకంబునఁ, బుట్టినసవకంపుఁబూవు లనఁగ
... ... మణి కెఱగింప, వచ్చు పెంచినవారునంబు లనఁగ
గీ. భావివత్క్షత్రివల్లిభప్రకటబహుళ, భరితసత్కీర్తిచంద్రికాంకురము లనఁగఁ
బెరగి జగదేకకళ్యాణపదవిలాస, కరములై యొప్పెఁ దారకోత్కరము లపుడు. 178

సీ. ... లయ్యందుఁ, జిగురుఁగైదువుజోదు (చే)రఁబడియె
పాలఁ గలుగట్టి యిమ్మల మృగంబులు లేతఁ, బచ్చికపట్టులఁ బవ్వడించె
వసుధమీఁదికి మిన్ను వ్రాలెనో యనఁ జెన్ను, దనుకొత్తుఁ జీఁకటి దట్టమయ్యె
...శదిశాంత ... ,హారిహేతిహూతులయ్యెందు విడిసె

గీ. జారులకు మోహసంపత్తి చాలనొడవె, చోరసంచారముల కెల్లఁ జోటుగలిగెఁ
జనము పాంథనిధానవిశ్చలతరంగ, సంగమంబున కినమూర్తి జాఱుటయును. 179

చ. కలువలపొందు తామరలగాము నిశాసతిజీవగఱ్ఱ తా
రలగమికాఁడు వెన్నెలకరాటము చీఁకటిపిచ్చి యొగ్గు చ
ల్వలగని చక్రవాకులకలంకు వియోగులపాలిజాలి వే
ల్పులకుఁ బెల్లఁ దీపుటకు ... చంద్రుఁడు దోఁచెఁ దూర్పునన్. 180

చ. పరిచయముతోడ నస్తమితభానువివేషముఁ దాల్చి రాగవి
భ్రమము మొనగూడఁ జంద్రుఁడు కరంబుల నంటినఁ జల్వఁ దాఁకియో
కమలిని మోసువంచె నది గన్గొని పక్కునఁ దాను నవ్వె లోఁ
గుముదిని దాన నిగ్గువడి గొబ్బున వెల్వెలఁబయ్యె నాతఁడున్. 181

గీ. ఉదయరాగవిభూతి పయోజసూతిఁ, బిదప నొదవినవెన్నెల మపనదహము
మేనఁ దలుకొత్తుకప్పున దానవారిఁ, బోలి చూపట్టె నంత నంభోజవైరి. 182

చ. హరిహరిణాంబుజాక్షి నిటలాంచితచందనబిందువో యనన్
గరమగు దల్చెఁ జంద్రుఁడు కప్పును జాడఁగనొప్పెఁ దప్పర
త్పరమశలాభలోభపరిపాకవశంబడచి తత్ప్రవృత్తమై
తిరముగ వ్రాసి యున్నయొల దేఁటియుఁబోలె జగంబు మెచ్చఁగన్. 183

చ. పలపులరాచవారికిని పక్ష్యఁడు చల్లనిమేనివాఁడు క
ల్వలచెలికాఁడు నైనయుడువల్లభజారుఁడు ప్రేమ యామినీ
కులట ముసుంగుగాఁగ నొనగూర్చిన నల్లనిచీర మేనికిన్
దొలఁగఁగఁ దీసెనాఁ బరగి తూలెఁ దమంబు దిగంతరంబులన్. 184

మ. ప్రమదధ్వాంతనదీధపాకలము చక్రిస్వాంతశోకాగ్నిధా
య్య చకోరీకులజీవనౌషధము తారానందకందంబు ప
ద్మరిపుశ్రీభరపశ్యతోహరము కందర్ప ... ...
...పరికిరణ పర్వె వెన్నెల నిశాచంద్రానవాహాసమై. 185

సీ. సకలదిక్కాంత లొమ్మికవసంతము చల్లు, కొనఁ గ్రమ్ము చందనజోదవ మనఁగ
నాకాశసిద్ధుదేహంబునఁ బూసిన, నూతనస్నిగ్ధవిభూతి యనఁగ
రాజు నిశారాజ్యరతి మంగళాభిషే, కంబునఁ దొరుగు గంగాంబు వనఁగ
కాలధీవరుఁ డంశుకారవిహాసంబుల, సంగ్రహింపఁగ నైచుజాల మనఁగ

గీ. కరఁక రేఖామ మైనిండఁ గప్పుకొన్న, జిలుఁగుబాళెంపుపలిపంపుఁ జేలయనఁగఁ
జగి చకోరంబులకు నామెతలు ఘటించి, తెల్లదె వెన్నెలగలయంగ దొలుకరించె.

వ. ఇట్లు సకలలోచనానందకరుండగు నిశాకరుండు మృగమదమకరపత్త్రాభిరామం
బగు సుత్రామదిశాకాశేశయగంధికపోలఫలకంబునుం బోలె నీలరేఖాకలితాంత
రాళుండై నభోమండలంబు నలంకరించి కలువలకుం జలువయుం దీపంబులకు
విహారంబును జకోరంబులకు నాకారంబును, నిందుకాంతంబులకు నిష్యందంబును,
దిక్కులకుం జక్కందనంబును,... ... ...పంకజంబులకు వంతయుం,
జారులకు నంధకారంబును, వనంబునకు భ్రమంబును, జాటచ్చరులకు వెచ్చ
యు, జక్రవాకంబులకు వికిరియును నెలకొల్పి యనన్యదుర్లభంబగు విభ్రాజిష్ణ
త్వంబున వెలసియుండె నప్పు డప్పుత్త్రుండు విప్రయోగవ్యథాదూయమానమాన
సుండై వేడివెన్నెలం బొక్కి యుక్కడఁగి యొక్కరమణీయస్థలంబునం గనక
లతం దలంచి యంతస్తాపంబునం జింతింపం దొడం(గె.) 187

ఉ. (ప్రియెలనాఁగ!) నాకు నిలుపోపనితాపము నూలుకొల్పి నీ
వేయెడ నున్నదానవు? మదేకదవస్థ హరించి చక్కఁగాఁ
జేయుట నీకుఁ బాలసె? సహించుట యించుకెఱుంగనైతి న
య్యో! యసురాకుఁ బోఁడులు దయోదయ మింతయు లేనివారలే? 188

ఉ. ఈపికరాజి యీశుకము లీశశికాంతులు నీసుధాప్రభు
శ్రీపరిపక్వచంద్రికలచెల్వము లీయలిపోతఝంకృతుల్
కోపవసంగజాతశరఘోరనిపాతముఁ గూడి నాకు హృ
త్తాపముఁ జేయుచుండె నిఁకఁ దాళఁగఁజాలను గావు మీయెడన్. 189

చ. జలరుహగంధి! నీవదనసన్నిధి పెన్నిధి, నీమనోహరా
త్యలసకటాక్షవీక్షణవిహారము హారము, నీసుధాతిశీ
తలమృదువాక్యవైఖరులగర్వము సర్వము, నీకపోల ని
స్తులకళ చెల్మి కల్మి, యయితోఁ జెఱు నాకిఁక నెన్నిరీతులన్. 190

సీ. మదిరాక్షి! నీముద్దుమాట లాలించిన, పారఁబట్టనె పికస్వారరమణి
యెలనాఁగ! నీముఖం బింత చూచినమాత్ర, వెలవెలచేయనే విధువిభూతి
హరిమధ్య! నీవదనానిలంబులు గ్రోలి, కలఁచి తూలించనే కమ్మగాడ్పు
కొమ్మ! నీకమ్మనికెమ్మోవిఁ జుంబించి, చిదిమివైవనె మావిచిగురుటాకు
గీ. మత్తగజయాన! నీమేను హత్తియుండి, పెలుచ నాకులపఱుపనే యలరుఁదీవ
నీయుపేక్షణ నాకింత నిబిడతాప, మానవలసె వివేకంబు మానవలసె. 191

గీ. అనుచు ననమాశుగాశుగాహతులఁ జేసి, చిత్త మెరియంగ వెన్నెలచిచ్చు పెగలఁ
గాఁగు విప్రున కజకల్పకల్ప మగుచుఁ, గడచెనా రేయి యంతటఁ బొడిచె నినుఁడు.

గీ. వినముఖోచితకృత్యముల్ దీర్చి యంత
వచ్చి పరభావవేది భూసురవరుండు
నవసుఁడై యున్నసఖుఁ జూచి యాత్మ నలికి
యతని చెప్పఁగఁ దలఁచి యుపాయ మరసె. 193

క. వాలికలను వెలిగన్నుల,బాలికకై యింత వంత బడవలెఁగ నేలా?
తాలిమి కసుగందకుండుము, చెలిక నిలుకఁ గమ్ము నిన్ను నింతిని గూర్తున్. 194

మ. పలుకంబారకుమీ సుధాంశుపటికిన్ భ్రాంతెంబు గానీకుమీ
తలఁపు న్బంధనమీరణాబానకుఁ దంతే చిన్మాలకుం బోకుమీ
యొలయుం బాపికి నింక నోర్వఁదగుణే దేవా యశ్వి! నా సత్య మా
కలకంఠిన్ నినుఁ గూర్తు నేర్తు మరలం గాలించుఁ గామోగ్రతన్. 195

చ. అన విని వాస్యవారలు నిజాననపంచకియందు మందహా
సపుఁ బొడమట్టు భూమిసురపుత్రికిఁ దన్నుపమించు నెచ్చ నా
ర్చి నిజసఖున్ మనోభిమతసిద్ధికరున్ ఘనసారశీలుఁడన్
గని కడుదీనుఁడై పలికె గద్గదకాకలికంఠనాదుఁడై. 196

ఉ. కామునిబారిఁ దోలి నను గాచిన నీకృపక వోయి తక్కటా!
యేమనువాఁడ నిన్ను సఖ! యే మనువాఁడనె? విప్రమోగదుః
ఖామితతీవ్రవేదనల నందుమదేతదవస్థ యొక్కటం
దేమియొఱుంగ? విశ్వపతి యీశ్వరుఁ డాత్మవిమందు దక్కఁగన్. 197

సీ. కస్తూరికా యయ్యెఁ గలకంఠకంఠకూజా,కారమునూపాదకలకలంబు
సంతాపకర మయ్యెఁ జంద్రశాలాకరా,ఘ్రాణోలితాలవృంతానిలంబు
శ్రీమన్నమం బయ్యెఁ గృతగవ్యమాలికా,సుమణసుధాపూర్ణ(సుల కాంతి)
విభ్రాంతిపద మయ్యె వికసితపరిమళ,వామోదవాటికాహారకలన

గీ. ఏమిసేయుదు? నాకింక నిందువదన,నవపద్మాలోకనవ్యాప్తి లేమి
వామలోచనఁ గూర్చి నావంకఁ జేర్చి,యిట్టిబెట్ట మాన్పి కీర్తిఁ జేపట్టు సఖుడ! 198

వ. అనవుడు నట్లకాక మన కన్నిటికిన్ శివుఁ డున్నవాఁడు నీ
పని ఫలియించు నింకవెతఁబట్టకు భూసుర యంచు మిత్రుఁ డి
డ్డాని పరభావవేది పనుకూలముగా శుభసూచకంబులన్
గని మది నుబ్బుచుం జనియె గ్రక్కునఁ దత్పురివేశ్యవాటికిన్. 199

వ. ఇట్లు ముందటు. 200

మ. శతమన్యుప్రవరాననోపమవిరాజత్తోరణం బొగనా
కృతనానాసర్వవిశేషసంభృతము లక్ష్మీపుండరీకాక్షప
(ర్వతజాశంకరవాణ్య)రాశరథరూపవ్యాప్తచిత్రంబు పో
షితహారావళిముఖ్యకేళిభగముల్ జేకోసమాకర్ణముల్. 201
చ. కిలసనవప్రవిటము విస్ఫుటమంగళసంగతంబు ని
స్తులశశికాంతమన్యగు చ(మత్కృతిమత్కృతిధూర్తచేటికా)
తిలకము నైనవారసుదతీగృహ మొక్కఁడు గాంచె నాత్మలోఁ
బలఁ గడు విస్మయంబు గనుపట్ట మదాలసుచుట్ట మయ్యెడన్. 202

క. అమందెరంబు కనకల,తామందిర మగుట నిలిచి తద్దయు...
......దున కభిముఖుఁ, డై మెల్లన నడచఁ దొడఁగె నతఁ డిం పలరన్. 203
గీ. ఏమి సేయుచున్నవా రింటివారు, వచ్చితిమి మేము చుట్టాల మిచ్చటికిని
ననుచుఁ దొహసితాననుం డగుచుఁ జొచ్చె,నంత నాతఁడు తద్గృహాభ్యంతరంబు.
సీ. పగలు రాతిరి సేయుఁ బరగంగ రాతిరి, పగలుసేయఁగ గాడ్పుఁ బగిలి పట్టి
నిప్పుక లొడిఁగట్టి నెఱసందుగలిగిన, సావడి కొట్టంబు చంకఁ బెట్టి
మాన్నిరు దెగనీఁద మన్ను మిన్నును గూర్పు,(నుంచును గొలువ ఘూమంబు) నిలియఁ
గన్నుంపఁగా లోనిగనుపాప వెకలింప, బిట్టు శేషాహి వాకట్టు గట్టి
గీ, జాతఁ దైలంబు పుట్టింపఁ జేతిలోన
సకలజగములు నొక్కటఁ సవదరింపఁ
జాలి యేపార్చిన విటులకు జాలి యొసఁగు
కనకలతమాత మాయాప్రకారభూత. 205
చ. పరగఁగ నెల్లవారు విటభర్త్సిక యాఁచుఁ దలంప పీటిలోఁ
జిరముగ నెన్నికం గనిన చేడియ లంజియతల్లి యిట్లు మం
దిరమునుగూర్చి వచ్చినసుధీమణినందనమిత్రు గారవం
బరుమగ నాసనాదుల ముదమ్మెసఁగా నొనరించె పెండియున్. 206
క. పాటలగంధులుఁ దగఁ బరి,పాటిం బారిరచర్చ పై నెఱి నలఁదన్
జేటిక (తనచే నొసఁగిన,పీటిక) గొని యిచ్చి యలరి వినుమని పల్కెన్. 207
ఉ. మన్నన నామవంశలను మంజులవాణికిఁ జుట్టమై సచి
ట్టన్నమభట్టునందనుఁడ పల్లుఁడ వారయ నావి నాకు నీ
వెన్నఁడు మాగృహంబునకు నేటికి రావిదె నీకు వింతయే
పిన్నవు గాన కూరుముల పెంపుఁ దలంపవుగాక భూసురా! 208

క. వానకునో వడపునకో, పూనిక నీరాక వింతపొడమెన్ నాకై
నానెనె యిన్నాళ్లకు నీ,మానసమునఁ గొంతకూర్మి మలచిన యయ్యెన్. 209
చ. తరతర మెన్నిదైన మరఁదంట్లను సొమ్ములు పెట్టినోడి లో
భరతినో యింద రావు మాపపంపున గాసిసము గల్గియుండు నె
వ్వారిమది వేరరింపను భవజ్జనయిత్రికి నేల భీతి లోఁ
బొరయఁగ బెద్దవారికిఁ జాఁ బొం దొనరింపుము నీవు మాపటన్. 210
గీ. ఓడగట్టినమాలలనై యుండవలయు, మీకు మాకును నెనకైనమిత్రభావ
మింటికిన్ వచ్చుచుం బోవు చుంట మేలు,నీకు మే మెంతవారము నీతి దెలుప.
క. చేయం జేయఁగఁ బొం దగు, పాయం బాయఁగ నెడలు బాంధవ మెందున్
మీయన్నగారికైనఁడి, మాయందులఁ బొందు నిలుపుమా విప్రవరా! 212
క. నా విని మానసమున మో,దావేశము నివ్వటిల్ల ధ... ...మిత్రిం
డావెలఁదితోడ నిట్లను, హావిభ్రమవిలాససంపదణితులు చెలఁగన్. 213
క. ఇంటికి వచ్చినఁ జుట్టము, లింటికి రాకున్నఁ బరులె? యోచనసేయదలో
నంటినమచ్చిక గల్గినఁ, గంటం గనఁగొంటకేమి? (కమలద)ళాక్షీ! 214
చ. అది యటులుండనిమ్మ కమలానన! నీప్రియపుత్త్రి జవ్వనం
బొదవి విలాససంపదల నుజ్జ్వలయై విలసిల్లు రేఖ చూ
చెద నని వచ్చితిన్ బినవఁ జెప్పెద నొక్కరహస్య మిన్నియున్
(కొదువ కొఱఁత)లేక సమకూరెడు నీమదిఁ బక్వయైనఁడినన్. 215
క. శాతోదరి నీకూఁతుం, జూతము రప్పింపు మనఁడు సుదతి యఁటఁ బుత్త్రిన్
దోతెచ్చి యంకపీఠికఁ, జేతోమోదమున నిల్పి చెన్నలరారన్.) 21
సీ. (కలికి)బంగరుబొమ్మ కందర్పబాణంబు, మొలకమెఱుంగు నె న్నెలలచిగురు
పగడంపుఁదీగె సంపంగిక్రొన్నన చిన్ని,హరిణాంకురేఖ కప్పూరముపెరము
జాతిరత్నశలాక సాకారమధులక్ష్మి, (రతనాలజిగి తేట) అలనురాణి.
పెంచినచిల్క జీవాంచితాలేఖ్యంబు, కస్తూరిగిరఁబు కళలకరువు
గీ. ననఁగఁ గమనీయమహితమోహనవిలాస,భాసమానాంగి యగుకూఁతుఁ బట్టిచూపి
పలుకు బలుతియ్య మింపులు గులుకునట్లు,(వేశ్యముదివేశ్య)పరభావవేదితోడ.
గీ. నీకు నాతోడునను మ్మవనీసురేంద్ర!, మెచ్చు మిగ్రంగఁదలంచిన మృదునియాన
నిజము చెప్పుము మత్పుత్త్రి నీలవేణి,నను పూఁబోఁడి గలదె యిజ్జగమునందు.
ఉ. చక్కనివానిఁగా వయసుచాలినవానినిగా బ్రదాతగా
తక్కనివానిఁగా విటులదగ్గ మెఱుఁగినవానిఁగా సిరిం

పెక్కువానిఁగా సొగసుఁ బేరును బెంపును గల్గువానిఁగా
నొక్కనిఁ జూచుమీ యరసి యుగ్మలి కెన్నికఁ బొప్పఁగన్. 219

ఆ. ఎదిగి పసితనంబు (క్రిదిలిన సా)మైన, తగవు గాదు నిల్పఁ దలిరుఁబోండ్ల
నట్లుగాన దీని కనుకూలుఁడగు నొక్క,విటశిఖామణిని వెదకు మీవు. 220

శా. నేపాళేంద్రుఁడు మాళవేశ్వరుఁ డవంతిస్వామియున్ ముఖ్యగా
భూపాలోత్తము (లెందఱేని ధన మింపుం బెం)పు దీపింపఁ దా
రీపద్మాననకిచ్చి పొందు గొనుటో నేమేమొ యంచున్నవా
రా పృథ్వీపతు లిచ్చునీవి విడెనా కాకాంక్ష లేదింతయున్. 221

క. మనసుపు మాత్రంబె నెఱిం,గినవానికిఁ దగినవానికిని బొందుగ నీ
తనుజాతనుఁ జేసెద నే, నని నాయున్నతి తలంతు నన నేదేనా! 222

వ. అనవుడు నది యతనిచెలికానిమనోరథంబునకు ఫలకాలంబని యమ్మహీదేవుం
డావేశ్యమాతకు నిట్లనియె. 223

గీ. మంచిపని సేసితివి నీవు మహీపసుతుల,తోడి జట్టునఁ బొందక యోరి తోయజాక్షి!
మనము సంసారులము గాన మనకుఁ దగిన,వారితోడను బొందు భావ్యంబు చేయ.

మ. ఒకఁ డున్నాఁడు మదీయబాంధవుఁడు గణ్యుం డెల్లచోఁ బల్లవుల్
సకలానంగకళారహస్యవిదుఁ డీజాణండ యంచున్ దమున్
ప్రకటింపన్ భవదాత్మజాతకుఁ దగున్ భామా యతం డీను బ
న్నుకొనన్ సామర్థ్యము గల్గఁ జేరు సమకూర్చున్ నీకు నైశ్వర్యముల్. 225

చ. అనవుడు నింతి యిట్లనియె నట్టిదయేని ధరానిలింప! నీ
పనివరసజ్ఞతో సరసిజాననఁ గూర్పుము మాకు వచ్చు న
ర్తనములనెల్ల నిచ్చి యనుచితజ్ఞత నావుడు నియ్యకోలు సైఁ
జనియె నతండు సమ్మదము సంతసమొంద వయస్యుపాలికిన్. 226

క. చని తనపోయిన యంతయుఁ, వివరింపఁ బ్రమోదవార్ధి వీచులలోనన్
మునిఁగి మహాలసుఁ డాలిం,గనమున సఖు గారవించి కడు నగ్గించెన్. 227

సీ. పొసఁగ నీగతి మహాలసుచేతఁ గూర్మి సం,భాషితుం డయి పరభావవేది
తదనుమతంబునఁ దపనీయరత్నవ,స్త్రము లాదిగాఁ బదార్థము లసంఖ్య
ములు సానిజననికిఁ దలఁపు కోరికకంటె, నినుమడిగా నిచ్చి కనకరత్న
సంబంధమును బోలె సరసులు గొనియాడ, ఘటియించెఁ జెలికానిఁ గనకలతను

గీ. కుసుమవల్లరి నలకోటిఁ గూర్చు మలయపవనుకైవడి నంత నా బ్రాహ్మణుండు
మన్మథాద్వైతసుఖవార్ధిమజ్జనమునఁ, దోఁగి పరితాపమంతయుఁ దొలఁగఁ జేసె,

చ. ఉడుగని కామతంత్రిముల నూని మనోజ్ఞము పల్లవింపఁగాఁ
గడఁగి వశావశేభపతులైవసి యుత్తమనాళికాకృతిం
బుడికెడు రాజహంసపతిపోల్కి మదాలసఁ దన్మృగాక్షితో
గూడఁబడియుండె సంతతము నొందు తెఱంగుల నుజ్జగింపుచున్. 229

గీ. మాడ లన్నను మాడలు మణివిభూషణంబు లన్నను మణిభూషణంబు లెలమి
వలయువస్త్రములెల్లఁ గైవసము సేయు, సాలిత్యోక్కి సర్వాపహరణుఁ డిట్లు. 230

క. భజనచెడి దానిపొత్తున, భుజియించెను మధువ్రుఁ దాగెఁ బోల యంటె వెసన్
త్యజియించెఁ బగిలెనడవడి, కుజనుండై ధరణిసురుఁడు కత్యుత్కటబుద్ధిన్. 231

ఉ. పాటలభంగశోభితిమధుపానవశుం డయి చొక్కి నిక్కి లిం
బాటున మేడి భూసురుఁడు పాటలగంధికిఁ జిక్కి శాటికల్
హాటకముల్ మణుల్ గలపదార్థము లన్నియు నప్పగించె నే
(యేటికి మోహవార్ధి నశేమే) తరియింపఁగ నెట్టివారికిన్? 232

సీ. పతితునిఁ బొందు పాపము చుట్టు నని రోసి, పాణిబంధువులెల్లఁ బాసిచనిరి
యెట్టినిద్యలయందుఁ బట్టిమాటఁగ లేమి, యాతఁగనే దొరయును బడుకఁ దప్పె
మింతి(బందుగులెల్ల నితఁ డపాత్రుం డంచు),గైకొనరై రొక్కఁగవ్వకైన
సత్యంబుచాలనిచపలుండు వీఁ డంచు, నెచ్చంబు వెట్టంగ వెఱచె జనులు

గీ, వలపు గలిగియూ జనయితీవలన వెఱచి,కనకలత దక్కి మాటు మొగంబు వెట్టె
నీ తెఱంగునఁ జెడెఁ గాని (యింతపుణ్యకర్మపం)స్కార మతనికిఁ గలుగదయ్యె.

సీ. ముహు (ముచ్చిలించి తెచ్చినయర్థ మంతయు, నపహృతము వెచ్చమైనకతన
మనము నిల్పక పోయి మగువపొత్తునఁ దేన్నఁ,గని తన్ను జనులు గైకొననికతన
(తనకష్టసుఖములఁ గను)చుట్టె మెవ్వఁడు, మానుగ నెచ్చోట లేనికతన
నున్నతభోగంబు లస్నానఁ గగ్గి బిట్టొకసారె నవిమొల్లి నడుగుకతన

గీ, పాణిపదమైన యెలనాఁగఁ బాయుకతన
తొంటి తేజంబు నుఱవేసి (దుఃఖి యగుచుఁ)
బురములోపల వసియింప వెరవుమాలి
యరిగె నెందైన నాబ్రాహ్మణాధముండు. 234

క. ఈచందంబునఁ జని యా,నీచాత్మకుఁ డొక్కచోట నిలిచి మనములోఁ
జూచును విత్తార్జన మెట్లై చేయుటో యేమిభంగి నగునో యనుచున్. 235

చ. వసమరి విత్తహీనుఁడగువాఁడును బ్రాణములేనివాఁడు ధా
త్రి సములుగాఁగ నెన్నుదురు ధీనిధు లట్లగు గాన నాకు నె

క్కనముగ విత్తమేకరణిఁ గన్గొడిఁ బ్రాణమువోలె దాన నా
వనముగఁ జేయునొక్క ప్రియభామిని రూపమనోజకామినిన్. 236

గీ. కనక మార్గంతు నెన్నిమార్గముల నైనఁ, గనక మార్జించుకొని కొందుఁ గనకలతను
గనకలతఁ గూడ నీమాఱు గలిగెనేని, వేయు నేటికి త్రిజగతీవిభుఁడఁ గానె.

శా. అవింధ్యాచలపార్శ్వపట్టణము లత్యంతంబు నానాధన
శ్రీనాసంబుల నాఁగి విందుము జనశ్రేణుల్ ప్రశంసింప నే
నే వేగం జని తద్ధరాస్థలము పృథ్వీపాలకాగారముల్
ప్రాప్తిణ్యంబునఁ గన్నె పెట్టి సకలార్థవ్రాతముల్ దెచ్చెదన్. 238

క. కడియును గత్తియు నాచేఁ, బడి యుండినయేని పద్మభవునినైనన్
వడిఁ జొచ్చి కన్నమున వెస, నెడలింపనె మినుకకుఁడ వేదండంబున్. 239

క. అని కృతనిశ్చయుఁ డగుచున్, జనియెన్ గహనంబు త్రోవ సాహసవృత్తిన్
మనమునఁ గొంకక దక్షిణ,మునకై ధనకాంక్ష దన్ను ముసుకొని తివియన్. 240

చ. నెనరగురింతిలోఁ బెనసి నీడ మెఱుంగుచ నున్నవాఁడు గా
వ్రన నడవంగలేక తనువుం గలచెమ్మట్లు దూలఁ జిక్కి విం
ధ్యనగసమీపకాననమునందుఁ బథిశ్రమ మోర్వ డింపఁ ద
త్కనకలతావిబుండు నెదగాడ్పు రవిప్రభఁ గూడి వీవఁగన్. 241

క. వడవాఁకి డిప్పి గొని యా, చెడుపాఱుఁడు పెదవు లెండఁ జెదరి పదంబుల్
వడవడ వడఁకఁగ వింధ్యప్ర,నమతెరువునఁ బడియె నొక్కనగపతినీడన్. 242

శా. ఆవేళం ధరణీసురుం డొకఁడు విద్యాపాలుఁ డన్వాఁడు వి
ద్యావాణీవిభుఁ డొక్కభూమిపతిచేతన్ నిష్కముల్ రత్నముల్
దేవగ్రాహ్యములైన వస్త్రములు తృప్తిన్ దానరూపంబుగా
శేవం గైకొని వచ్చెఁ బాలుఁ దనపట్టిం గూడి యాత్రోవనన్. 243

గీ. దైవయత్నంబుచే ధరాదేవుఁ డతఁడుఁ
దానుఁ దనయుండు నడవాఁకి తాపమొంది
యామ్రదాలనువసియించునట్టిచెట్టు
నీడ కేతెంచె నొక్కింత నిలుమకొఱకు. 244

క. ఆచెట్టునీడ నప్పుడు, చూచె మహీదేవవరుఁడు శోషితయనున్
వాచావిహీనముఖు గో,గోచరజీవున్ విబోధకుంతితు నతనిన్. 245

వ. చూచి వీఁ డెవ్వఁడొక్కొ? అగమ్యంబగు నీమార్గంబున కేమినెపంబున వచ్చిన
వాఁడొ వీని కేమియైనదొక్కొ? తెలియుదముగాక యని చేరంజని యరసి

యతని వద(దాఁకినవాని)(గావివేకంబున నిశ్చయించి కృపాళుండై విద్యా
పాలుండు. 246

చ. తనకరదీప్తిలోనిహిమధామసుధావిమలంబులైన తి
య్యనిసలిలంబు లొయ్యనఁ బ్రియంబునఁ బాణిసరోరుహంబునన్
... ...ల గోముఖమండలి మున్నుగాఁగ నా
తనికి నతండు గొంత పరితాపభరం బెడలించె నంతనన్. 247

ఆ. ఇట్లు సేదదేఱి హీనస్వరంబున, నతని కనియె నమ్మదాలసాఖ్యుఁ
డనఘ! కొంత మానె నాటాటము..., ...నగలు వాపు. 248

చ. అన విని సంభ్రమంబున దయాకరమూర్తి మహీసురుండునుం
దనమది హెచ్చరింప మును దత్తనువుం దడవంగఁ గొన్ని ని
ల్చినసలిలంబులన్ రసనఁ జిల్కుచుఁ గుత్తుక డెక్కు (నంతనం
తన పరిచేసికొంచును యథాస్థితి నూనఁగఁ జేసెఁ బ్రాణముల్. 249

ఆ. అట్లు సేదదేఱి యల్లన చే గాలు, గదలనిచ్చి వదనకమల మెత్తి
కనులు విచ్చి చూచి గ్రక్కున లేచి కూర్చుండి మాటలాడుచుండ నంత. 250

సీ. తెలిసి యం(తట ధరిత్రీదేవకులనాథ,కుండు)విద్యాపాలుఁడంత వినతి
చేతఁ బ్రీతునిఁ జేసి చేదోయి మొగిడించి, వినయావనమ్రుఁడై యనియె నతని
ననఘాత్మ! నీకతంబున నిప్పటికిఁ (బ్రాణ,మున నుండ గంటి నీమూర్తి చూచి
సకలాంగకంబులు చల్లనయ్యెను నాకు, (నిజవృత్త మెఱిఁగింతు) నీవు వినుము

గీ. జాతివిప్రుండ వాదంబుచేత నోడి, సిగ్గుపడి శాస్త్రపాఠంబు సేయఁ గోరి
పోవుచున్నాఁడ నెటకైనఁ బోయి పోయి, అగ్గిదాఁకితి నిచ్చోట నైతి నిట్లు.

ఉ. నామదిఁ దోఁచుచున్నయది నాయన! నీవు దలంప సర్వవి
ద్యామయమూర్తి వంచు ధృతి దప్పక నీపదపద్మయుగ్మమున్
బ్రేమ భజించి శాస్త్రములు పెక్కునతోఁ జటియించి పోదనై
భూమిజనైకవంద్యగతిఁ బొల్చెద నిల్చెదఁ గీర్తిసంపదన్. 252

గీ. కాంపురము నాకుఁ గడుఁబెద్ద కంచియంత
యిల్లు శ్రీధాన్యకటకమై హెచ్చు మిఱుఁ
అరయఁ దలనెండ్రికలయాంద అచ్చికంబు
లేదు గ్రాసంబునందు నోవేదమూర్తి. 253

వ. అనిన విని యట్లుకాక నీవు మాకుం గుమారునిమాఱు నీ కేవ్విధంబున నుండవ
లయు నవ్విధంబున మాతోడం గలసి వర్తింపు మని ప్రహృష్టలోలుండై విద్యా

పొలుపడు నాకబాంధవుం డస్తశైలశిఖరం బరుగుటయు దడయక సంధ్యాదికృ
త్యంబు లవంధ్యప్రకారంబున నొనరించి యథోచితంబుగ దృణాస్తరణంబగు
ధరణీశయనంబునం బవ్వళించి నిద్రించుసమయంబున. 254

గీ. ఆకృతఘ్నుండు బ్రాహ్మణునందుఁ జాల,ధనము గలుగుట వీక్షించి తత్తఱించి
అది సమస్తంబు మ్రుచ్చిల నాత్మఁ దలఁచి,ప్రబలసంతమసార్ధరాత్రంబునందు.

మ. తనుఁ జాకుండఁగఁ బ్రోచినాఁ డనక వృద్ధబ్రాహ్మణుం డిన్నవాఁ
డని కొంకింతయు లేక తత్తనయునిన్ బ్రాణంబులం బిట్టు వా
పి నయం బింతయు లేక చేకి వెరజెం బెట్టైనతద్విత్తమున్
ధనకాంక్షాపరుఁడైన వానికి నిషేధంబేల చూపట్టెడిన్. 256

గీ. వెతకఁబోయినతీఁగ వేవేగఁ గాలఁ, జుట్టికొనినట్లు కోరినయట్టిసొమ్ము
మిట్లు దొరకిన సంతుష్టహృదయుఁ డగుచుఁ,గనకలత కిత్తు నని నిరాఘాటగతిని.

క. ఆవేళఁ గదలిచనఁగా, దైవగతిం జెరువు దప్పెఁ దనపురిత్రోవన్
బోవిడిచి కాశినగరికి, నై వచ్చె నతండు గొన్నియహములు వోవన్. 258

సీ. ఏవీడు విలసిల్లు శ్రీవిశ్వనాథజూ,టపినద్ధముగ్ధేందువిపులకాంతిఁ
జెన్నొందు నేపురం బన్నపూర్ణాఘన, స్తనభారకాశ్మీరసౌరభముల
వెలయు నేనగరంబు విబుధకల్లోలినీ,కల్లోలవాతూలికలకలిమి
నేపట్టణం బొప్పు హేలామయూఁడు డుంఠి,విఘ్నేశదానాంబువిభవలబ్ధిఁ

గీ. జెరిమఁ జూపట్టు నేపుటభేదనంబు, హృద్యకైవల్యలక్ష్మికి నిక్కయగుచు
నట్టియవిముక్తమునకు దినావసాన,సమయమునఁ జేరె వాఁ డదృష్టంబుకతన. 259

ఉ. ఆదురితాత్ముఁ డిట్లు మదనాంతకుపట్టణ మల్లఁ జొచ్చి బె
ల్లిదయు వానయుం దమము నెడ్తెఱఁ గూడి జనావరోధముం
బ్రోదిగఁ జేయఁగాఁ గడచి పోవ నపంబతి బ్రాలుమాలి స
ర్వోపదరమైనయొక్క ... ... చొచ్చి శ్రిమాతులాత్ముఁడై. 260

క. నిద్దురకుఁ గన్ను మోడ్చుచు, నుద్దవిడిం జెక్కియున్న యుగ్రోరగము
ద్యద్గహనజ్వాలావళి, నద్దినకోటలకు వతని నాప్తునిఁ జేసెన్. 261

మ. వచనాహారవిషాగ్నిదగ్ధుఁ డయి తాపం బందుచున్నట్టిభూ
దివిజుం జేరి హరుండు విశ్వవిభుఁ డాదిస్వామికన్యాధవుం
డవధానంబున దక్షిణశ్రవణ మొయ్యన్ దారకబ్రహ్మవి
ద్యావిశేషప్రతిభోపదిష్టముగఁ జేయం బూనుకాలంబునన్. 262

మ. అరుణాక్షుల్ (గురుకుక్షులు న్వికటదం)ష్ట్రాభీలవక్త్రాంతరుల్
శితదాభల్ కరవాలహస్తులు ఖరచ్ఛాయోర్ధ్వకేశచ్ఛటుల్
భరితాహంకృతు లంతకానుచరు లాపాపాత్ముఁ బాఱు న్మహో
ద్ధురవేగంబునఁ బట్టి తేరఁ జని రెంతో వంతము ల్పల్కుచున్. 263

గీ. ఒకనిఁ బట్టఁగఁ బఱుగు రిట్లొత్తిపోయి, యమ్మహాలను కడ నున్నయంతకాలు
దేరఁ గొనిచూచి వచ్చిన తెఱువు పట్టి, రంతకునికింకరులు భయభ్రాంతు లగుచు.

చ. తమపని కాకపోవుటకతంబున నప్పుడు విక్లబాస్యులై
యముఁ గని తద్భటుల్ వడిఁ బ్రయత్నవిఘాతముఁ దెల్పి చెప్పఁగన్
శమనుఁడు కాలుఁడుం గినిసి సైరిభరాజము నెక్కి బ్రాహ్మణా
ధముఁ గొని తేరఁగా నరిగె దట్టపుఁగింకరసేన గొల్వఁగన్. 265

మ. అతి(కాత్ముండుమహానుభా)వుఁడు త్రిలోకారాధ్యుఁ డిక్లేల తా
నలఘుస్వాత్మ ననుగ్రహించు నిది దా నాశ్చర్య మూహింప విం
తలు పుట్టెన్ మతి తత్ప్రవర్తనకున్ దాఁ గూర్చునే యుగ్రుఁ డ
ట్టుల దీనం జెను నెల్లధర్మములు చోటుం దప్పి త్యక్తంబులై. 266

క. అని సందేహింపుచుఁ దాఁ, జని కాశికలోనఁ గాంచె శమనుం డసమా
క్షునిసరిగద్దియఁ గూర్చుం,డినభూసురపుత్త్రి నతులనిర్మలగాత్రిన్. 267

గీ. చూచి (మానుగ వీనులఁ)జూచుతోడవు
వేల్పునకు మ్రొక్కి యొకవంక వినయనమ్ర
దేహుఁడై నిల్చె నమ్మహాదేవు నాజ్ఞ
శిరముపైఁ జేర్చి తలవంచి తరణిసుతుఁడు. '68

గీ. ఒదిగి యత్యంతదీనుఁడై యడఁగి మడఁగి, సిగ్గుపడియున్నజము నిరీక్షించి మున్నె
యతనిరాకకుఁ గారణం బాత్మఁ గాంచి, యమ్మహాదేవుఁ డీక్రియ ననియె నగుచు.

ఉ. వచ్చితి వేఁ? దండధర! వచ్చియు మాసినముత్తెమట్లు మో
మిచ్చి యొకింతయుం బలుక వేమి? మనంబున శంకఁ దక్కి వా
కుచ్చుము నావుడున్ హరునకున్ వెస నంజలి యాచరించుచున్
వెచ్చన యూర్చి యిట్లనియె వెల్లదనంబున నాకృతాంతుఁడున్. 270

ఉ. ఏమని విన్నవింతుఁ బరమేశ్వర! విశ్వజనాంతరాత్మవై
భ్రామకవృత్తి జంతువులఁ బట్టి వినోదముపోలెఁ ద్రిప్పుచున్
భూమ గుణాపరిభావమునఁ బొల్చినమేటివి నీవు మన్మన
స్తామరసంబు వందురవిధంబును గాన విదేమిచిత్రమో. 271

మ. విధురేఖావిలసత్కపర్ద! విను మీవిప్రుండు దుష్టాత్ముఁడై
విధికిం బాసి నిషేధమున్ జరిపి వేవే లుగ్రపాపంబులన్
బుధులెల్లన్ హసియింపఁ జేసి పిదపన్ బొందెన్ భవద్రూప మీ
యధికారం బిఁక నాకు నేమిటికి ధర్మాధర్మముల్ లేనిచోన్. 272

సీ. మొదల బ్రాహ్మణకర్మములపట్టు వదలించి, జారుఁడై కులటలఁ జంకఁ బెట్టి
తల్లిదండ్రులమాట తలమీఱి వర్తించి, కైదువ ధరియించి జూదమాడి
చోరుఁడై శంకరుసొమ్ములు దొంగిలి, హత్తి వారాంగనపొత్తు వొడఁగి
గంజాయి భక్షించి కలు త్రావి నంజుఁడు, నమలి కృతఘ్నుఁడై నట్టడవిని
గీ. శాంతు వేదాంతవిద్యావిచారనిపుణు, నిరపరాధు మహీసురవరుని నతని
పుత్త్రికొఱకై జంపి తుది నిన్నుఁ బోలినాఁడు, వీఁడు నేనేమియనువాఁడ విశ్వనాథ!

ఉ. కూరలు గూర్లఁగాఁ గుడిచి కోరిక లీరిక లెత్తనీక కాం
తారములోఁ దపంబు లతిదారుణభంగి నొనర్చువారికిన్
జేర వశంబుగాని నినుఁ జేరి శుభాకృతిఁ దాల్చియున్నవాఁ
డేరికి నంటరానిఖలుఁ డితఁడు చోద్యము ప్రోపు శంకరా!. 274

క. ఇఁక నేల ధర్మసంగతి, యిఁక నేల? పరోపకారహేలావిభవం
బిఁక నేల విధినిషేధము, లిఁక నేల వివేక మాత్మ నెఱుఁగుతలంపుల్. 275

క. వలసినలాగులు గుర్విన్మరి, బలహీనుల వెఱవు లేక పరిమార్చి తుదిన్
జలనంబు లేనినిన్నున్, గలయుట పనిగాదె తలఁపఁగా దేహులకున్. 276

ఉ. తొల్లియు శ్వేతుఁ గాచితివి తుచ్ఛుఁడు వీఁడని చూడ కాత్మ శో
భిల్లుదయారసంబు గల ప్రేమ దగం గని బ్రహ్మఘాతుకున్
గల్లరి ...నిన్నుఁ బొల్చుకొని కల్మషమారఁగఁ జేసి తద్గిజా
వల్లభ! యొల్ల నివిష్టముపర్తనమైన నిజాధికారమున్. 277

ఉ. నావిని మోముపైఁ జిఱుతనవ్వు దలిర్పఁ గృతాంతుఁ బల్కె న
ద్దేవుఁ డభంగురామృతవిధేయములౌ పలుకుల్ చెలంగఁగా
నీ విఁక భానుపుత్త్ర! మది నిల్పకు మీతమకంబు నీమహీ
దేవుఁడు నేన తా నగుట తెల్లముగా వివరించి చెప్పెదన్. 278

శా. లోకుల్ గాదనుచుండఁగా నవనిలో లోలాత్ములన్ విప్రులన్
బాకానాథగవాదులన్ గెడపనీ పట్టింపు ... ...
... ... పుత్త్ర! మానవుఁడు మల్లీలానివాసార్హమౌ
నీకాశీనగరంబునం దెగినచో హెచ్చున్ ననుం బోలుచున్. 279

సీ. పౌరుషంబు కొంతపడుట మేననెకాని, కలుగదు వానివంగడమునందు
పెద్దచందంబెల్ల నెక్కిరింతనెకాని, తగులదు వానివర్తనమునందు
రెండునాలుకలౌట పెండారమునఁగాని, హత్తదు వానివాక్యములయందు
... ... దుప్పుడొంకెనెకాని, పరగదు వానిప్రాభవమునందు
గీ. భంగపోవుట తలపూవుపైనె కాని, నాటుకొన దింత వానిమానసమునందు
నెవ్వఁడేఁ గాశికాపుర కేఁగుదెంచి,పొందె దిగఁద్రోయు భాగ్యంబుఁ బొందఁజేసెని.

గీ. ... కీర్తితుఁడు పుణ్యుం డటన్న,పాపకర్ముండు సుకృతంబుపాలఁ బోవు
కాశి కేఁగినఁ బాపంబు గడవ దన్న,పుణ్యమూర్తియు దురితంబుపొంతఁ బోవు.
గీ. తేఁటిమా కన్నంటఁ బువ్వు తదీయరూప, మొందుగతి సిద్ధరసమున నూని యినుము
కాంచనం బైనకైవడిఁ గాశి నీల్గి, పాపకర్ముండు దనుఁ బోలు భానుతనయ. 282
క. ఈపుణ్యక్షేత్రంబున, నేపుణ్యుఁడు జడశె వాయనిడి మల్లింగ
స్థాపనము చేయు నాతఁడు, ప్రాపించును బొందివారఁబట్టక ముక్తిన్. 283
మ. కడు నగ్రాహ్యములైన యొందుమతములన్ ఖండించి యీకాశి నే
ర్పడరన్ నన్నుఁ బ్రతిష్ఠసేయుభువుఁడున్ బ్రాణంబులం బాయ కే
జడలంగట్టు శశాంకపోతము శిరస్స్వర్వాహినీపోతమున్
మెడలం జుట్టు భుజంగహారముఁ బ్రభానిర్ధూతనీహారమున్. 284
గీ. ఇనజ! కైవల్యలక్ష్మికి మనికి యగుచు, వెలయు నిందుల మన్మూర్తి నిలిపి సుకృ
వృత్రవధసంభవంబైన విషమకలుష,భరముఁ దిగఁద్రోచె దేవతాభర్త మున్ను.
క. వరపుణ్యజలజదివసే,శ్వరమగు నిట నన్ను నిలిపి చంద్రుఁడు మును త
ద్గురుకాంతాసంగమభవ,దురితం బెడలించి కీర్తిఁ దొడికెఁ గృతాంతా!. 286
గీ. ఒనర లింగప్రతిష్ఠ చేనొండె మేను, విడిచిపెట్టుటచేనొండెఁ దొడుకవచ్చు
నిమ్మహాక్షేత్రమున ముక్తి యెట్టిపాప,కర్మునకునైన నిక్కంబు కడమ లేదు. 287

ఉ. కావున సర్వకల్మషవికారనిబర్హణమైనయిప్పురిన్
జీవము నుజ్జగించిన విశిష్టుఁడు గావున దుష్టుఁడయ్యు భూ
దేవుఁ డితండు నేవ యయి తేజముఁ గాంచెను కాక తక్కినన్
దావకదండఘాతములు దప్పునె వీనికి భానునందనా?. 288

ఉ. నీవు మదాజ్ఞ మాఱిపయి నిల్పి యథాస్థితి నుండు మంచు న
ద్దైవతసార్వభౌముఁడు ముదంబునఁ గాలుని వీడుకొల్పి భూ

దేవునిఁ గాచి విశ్వము నుతింప నిరంతరభక్తరక్షణ
కీర్తి వెలయంగ నుండె సురసిద్ధవరాసురపూజితాంఘ్రియై. 289

సీ. కావున శ్రీకాశికామహాత్మ్యముఁ గొని, యూడ నెంతటివాని కలవియగునె?
నీవు నాకాశవాణీవాక్యమున విశ్వపతి నవిముక్తేశు భక్తవరదు
సేవింపు నీకోర్కి సిద్ధించుఁ దడ యిక, యంచు దీవించి పొమ్మనిన నృపతి
కౌండిన్యమునిపాదకమలంబులకు (సెల), నాఁగయుఁ దాను వినమ్రుఁ డగుచుఁ

గీ. కాంచనస్యందనం బెక్కి కతిపయాను
చరులు దనుఁ గొల్వ వేడ్క నక్షణమ గదలి
సరవిఁ బొడకట్టు ననుకూలశకునములకుఁ
గరము హర్షించి విశ్వేశుపురికి నరిగె. 290

సీ. ... నరడంబుఁ జేర్ప నొక్కపురంబునందు నుండఁగఁజేసి యాక్షణంబ
శరభాగ్యవతి పరిభావతి ప్రేమఁ దనమేని, నీడకైవడి వెంటఁ గూడి నడువఁ
గైవల్యలక్ష్మికిఁ గంఠహారంబైన, విశ్వేశునగరంబు వెసఁ బ్రశస్త
మగు సన్ముహూర్తంబునందుఁ బ్రవేశించి, జహ్నుకన్యకలోన జలకమాడి

గీ. యర్హకృత్యంబు లొనరించి యతులహేమ, దానముల భూనిలింపులఁ దనిపి పూత
చిత్తుఁడై ధరణీకాంతుఁ డుత్తముండు, గుడికి గమనించె నతిభక్తి గొనలుసాఁగ.

శా. (స్వర్గంగాలహరీసమేత)హరమహాశ్చంచన్మహశ్చంద్రికా
వర్గాలంకృతదిగ్వధూవదన దీవ్యత్కోండపీఠీమహా
దుర్గాధీశ్వరగోపభూవరకృపాధూర్లబ్ధసామ్రాజ్య స
త్పాత్రగ్రాధీనమవస్క భూభరణహ ... ... గ్రిజీ. 293

క. ఆశ్చర్యధుర్యధైర్య! వి,పశ్చిజ్జనకమలతరుణభాస్కరమూర్తి!
నిశ్చలమానస! సత్యహ,రిశ్చంద్రనరేంద్ర! మతినరేంద్రపవర్యా! 293

పంచచామరము. కలాకలాప! కృష్ణమాంబికాకుమార! ధరతా
శలాచలాధినాథతుల్య! సత్ప్రితాపనిర్జితా
నలా! బలాహకప్రధానసవ్యరూపచాతురీ
నలా! హాలాయుధేందుసన్మృణాళధిగ్యశోనిధీ!. 294

గద్యము.

ఇది శ్రీమదేలేశ్వరగురువరేణ్యచరణారవిందషట్చరణసకలకళాభరణ
రామనార్యపుత్త్ర సుకవిజనమిత్ర కుమారభారవి(త్ర?)
బిరుదాభిరామ రామలింగయనామధేయ ప్రణీతంబైన
శ్రీమదుద్భటారాధ్యచరిత్రం బనుమహా
ప్రబంధంబునందు ద్వితీయా
శ్వాసము.

[redacted]

శ్రీ

ఉద్భటారాధ్యచరిత్రము.

తృతీయాశ్వాసము.

క. శ్రీస్తనపాళీశరధిప, దాస్తోకప్రదరదళితహరిహయారిపురా
ఘస్తుతిపఠనధురీణను, ధీస్తుత్యా! యన్నమంత్రిదేచామాత్యా! 1

వ. విన్నవింపుము. 2

గీ. ఇట్లు కృతకృత్యుఁడై యమ్మహీశ్వరుండు, వృషభకేతనరుద్ధదృగ్వీధి యగుచుఁ
బ్రబలు విశ్వేశ్వరునిమందిరంబు డాసి, యతులపులకాభిరాముఁడై యతివతోడ. 3

శా. స్నిగ్ధాష్టాపదకుంభదీప్తి రవి నాశ్లేషింప శుభ్రాంబుద
సన్నిద్ధావళ్యముఁ గేలిఁ బెట్టు శిఖరప్రాంశుచ్ఛటాశోభలన్
దుగ్ధాంభోనిధి దీటుకొల్పఁగ సుధాంధోనాథకోదండస
మ్యగ్ధామశ్రీయతోరణద్యుతులు నేత్రానందముం జూపఁగన్. 4

సీ. ఉత్తాలతరపతాకోజ్జృంభణంబుల, జలజాప్తహరులమేనులు కఁజేయ
రత్నగవాక్షనిర్యత్ననిర్యన్నవాగరుధూపము(లును) సుత్కారముఁ బెనుప
నిర్దయాస్ఫాలితోన్నిద్రభేరీభూరి, భాంకారములు మిన్ను బధిరితముగ
సేవాసమాగతసిద్ధసీమంతినీ, తనుగోచి మెఱుఁగులు తళుకులాడ

గీ. సకలశాస్త్రక్రమంబులు చర్చసేయు, నాగమజ్ఞులకలకలం బనువు మిగుల
యోగవిద్యావిలాసప్రయోగపరతఁ, దగుపరివ్రాట్టు లుచితవర్తనలు సూప. 5

శా. ఆకుంబచ్చల ముచ్చిలించుమణికుడ్యస్ఫూర్తి దూర్వావళీ
శ్రీకిం జాలి కురంగశాబకమనఃప్రీతిం బ్రసాదింపఁగాఁ
బ్రాకట్యోచితసంచరత్కరిముఖప్రత్యగ్రదానాంబుధా
రాకల్లోలితగంధముల్ దశదిశాప్రాతంబు వాసింపఁగాన్. 6

మ. అతఁ డబ్జాక్షుఁ డతండు దా పతి సురాధ్యక్షుం డతం డంతకుం
డతఁ డంభోనిధిభర్త యాతఁ డతఁ డాయక్షేశ్వరుం డంబికా
శ్రితవామాంగ! మహేశ! విశ్వపతి! వీరిం జూడు మీ విప్పుడిం
దతిచిత్రేశప్రసాద టంచు పనిపెంటన్ నంది భాషింపఁగాన్. 7

ఉ. ఎక్కడఁ జూచినం బ్రమథు లెక్కడఁ జూచిన యోగిమండలం
బెక్కడఁ జూచినన్ ఖచరు లెక్కడఁ జూచిన సిద్ధయౌవతం
బెక్కడఁ జూచినన్ సుకృతు లెక్కడఁ జూచిన మూర్తితోడఁ దెం
పెక్కినవేదము ల్గలిగి యొల్లసమృద్ధులఁ దేజరిల్లుచున్. 6

క. దీపించు విశ్వపతిసభఁ, భూపాలుఁడు చేరి చొచ్చి పొలఁతియుఁ దానుం
జూపులు విలసిల్లఁగఁ దద్గోపతిగమనునకు మ్రొక్కి గురుతరభక్తిన్. 9

వ. లేచి పులకితతనుఫలకులై యలికతలంబున నంజలిపుటంబు ఘటియించి
యిట్లనియె. 10

గీ. జయ మహాకాళ! విశ్వేశ! జయ మఘారి!
జయ మురాంతకసాయక! జయ మహేశ!
జయ విరూపాక్ష! ధూర్జటీ! జయ గణేశ!
జయ చతుర్వ్యూహ! జయ చంద్రశకలజూట!. 11

క. అలికాక్షుఁ బార్వతీధవుఁ, గలికాలవికారదూరు గణవరు మల్లీ
కలికాపక్ష్మ ధనేశ్వరు, చెలికానిని నిన్నుఁ గొల్తు శివ! ఫణివలయా! 12

గీ. నీకు మ్రొక్కు లొనర్చెద నీలకంఠ! కంఠభాగకరీశ్వరదుంతిజనక!
జనకముఖయోగిజనగేయ! సరళచాప! చాపజాంతక! హర! యీశ! పంచవదన!

సీ. కామాహితుఁడ వయ్యుఁ గరుణతో నెట్లు భక్తులపాలిటికిఁ గామదుండ వైతి
వుగ్రలక్షణరేఖ నొందఁజాలియు సర్వమంగళాన్వితమూర్తి మనితి వెట్లు
భవరోగవైద్యవిభ్రమముఁ దాల్చియు నెట్లు మానవితలయేటిఁ బూనినాఁడ
వరసిచూడఁగ దిగంబరుఁడ వయ్యును నిరంతరవిభూతిస్ఫూర్తిఁ దనరి తెట్లు

గీ. తొడరి యింతంత యనరానివాఁడవు నయ్యుఁ
గుదురుకొంటివి యేరీతిఁ గొమ్మచంట
నిట్టి నీసొంపు వర్ణింప నెవ్వఁ డోపు?
హరిణలాంఛనజూట! పశ్యల్లలాట! 14

చ. అని శివుఁ బ్రస్తుతించి వసుధాధిపచంద్రుఁడు సద్గురూపది
ష్టనియమపద్ధతిం దవిలి చామయుఁ దా నుచితస్థలంబు గై
కొని బుధపూజనాదుల నకుత్సితభక్తి నొనర్చి చేసె నం
దనఫలసిద్ధికై తపము తత్పరతన్ జగదద్భుతస్థితిన్. 15

రుద్భాసితశంభుమూర్తిని మనఃపద్మస్థితుం జేసి భూ
శాభర్త జితేంద్రియత్వమును సౌమ్యస్ఫూర్తియుం బూని లో
వ్రాతముదర్పముఁ సడలఁజేయన్ జాలి చేయుం దపం
క్రత్ప్రౌఢరు మానులుం జనులు నద్భూతాద్భుతుల్గా మదిన్. 16
నాళ్లు హవిష్యంబు గుడుచుఁ గొన్ని
ఫలములు తినుఁ గొన్నినాళ్లు తాప్ర
ములు గాఁపు లాకకొన్నినాళ్లు గోరిలు
దెవ్వియు మఱి యంతనుండి నృపుఁడు. 17
యేకప్రియ వర్తించును, సతియును వర్తించు నట్ల సన్మార్గమునన్
నట్ల మెలఁగవలదా, పతిదేవత లైనపుణ్యభామల కెల్లన్. 18
మ మగునింట నిర్గమించిననీరు, ధరణిపరాగంబుఁ బరిహరించుఁ
శంబున మందభావంబు గలిగిన,గంధవాహము శైత్యగతుల వీచుఁ
ప్రచయవేళఁ బొడవులయ్యును గరాం,బురుహంబునకు నందుఁ దరులు వేగ
స్వవైరంబు లడఁచి సత్త్వంబులు, వాత్సల్య మమరఁ బాగ్యములఁ దిరుగు
నం బగు గుణమెల్ల నపనయించి, మేని కింపైనగతిఁ బర్వ భానురశ్మి
మునీశ్వరుఁడవు నృపాలాగ్రిగణ్యుఁ, డగులనిష్ఠఁ దపోలక్ష్మి నందుకొనుడు.
ను మేను నిట్టు లుపవాసములుండిన ధైర్య మింతయున్
సారెకున్ బొడమువిఘ్నములం గని యింద్రియంబులన్
దు నెమ్మనంబు సముకూరినవిష్ఠఁ గురంగిపాణిపై
భక్తి గ్గి తప మొప్పఁగఁ జేయునృపాలపాళికిన్. 20
తదినములలోపలఁ, జిరకాలతపఃఫలంబు క్షితిపతి గాంచెన్
రుణాసంపన్నుల, కరుదారఁగ నందరానియట్టిది గలదే?. 21
వేసవినాఁడు మార్తాండుఁ గనుఁగొంచు,నుండునగ్నులచుట్టు మెండుకొనఁగ
నకాలంబు చలన మింతయు లేక, పద్మాసనస్థుఁడై బయట నిలుచు
గంబైన శీతుగందపవు గంత,దఘ్ననీరంబులఁ దవిలి యాకలు(?)
డు శీఘ్రిమునఁ బ్రిత్యేకంబు గామిని, శంకింపఁ డాత్మ నిస్తంద్రుఁ డగుట
భోగంబుఁ దలపోసి పొరయఁ డింత,చాపలము మానిచరదృష్టసాగణియుంద
మఁ దక్కినతుచ్ఛంపునడక యాదఁ, డీశ్వరాసక్తుఁడగు ప్రమథేశ్వరుండు.
తుకలిమి ధరణీ,నవుఁ డుగ్రితపంబు సేయఁ దత్తేజముచే
ప్తి గుంటువడియెన్,బవనంబులవీఁక సడలెఁ బ్రిఘచెడె నగ్నుల్. 23

ఉ. [illegible] ఘోరతపంబు సల్పఁగా
[illegible] విశ్వంభరుండు కానికా
[illegible] దక్షిదకాదె చూడఁగా
[illegible] భుజంగమహారుఁడు కొల్పువారికిన్. 24

సీ. [illegible] రాజు, తలవాఁకకును నావసాలుప్రు నిలువ
[illegible] గ్రమ్మిన చేతికై జింక, మార్యాదకీ ఫాలంతిఁ [illegible]
[illegible] ఫాలాక్షంబు దమకపడఁగఁ
[illegible] సగిబ్బ కదలఁ [illegible]

గీ. [illegible] వాఁడు కాడె
[illegible]
[illegible] కనుపట్టె భూతభర్త
[illegible] మహీపాలవారిలు. 25

క. [illegible] తోడన్
[illegible] తిథులఁ [illegible] లయన్. 26

ఉ. లోపలఁ దోఁచుచున్న యతిలోకుఁడు విశ్వంభరుండు ముందఱన్
రూపముఁ దాల్చి నిల్చిన సరోరుహ [illegible] చంద్రుఁడ
[illegible] సముద్ధితాంగుఁడై
[illegible] వనాంతకుఁ బ్రస్తుతి సేయు నిట్టియన్. 27

దండకము. శ్రీమన్మహాదేవ! దేవప్రియంతీప [illegible] చంచత్ టా
[illegible] బృందారక [illegible] రత్న [illegible] మరీచిచ్ఛ
టాలోపకీర్ణ [illegible] ద్వయా! అద్వయంబైన నీయొప్పు [illegible] విత
ర్కించి [illegible] ప్రజ్ఞాన [illegible] విజ్ఞానసిద్ధిం
బరిసిద్ధాత్ములై యుండఁగా లేక [illegible] దుర్వ్యవే
కుల్ ఖిలాచారసంచారులై చేర లేరెన్నఁడున్ నిన్ను నన్నిదగ్ధి [illegible]
పాతిగా! నాగకేయూర! [illegible] నానా
దిగంత [illegible] లసారాల
[illegible] జగద్భీతితోఁ
గూడఁ గొంకూడి వేకిన్నదయుంబోలెఁ గేల న్వడిం బట్టి [illegible] చిత్తంబు [illegible]
[illegible] గ్రమ్మి భక్షించి లోకంబు రక్షించి [illegible]
[illegible] నిన్ను [illegible] ధరంబా [illegible]

తద్ధీశాలికిన్ శూలపాణీ! గణాధ్యక్షా! దక్షుండు మాత్సర్యదీక్షాత్ముఁడై క్రోధవివీక్షావహిష్ఠైకమాత్రవధూతాంతకు న్నిన్నుఁ గన్గొని రప్పింప కుప్పొంగి దర్పించి ; కించుందనం బొందుచున్ మందభాగ్యోదయత్వంబునన్ బన్ని జన్నంబు సేయంగ నంగీకృతోద్యోగియై యున్న మిన్నంటఁ గందర్ప దుర్వారదర్పోగ్రసర్వస్వసంహారవిద్యాసముద్యుక్తనేత్రంబుతోఁ జిత్రచిత్రోన్నతిం బొల్చి పెల్చన్ జగత్కంపవిశ్రేణియై తూలునుద్యజ్జటాశ్రేణితో నేణభృత్ఖండమల్లీపరిసూనోల్లలత్ఖండభాగంబుతో భోగపట్టాంచలోదంచదుద్దండమాణిక్యరేఖామయూఖావళీకీర్ణనిర్నిద్రచక్షుశ్శ్రవోహారపుంజంబులోఁ గంజగర్భాండగర్భప్రభేదక్రియాభీమభూమాడ్రిక్సామజోద్దామసుండాభచండోజ్జ్వలన్మండలాగ్రాదిదీప్తాయుధస్తోమసమ్మోహితారాతిదుర్వ్యూహబాహాసహస్రంబుతో దుస్సహంబై మహోత్సాహమై సాహసాధిష్ఠితంబైన శ్రీవీరభద్రాకృతిం దాల్చి సన్మానముం గన్గొని న్నెంతవాఁడైన నింతంతనంజాలునే కాలకంఠా! నృకంఠీరవోద్రేకవిద్రావణామర్త్యవిద్విట్ఛిరఃపద్మపూజావిరాజత్పదాంభోజ! యంభోజసంభూతమూర్ధంబు భిక్షాటనప్రక్రియాపాత్రగా గోత్రభృత్త్వత్కరకంకాళముం దాళ్వమై యొప్పం జేమట్టుగా దిట్ట యాశీవిషాధీశుఁ డంఘ్రిస్థలిన్ గండపెండేరరాజంబుగాఁ దేజముల్ గ్రమ్మ శార్దూలపుంధోలు పైఁ జాలఁ గాఁ గ్రాల ఫాలాగ్నివారంబు తోరంపుఁగవన్ మహాహేమముఖ్యంబుగా విశ్వచక్షుర్ద్వయాపాదియా శ్మశానంబు ధామంబుగాఁ జేసి యెవ్వారికిం దేరిచూడంగరానట్టిదట్టంపురూపంబుఁ బ్రాపించియున్ ముక్తదుస్సంగుఁడై భక్తియుక్తాంగుఁడై గొల్చుధీశాలికిన్ సౌమ్యవిస్ఫూర్తవర్తింతు వార్తార్తహారీ! పురారీ! విరూపాక్ష! వక్షోజచక్రంబులన్ జారునేత్రాసితాబ్జంబులన్ వక్త్రపద్మంబునం గుంతలోత్తాలశైవాలజాలంబులన్ బాహువల్లిమృణాళంబులన్ బంధురోష్ఠాచ్ఛబంధూకపుష్పచ్ఛటన్ మందహాసామృతస్యందడిండీరసారంబునన్ నిమ్ననాభీశుభావర్తగర్తంబునన్ రోమలోచ్చైర్వలిచ్ఛేదవీచీసముల్లాససౌభాగ్యయోగంబునన్ నిత్యలక్ష్మీనివాసోన్నతం బస్ఫురత్త్రైకతాభ్యున్నతిం బాదకూర్మస్థితిన్ బేర్మి మత్తిల్లు నీహార శైలాత్మజాతాసరోజాకరంబున్ మహాకేళిహంసంబవై లో రిరంసాగతుల్ గ్రాలఁ గ్రీడించుపోడిమం బ్రసూనేషుకోట్యర్బుదామందసౌందర్యధుర్యున్ నినుం గొల్చుపుణ్యుల్ విపశ్చిద్వరేణ్యుల్ గదా చూడఁ బ్రాఁడాంచలన్వ్యాప్తనీహారధామా! సుధాధామ! రామాకుచాభ్యంతరం బెట్లు నీ కున్కిపట్టయ్యెనే నీకుఁ గట్టు న్మదేభేంద్రచర్మంబె? శర్మప్రదా! నిర్మలాత్మా! భవా

నీమహత్త్వంబు నిర్ణీతముం జేయ గీర్వాణధుఁడుం జాలునే? నేత్రనిర్జితశైలకార్ము
కా! భక్తకల్పా! సుధావిస్ఫూర్జల్పా! అద్వయం బచింత్యం బనింద్యం బభేద్యం
బసాధ్యం బబాధ్యం బనూనం బహీనం బనంతంబునై యొప్పు మహత్పుణ్యపాకం
బునం జేసి యాలోకసాధ్యంబుగాఁ దోఁచె వాచంయమిధ్యేయమూర్తీ!
కృపాధారకీర్తీ! నమస్తే నమస్తే నమస్తే. 28

చ. అని నమఁ బ్రస్తుతించు మనుజాధిపు మెచ్చి యుమాకళత్రుఁ డి
ట్లనియె ధరాధినాథ వినుమా యనుమానము మాని నీవు కో
రినవర మెద్దియైన వివరించి రయంబున నిత్తు సత్తుగా
నను నలరించు భక్తులు గనం దగరే తమచింతితార్థముల్. 29

మ. అనినం బ్రాంజలియై నృపాలుఁడు దయాయత్త స్మహాదేవుఁ బ
ల్కె నుమానాథ! గిరీశ! చంద్రధర! నాకున్ సద్వరం బిచ్చితే
ని నిరాఘాటతరప్రతాపుని హిమానీశుభ్రకీర్తిప్రియుం
జనతారక్షణదక్షు నిమ్ము తనయున్ సత్యాకరున్ శ్రీకరున్. 30

క. అనియనుడు శివుఁడు నీమనమునఁ గలకోరిక ఫలించు భూవర! కో నీ
వనితకు నిమ్మని కల్పక జనితంబగు ఫల మొకండు జనపతి కొసఁగెన్. 31

చ. ఒసఁగినఁ దత్ఫలంబు ముదితోత్సవ హస్త దాపలిమొప్ప సంది వె
క్కసముగు భక్తి మ్రొక్కఁ గలకంఠునకున్ సతితోడ నంత న
య్యసమవిలోచనుండును సురాసుర యక్షసమన్వితంబుగా
వినవిన నక్షిపద్ధతికి విందగు చందము మానె నయ్యెడన్. 32

మ. హరపత్త్రంబగు కల్పవృక్షఫల మార్యస్నిత్య! విశ్వంభరే
శ్వరుకాంతామణి ప్రాణవల్లభునిజాజ్ఞాసంగతిన్ నేమ మొ
ప్ప రుచిన్ లోఁగొనియెన్ సదాశివు మనఃపద్మంబునం జేర్చి శ్రీ
కరమై యొప్పు దినంబునన్ దనయుకాంక్షాయుక్తి మత్తిల్లుచున్. 33

వ. ఇట్లు సఫలమనోరథుండై యమ్మహారథుఁడు నిజనగరోన్ముఖుండై
యొక్కనాఁడు. 34

సీ. భక్తవత్సల! విశ్వభర్త! శంకర! నాదుకోర్కి యీడేర్పుమీ కొంకులేక
అన్నపూర్ణాదేవి! యంబ! సైకతనితంబిని! నన్ను రక్షించుమీ ప్రియమున
డుంఠివిఘ్నేశ! యుత్కంఠ నున్మఖవృత్తి నొందుమీ ననుఁ బ్రోచునోరిమ గలిగి
యఖిలలోకనమస్య! యాకాశగంగ! నిర్మలమూర్తి! యొసఁగుమీ మహిమ నాకు

గీ. రమ్యమతులార! యోపరివారిజముఖులార!, యొరిమసంకల్పసిద్ధి చేయుండు మిమ్ముఁ
గొలిచి యిన్నాళ్లు చల్లఁగా నిలిచినాఁడ, నరుగుచున్నాఁడ మీయాజ్ఞ నాత్మపురికి.
గీ. అనుచు నాబాలగోపాల మవనిభర్త, యరుగు కాశికలో నున్న యుండుటకిని
పెద్దపిన్నతరంబునఁ జేరుగఁ బిచ్చి, చెప్పి గమనించెఁ దానేలు సీమఁ గడచి. 36
సీ. నలినాక్షితోఁ గాంచనస్యందనం బెక్కి, పెంపెక్కి భూజాభభేదనుండు
వారణాశ్వహయవరభటాత్మకమైన, బలము పార్శ్వంబుల బలసి కొలువఁ
గౌండిన్యమునిలోకమండలాధిపునకుఁ, దనదువృత్తాంతంబుఁ దగినయట్లు
తేటతెల్లఁగఁ జెప్పి దీవించి యమ్మహా,మహుఁడు సౌమ్మన సంభ్రమమునఁ గదలి
గీ. చని మనోహరరత్నకాంచనవిచిత్ర,బహుపతాకాభిరామంబుఁ బటువినోద
పూరితము నైన తనపురంబునకు వచ్చి, మరల వహియించె గవ్వారి గురుభుజమున.
ఉ. సాగరసప్తకీవృతరసా సరసీరుహలోచనం గృపా
సాగరుఁ డాసుధాంశుకులచంద్రుఁడు క్రమ్మఱ నేలుచుండె నా
శాగజదంతకాంతముల సారెకు నాత్మవిశుద్ధకీర్తి నా
నాగతులన్ విలాసవశనాట్యము చూపుచునుండ నంతటన్. 38
క. గిరిజావల్లభకరుణా,పరిణామసమగ్ర యగుచుఁ బతిదేవత భూ
వరురాణి గర్భవైభవ,పరిశీలిత యయ్యె సకలబంధులు నలరన్. 39
మ. పలుకంబారెఁ గపోలపాళికలు పైపైఁ దోఁచె జాడ్యంబు చ
న్నులఁ బొంకంబు ఘటిల్లె సోగలగుకన్నుల్ వెల్లగాఁ జొచ్చె ను
గ్గులు విచ్చెన్ వళిభంగముల్ సరులపైఁ గోర్కుల్ తమిం బాసె వె
గ్గలమై చిట్టము [illegible] 40
మ. కలగాంచుం దమకత్రిశూలధరుఁడై కన్పట్టుబాలుండు పొ
త్తుల నున్నాఁడని యాలకించు బయలం దోతెంచు గంధర్వగీ
తులు కైలాసవసుంధరాస్థలమునందున్ గొల్వు గూర్చుండఁగాఁ
దలఁచుం బాలిక చంద్రశేఖరకళాదర్పస్ఫురద్గర్భయై. 41
మ. సరి నంభోనిధివేష్టితాఖిలధరాచక్రాభిరక్షావిధా
చరణుం బుత్త్రికుఁ గానఁగాఁ గలసరోజాతాస్యకుం దోఁచు ని
ర్భరతన్ జిత్తమునందు శత్రువనితాఫాలస్థలీకుంకుమో
త్కరముద్రాహరణప్రవీణఖరఖడ్గప్రాప్తిపైఁ గోరికల్. 42
చ. పలుచనిసొమ్ములున్ వెలుకఁబారుముఖాబ్జముఁ గ్రమ్మనూర్పులున్
దొలకుల నిండుకుక్షియును దుమ్మెనబోదలతోడితమ్మిమొ

స్త్రుల నగునీలచూచుకయుగంబునఁ బోల్చుపయోధరంబు ల
త్యలసకటాక్షముం గలిగి యంగన చూపలరించు భర్తకున్. 43

సీ. అమృతాంశుకలవనాయతవసంతాగమం, బరివీరజయగర్వహరణముద్ర
నిఖిలబంధుసరోజనీరజాప్తమరీచి, శాంభవతేజఃప్రచారవీధి
అహిరాజభారనిగ్రహముక్తికారణం, బాశాధిపతినిజాశావృతంబు
ప్రియసఖీవీక్షణోచ్చ్రయనసంపల్లక్ష్మి, వల్లభేప్సితలతాపల్లవంబు

గీ, ననఁగఁ జూపట్టి పొదలె నొయ్యన దినంబు
దినమునను వృద్ధిఁ బొందుచు గొనబు మిగిలి
సాధుసంస్కారసంపత్తిసంస్కృతంబు
వనితగర్భంబు సౌభాగ్యవర్ధకంబు. 44

ఉ. ఐను శుభగ్రహంబు లరుణాంశుని గూడుక యుచ్చగంబులై
పొర్ది వహింప సొంపుగలపుణ్యదినంబున రాజురాణి శా
తోదరి గాంచెఁ బుత్త్రి నతుల్యజ్వలద్దీధితిమిత్రు విశ్వర
క్షాదితిజారిమూర్తి ప్రభుశక్తిసమాశ్రితభానుకైవడిన్. 45

వ. అంత. 46

సీ. వినుతపావనజలంబున మజ్జనము చేసి, కమనీయశుద్ధవస్త్రములు గట్టి
మౌహూర్తికులచేత మార్తాండముఖశుభగ్రహములయనవద్యగతులు దెలిసి
తరతమభావంబుఁ బరికించి పుడమివేల్పులకు సువర్ణంబు భూరి పెట్టి
పంజరంబుల నున్నపక్షుల బందీల,హస్తుల విడిపించి యర్హభంగి

గీ, వినుతదానంబు లొనరించి యనుఁగుఁజెలుల, యట్ల సట్టింటఁ బగవారి నాదరించి
నగరదైవతముల నర్చనాసమృద్ధిఁ, దనిపె సుతజన్మదినమున ధరణివిభుఁడు. 47

ఉ. సంచితపుణ్యశాలి నృపచంద్రకళాభరణుండు దా విశే
షించియు శేషహారునకుఁ జిత్రమణీకృతతోరణంబులున్
గాంచనదీపశాలికలు గ్రామములున్ బహువస్త్రపేటికల్
చంచలనేత్రలన్ దనయుజన్మదినంబున నిచ్చె వేడుకన్ 48

సీ. ఘుమఘుమమనుచు సంకురితమౌ నూతన,మణి వహించువిదూరమహివిసమునఁ
జిలుతపాత్రియముతోడి శీతాంశుపునిసొంపు,దలుకొత్తునపరదిక్తటి తెఱఁగునఁ
గొదమరాయంచ సమ్మదమున విహరింప,చెలువంబుఁ దలపోయ శైలనికరణి
నవకమై తలుకొత్తునకుట్మలంబుచే, పటులమోహనకల్పవల్లిపగిది

గీ. భానురోంకారమును గూడి ప్రజ్వరిల్లు, విపులపంచాక్షరీమంత్రవిద్యరీతి
భర్గకళ పూని దీపించుబాలుఁ బొడిమి, సూర్మిఁ దనరారె నృపరాణి కువలయాక్షి.

చ. జగతి నరిష్టముల్ దలఁగఁ జాలి భుజాభుజగాధినాథుపై
నిగుడుచుఁ గల్గుపుణ్యగుణనిర్మలమూర్తి కరిష్ట మింతయుఁ
దగులునె పాయుఁగా కనువిధంబున వీడె నరిష్టసంగమం
బగణితభాగ్యలక్షణవిహారికి భూపతిముద్దుపట్టికిన్. 50

మ. పురుడుం బుణ్యముఁ దీర్చి శంకరపదాంభోజాతభృంగంబు భూ
వరచూడామణి వల్లకీపతి నభోవాణీవశస్వాంతుఁడై
సురధాత్రీసురులం భజించి పిదపన్ సూనున్ బ్రభాభాను వే
దరవం బొప్పఁగ ముంజభోజుఁ డని యంతం బెట్టెఁ బే రున్నతిన్. 51

శా. గీర్వాణాహతమర్దలధ్వనులు గల్గెన్ సర్వదిగ్వీథి గం
ధర్వీగానము తానమానములతోఁ దాస్థితిం దోఁచె స
ప్తార్వాన్వోత్తమ నిర్మలంబగుచుఁ గాయం జొచ్చెఁ బాథోధియం
తద్వైశ్వానరతాపమున్ వదలెఁ దన్నామోక్తికాలంబునన్. 52

సీ. ఆపాదమస్తకం బంగసంధులవెంట, దుసికిల నూనియ దోఁగ నంటి
ప్రత్యగ్రబింబికాపత్రిచుంబితముగాఁ, బలుచగా నెమ్మేన నలుగువెట్టి
గాజుఁగొప్పెరలలోఁ గమ్మనీరున నూరు, తలముల పైఁ జేర్చి జలకమార్చి
శివరక్ష యంచు మచ్చిక జలంబులు గొన్ని, చుళుకమాత్ర మొగంబుచుట్టుఁ ద్రిప్పి

గీ. యొయ్యనొయ్యనఁ దడియొత్తి యుగ్గుచూపి
తిరుగఁ దలయంటి చనుబాలఁ దేవిఁ గొలిపి
నేత్రముల నంజనము నించి నిద్రవోవ,
బాడుఁ బొత్తుల సవరించి బాలు ధాత్రి. 53

శా. నీలస్తంభవిజృంభితోజ్జ్వలహిమానీశుభ్రసౌధంబులో
నాళోలంబగుతొట్టియుంచమున నొయ్యం జేర్చి జోకొట్టి యు
య్యాలో జొంపల యంచు నూఁపుదురు శుద్ధాంతాబ్జపత్రాక్షు లా
బాలుం బాలశశాంకశేఖరకృపాసారీణు గారామునన్. 54

చ. తగిఁ విభుండు గద్దె నవి ధారుణి హర్షమునొందెఁ గల్వపూ
మొగడలవింధువంగడము ముందటికిన్ మొనసాఁగె దేనికిన్
బెగడుపితృప్రాణభావమునఁ బేర్చుట మానెఁ గృపావిలాసవ
న్నిగమహాప్రభావగుణనిశ్చితుఁడై నృపసూతి యొప్పటన్. 55

ఉ. ఉగ్గననిట్టువల్కు విమలోష్ఠపుటంబులు విచ్చి సారెకుం
బుగ్గననవ్వు రెప్పకవ పొందఁగఁజేయుక చూచు దిక్కులన్
దగ్గఱి జోలవాడెడుపడంతులపాటలు నాలకించు న
మ్యగ్గుణశాలి యైన మనుజాగ్రణిపుత్త్రుఁడు బాల్యసంపదన్. 56

మ. జడలై తూలెడుపుట్టువెండ్రుకలు రక్షానాళికాబంధముల్
మెడ శార్దూలనఖంబు ముద్రికలచే మేలొప్పుహస్తాంగుళుల్
కడుఁ జూపట్టినమద్దికాయలును గల్గల్లుమంచుఁ బాపంబులన్
నడుతం బల్కెడుగజ్జెలుం గలిగి కన్పట్టున్ గుమారుం డిలన్. 57

సీ. అలికపట్టికమీఁద నవలముక్తాఫలశ్రీకరంబగు రావిరేక మెఱయఁ
బాలబుగ్గలకాంతి మేలంబులాడుచు, మద్దికాయలతళుక్కు ముద్దుగురియ
మణిబంధములయందు మట్టసంబగుచేతఁ, గనుపట్టుహస్తకంకణము లమర
నిగ్గులుఁగని కటిసీమ నడ్డిగలు గ్రుచ్చినగట్టియగు కాంచి జిగిదొలంక

గీ. తొక్కుఁబల్కుల నమృతంబు పిక్కటిల్ల, మరిపమంతయు లావణ్యగరిమ గాఁగ
నడ్గులకు మగ్గులొత్తంగ నల్లనడుచుఁ, బడుచువకంబు మీఱినపాపఁ డనసు.

సీ. ఇంతవైభవ మెట్టి హిమశైలవందనా, ప్రమథనాథులు గన్నకొమరుసామి
కిమ్మహాసౌభాగ్య మెద్ది పులోమజా, హరిహయు లన్నజయంతమూర్తి
కీపాటిసిరి యెద్ది యిందిరామధుకైటభారులు గన్నప్రద్యుమ్ననకును
నీలాగుగారవం బెద్ది కౌసల్యావ, శరథేశ్వరులు గన్నఖగవిరోధి

గీ. కిట్టిగోమున నుల్కపట్టైట్టు దేవ
కితఁడును వనుదేవుఁడును గన్న కేలిమనుజ
విగ్రహుండగు త్రైలోక్యవిభునకనఁగఁ
బెరుఁగుఁబుత్త్రుండు జనమనఃప్రియ మెలర్ప. 59

గీ. అరఁటిపండన నడుగెత్తు ననఘమూర్తి, చెఱకుఁగోలకుఁ జేసాఁచుఁ జిన్నితండ్రి
యనుచు శుద్ధాంతకామినీజనులు చెలఁగి, నడపు దిద్దంగ నడుచు భూనాథసుతుఁడు.

గీ. నడుచుధర్మంబు పుడమిపై నడుపవేని, తొలుకుఁబలుకువిరోధులబలము లొలుకఁ
ద్రోది సేరకకొమ్మన దాటిపొమ్ము, నని విద్ధెల్లఁ బ్రమథేశ్వరుని నుతుండు. 61

గీ. జలధరమునకు సురధనుర్విలసనంబు, కుంభిరాజంబునకు మదోజ్జృంభణంబు
చంద్రునకు శారదారంభసౌష్ఠవంబుఁ, బోలె జవ్వన మారాజపుత్త్రుఁ బొదివె.

సీ. మాంసలాంసద్వయీమహిమ ముక్కంటిసం, దెనమూఁపురమునకు ననుఁ గనంగ

దిగ్భిత్తులం డాఁకఁ దిగ్ఘహస్తంబులు, భూమిజనుస్తంభములో యనంగ
శాస్త్రదృష్టికిఁ గృతార్థచారులోచనములు, సిరికిఁ బద్మపుటోపమలో యనఁగ
సాలమానమున నుత్తాలోర్ధ్వలంబైన, యూరుపౌరుషములుపోరి వనఁగ

గీ. క్షత్త్రధర్మంబు దాన సాక్షాత్కరించి, యుజ్జ్వలాకారసంపద నొందె ననఁగ
సర్వజనతావిలోచనపర్వ మయ్యె, రాకుమారుండు యౌవనారంభవేళ. 63

సీ. లబ్ధవర్ణశ్రీవిలోలంకారరేఖయై, భాసిల్లు నాడినభాషణంబు
హరిణలాంఛనజూటచరణాంబుజములకు, రోలంబపాకమై ప్రాలు మనసు
హరిదంతకరిదంతపరిఘాతరములకు, బలువెండితోడవులై వెలయుఁ గీర్తి
దర్పితాహితరాజదావానలమునకు, ఘనవర్షధారయౌ ఖడ్గధార

గీ. పరిచరత్సూచకలోచనోత్పలములకును, విమలచంద్రాతపంబగు వితరణంబు
గంధమిాఱుచు నారాజగంధకరటి, భాగ్యసౌభాగ్యవైభవోద్భాసి యగుట. ౬౪

చ. చదువక వేదశాస్త్రములు సమ్మద మొప్పఁగఁ జెప్పె సాముసం
గదియఁగ హెచ్చి వచ్చె నసికార్ముకచర్మముఖాస్త్రకౌశలం
బొసఁగె నొకప్పుడున్ దడవకుండినఁ గానకళావిలాసముం
గొదువ యొకింత లేక ఫణికుండలుపంపున రాజసూతికిన్. ౬౫

సీ. పట్టెపల్కులనైన నింతశంకరకథా, సౌరభం బుండిన సమ్మతించు
నేచందమునకైనఁ గాచి చక్కనఁజేయు, శితికంఠుధర్మంబు కుతిలపడినఁ
బసుబిడ్డనికినైనఁ బట్టి తత్త్వముఁ దెల్పు, హరుఁడె దైవంబని తెరవు ద్రొక్కు
శివభక్తుఁడు కోరి యీరాని యడిగినఁ, ద్రోయ కిచ్చును ద్రవ్యరాశి యనుగను

గీ. వారినిధిఁ దోఁచు బుద్బుదప్రాయమగ్లు, త్రిజగములు భర్గతేజోబ్ధిఁ దేల నెఱుఁగు?
గర్భశైవుండు కలికోపగర్వహరణ, భూరిసత్కీర్తి శ్రీమంజభోజమూర్తి. ౬౬

శా. మత్తారాతినృపాలకంధరలు దుర్లింపం బుట్టె క్రొన్నెత్తురున్
హాత్తున్ జిప్పిలుచెమ్మఁగ్రమ్ము నసిధారాధ్వంబులే మెట్టి యు
ద్వృత్తిన్ వచ్చెను జిక్కువారక సమిద్వీథిం జయశ్రీతదా
యత్తత్వంబు వహించి చిత్రఘటనావ్యాపారపారీణయై. 67

సీ. తడవిండ్లవగ మాని తడవిండ్లవగ పూని, మందోదయుండయ్యె మగధభర్త
పదమంచు నడవంగఁ బదమంచు లవియంగ, గుసుకభ్యసించు నాకురువిభుండు
అలముతెత్తుటడించి యలయులొప్పఁగఁబొంచి, వనవాటికటు సేఁగె వత్సరాజు
కలను నేయుచలంబు కలనులేక బలంబు, నెతిఁదప్పి దిటవప్పె నిషధనాథుఁ

గీ, ఓహహా! ఫాలాక్షశూలధారాగ్రజాత, సుఖమహోఖడ్గవల్లరీసఖభుజాహి
సార్వభౌముండు ధైర్యసుపర్వకాద్రి, రాజకంఠీరవుఁడు ముంజభోజు కలిమి. 68

శా. మెట్టం జెన్నఁడు సుగ్రధాటి రణకుంభిస్వాగ్రభాగంబులన్
బట్టం జెన్నఁడుఁ గేలఁ జాపలతటిత్ప్రక్రూరబాణంబుతో
ముట్టం జెన్నఁడు మండలాగ్రము జయాంభోరాశి భూభర్త దా
వెట్టిం గొట్టము చేయుచుండుదుత నిర్వీర్యాత్ములై శాత్రవుల్. 69

గీ. స్ఫటికశిలయందుఁ గలయంగఁ బ్రతిఫలించు
దాసనపుఁబూవుకెంజాయతఱుకువోలెఁ
దండిగుణసారవిస్ఫూర్తి తనయునందు
వాఁడునాఁటికిఁ బర్వికొనంగ వచ్చు. 70

చ. భసితముఁ బాముపేరుసులుఁ బచ్చికరీశ్వరవృత్తి వేఁడిబ
ల్విసముఁ గరోటిపాత్రికయు వృద్ధశరంబగు నుక్షరాజమున్
నొసలివిలోచనంబు విడనూకి శుభోజ్జ్వలలక్షణంబులన్
బస నటియించుశంకరునిభాతి మనోహరమూర్తి పొల్పగున్. 71

సీ. పరమపావనమునఃపంకేరుహమునకు, హంసగాథ పరిమళవ్యాప్తి గాఁగఁ
గమనీయసత్కీర్తికల్పవల్లికి సస్యవిభుఁడు పెన్గూఁకటి పేరుగాఁగ
మానితనిజభుజామందారశాఖకు, దానోదకము పూపుఁజేనె గాఁగఁ
బ్రణుతనానానూత్నగుణరత్నముల కీశ, భక్తపణ్ణములు నిక్కపట్టు గాఁగ
గీ. మండలాగ్రినలమునకు మత్తవైరి, గేహినీబాష్పధారలాజ్యాహుతులుగ
వసుమతీశ్వరకోటీరవజ్రకళిక, రాజనందనుఁ డొప్పు హేరాశమునను. 72

శా. ఆరాజన్యకులావతంసము భుజాయత్తాసికాలాహిచేఁ
గ్రూరారాతులప్రాణవాయు భరముల్ గ్రోలించుచో నెత్తుట
న్నారీలోచనపద్మపత్త్రములలోనం బల్విషం బిట్టిచి
తారంభం బతఁడందెకాక మతి యెందైనం (గనం) బోలునే. 73

గీ. జలజవదనలు మీనలోచనలు చక్రవాకపక్షోరుహాలు సైకతవసుమతీశ
కన్యకాసింధువులు వేరుకు గడలుకొనఁగఁ, బెట్టెపట్టిరి లక్షణశ్రేష్ఠు నతని 74

చ. వినయమునన్ వివేకమున విక్రమసంపద సాధులక్షణం
బునఁ గొద యింతలేక ఫణిభూషణు సత్కృప గల్గి విశ్వభూ

జనమతిపాత్రుఁ డింపలర సాగరకాంచికి నాథుఁ జేసెఁ ద
జ్జనపుఁడు శైలదంతికిటిసర్పవిభుల్ ప్రమదంబు నొందఁగాన్ 75

క. ప్రాయమునఁ గొంచెమయినన్, న్యాయము భుజశక్తి నరవరార్యుఁడు మిగులన్
గాయు దవానలకీలా, ప్రాయప్రబలప్రతాపబహుళాతపముల్. 76

గీ. ముదితయువటభూజమునందున మూలబలము
పదిలముగ నూడ లో వ్యాప్తిఁ గదియుకీర్తి
జనవరనృపుఁ బాసి తత్పుత్త్రిఁ దరుణుఁ బొడవె
మూకప్రాపయి యానందంబ ముట్టి కొలువ. 77

క. తల్లిగల ప్రజలకైవడి, బల్లిదుఁడగు నతని బాహుబలమున ధరలో
నెల్లజనులు మోదించిరి, చల్లనగు రామరాజ్యసౌఖ్యముఁ గనుచున్. 78

క. నరవరుఁ డేల "శతాయుః పురుష" యనెడు వేదవాక్యమునఁ బ్రజ బ్రతుకున్
ధరఁ గోఁ ద్రవేయఁ బండున్, దొరఁగున్ వర్షంబు సావితో నెయ్యేపలన్. 79

క. హ్రాత్పృథమేచక యరణ్యాను, దత్పార్థివశ్రేష్ఠయష్టి ధవళయశశ్శ్రీ
సూత్పాదించున్ బ్రియిక్రి,పూత్పలగంధిస్మృతంబు నొగిరె నమ్రకియున్. 80

క. వారుఁడు జగంబుల నుండఁగ, వారునందు జగంబు లుండ నాత్మ నెఱిఁగి భా
సురవిజ్ఞానాంబుధి భూ,పురందరుఁడో యనఁగ మూంజభోజుఁడు వెలయున్. 81

క. నుతనుగుణశాలి గాగుతన, సుతునగు ధరిత్రి నిలిపి సొబగొందుచు స్వా
ద్గతిఁ గనుఁగొని ప్రియమేశ్వరుఁ, డతివయుఁ దాఁ గాశికకును నరిగెదునెడలన్.

క. భవసంభవసౌఖ్యంబుల, చవు లొల్లక కుబుస మూడ్చు పర్వము పోలెన్
దవు లూడిచి ప్రియతేజుఁడు, సవినయుఁడాయుఁ బల్కె స్వచ్ఛందముతోడన్. 83

చ. చదివితి నాల్గువేదములు శాస్త్రము లాఱుఁ దదన్యవిద్యలన్
సదభిమతోక్తదక్షిణల జన్నములన్నియు నాచరించితిన్
దుది నిను గూర్చి బంధుజనతో యజనూర్మ్యాలిఁ గంటిఁ బుత్త్రిఁగాఁ
గొదువ యొకింత లేక కనుఁగొంటి నిహంబునఁ గల్గుసౌఖ్యముల్. 84

గీ. చాలఁ దనిసితి నిందుల సౌఖ్యలబ్ధి
గరిమతోఁ గాలు శేలాడుకాలమునను
విశ్వపతి నీశుఁ గాశికాప్రభు భజించి
యిల్లమునమున్న యుండు కాంతి యుండవలయు. 85

గీ. శైశవంబునఁ జదువును జవ్వనమున
భోగనక్తియు వార్ధకమున మునీంద్ర

[illegible] [illegible] నిశ్చలయోగ
[illegible] [illegible] [illegible]లమునదక. 86

సీ. [illegible] [illegible] [illegible] భజించి సమస్తపాపని
[illegible] [illegible] బుట్టువుం డిగం
[illegible] [illegible] [illegible] నిక్కము మామకాజ్ఞ నీ
[illegible] లో[illegible] [illegible] సంపదా!. 87

క. [illegible] [illegible], [illegible]కారమున. గరిమ పాపము వచ్చున్
[illegible] [illegible], [illegible] [illegible]త్రయములు వలికెరి [illegible]! 88

క. [illegible] [illegible]మె, [illegible]ములఁ జేయబుద్ధి విడువక పాపై
[illegible] [illegible], మా [illegible] తత్ప్రసక్తి యార్యస్తుత్యా!. 89

మ. [illegible] [illegible] బ్రిబలసేనాహోపసేనాని న
[illegible] [illegible] [illegible]గాం[illegible]యు స
[illegible] [illegible] సంపాజామపస్వ్యం దయా
[illegible] [illegible] [illegible] తత్త్వ[illegible]సిద్ధికిన్. 90

గీ. [illegible] [illegible] [illegible]ంచి, [illegible] [illegible] దుర్గంబు లోఁ జుచుకరణిఁ
[illegible] [illegible] [illegible]. ధర్మవర్తనమునఁ గాంచు ధనము లనఘ! 91

గీ. [illegible] [illegible] [illegible], [illegible] [illegible] వేల్పు లగ్గి
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] గార్యసంభావ్యబుద్ధి. 92

వ. [illegible] [illegible] [illegible]ంబులఁ దనకుమారునికి నీతివిద్యాపరికారం
[illegible] [illegible] [illegible] [illegible]ంచునకని నుచితవచనంబుల నూఱడం
[illegible] ధర్మపత్నితో [illegible] [illegible] [illegible]యత్నంబునం జరిగెను నంత. 93

ఉ. [illegible] [illegible] [illegible] జన్మదినమ్మునన్
[illegible] [illegible] [illegible] దానము [illegible] మహీప్రజన్
[illegible] [illegible] [illegible] దేవశిఖామణి [illegible]మండలం
[illegible] [illegible] [illegible] [illegible] భజింపఁగాన్ 94

ఉ. [illegible] [illegible] [illegible] ముంజభోజభూ
[illegible] [illegible] మేరగ మర్త్యములోక మేలుచున్
[illegible] [illegible] [illegible] జేయుచు నుండి-రొక్కనాఁ
[illegible] [illegible] [illegible] [illegible] నికిరియన్. 95

క. ఈకాంతలు నీతనయులు, నీకాంతునరాను లెల్ల నెన్నఁడు ధ్రువముల్
గాకుండు టెఱిఁగి బుధులకుఁ, గాకోదరరాజహారుఁ గని మనవలదే?. 96
క. చదివియు వివేక మెఱుఁగక, మదమునఁ బరకథలు చదువ మఱచినమూఢుఁ
గుదియింపవె యనుకింకర,పదభిదురకఠోరఘోరపాతములు తుదిన్. 97
క. శ్రీకంధరపదజలజా,లోకనవిముఖాత్ము లైనలోకులమొగ మా
లోకించినపాపిష్ఠుల కా,లోకింపఁగవలదె లోకలోచనమూర్తిన్. 98
క. అరితో పుమన్నయని నా,మనమున నల్లార్యా మమత మానదు సుతదా
రనికాయంబులమీఁదట, మునుకొని మున్నెట్టికర్మములు నేసితినో. 99
క. ఈవిషయానుభవంబులు, పోవిడు మని తెలిపి చెప్పి పురహరుఁ గొలువన్
ద్రోవ కనుపించుపుణ్యాని, కేవుంగాఁ జాతునొక్క ధీమార్గమునన్ 100
క. సద్గురునాథకటాక్ష స,ముద్గతకారుణ్యలాభమునఁ గాక తగన్
హృద్గోచర యెట్లగు దివి,షద్గంగాధరుపదాంబుజద్వయి నాకున్. 101
క. అహికంకణుపాదాంభో,రుహములు గనువాఁడ సద్గురువిక్ష్యపకతనన్
సహియింపఁగ నోపనిదు,స్సహసంసృతి యిదియు నొక్కసౌఖ్యముకొఱకే! 102
గీ. అరసి యెంతటి వారికి నలవి గాని,నీలలోహితపదమహానిధిఁ గనంగఁ
దత్త్వవిదుఁడైన దేశికోత్తమునిదయమగు కటాక్షాంచలంబు దివ్యాంజనంబు.
గీ. చేవ సంసారభవదుఃఖశీతిజమునకు,నావ కలుషాంబునిధితారణంబునకును
త్రోవ దుర్లభతరముక్తిదుర్గమునకు, శ్రీమదారాధ్యపాదరాజీవసేవ. 104
ఉ. కాయము శారదాంబుదనికాయమువోలెఁ దలంప నభ్రమం
బాయువు భిన్నకుంభగతమైనజలంబుగతిన్ వసించు నీ
ప్రాయము సత్తనాఁ దగదు పంచమ(?)వాసరభోగ్య మింక నా
కాయజవైరిఁ జేరుటయె కర్జము నాకు గురూక్తిపద్ధతిన్. 105
క. ముక్కంటిమూర్తి యిదియని, నిక్కంబుగఁ దెలిపి చూపనేర్చుగురుఁడు నా
కెక్కడఁ గలిగెడి దైవమ!, అక్కట నాప్రార్థనంబు నాలింపఁగదే! 106
గీ. అనువిచారంబుతోడ నన్యములు నెవ్వి,యును సమీక్షింప నొల్లక మనసులోనఁ
దగినదేశికు నరయునర్థగణినాథుఁ, డొక్కరే యిట్టు కలగాంచె నక్కజముగ.
గీ. అక్షమాలావిభూషితుం డమలజటుఁడు
సాంద్రభసితాంగరాగుండు శైవుఁ డొకఁడు
తెలుపుఁ జూపంగ నరిగి భూవరుఁడు నడిచె
ఖండపరశునినగరంబు వెండికొండ. 108

వ. ఇట్లఖిలజగన్మండనంబగు నక్కొండల యొని నధిరోహణంబు చేసి తదీయాంబాలగు బహువిశేషంబులకుఁ బ్రతోషంబుఁ బొందింపుచుఁ గొంచి చని యాగ్రోచితపవి
త్రాకారంబున నందికేశ్వరానుగ్రహంబు వడసి జ్యోతిర్మయంబగు చేతోజవము
దివ్యభవనంబున సొచ్చి సప్తకక్ష్యాంతరంబులు గడచి యగ్రిభాగంబున. 109

క. ఖరకరహిమకరవైశ్వా,నరదీప్తుల ధిక్కరించి నానాదిశలన్
బోరిఁబోరిఁ బొదివెడియొకభీ,కరతేజము గాంచి ధరణికాంతుం డంతన్. 110

గీ. అధికతరసంభ్రమంబున నంగకములఁ, బులకజాలంబు చెమటయు నెలకొనంగఁ
బొగడ దగ్గఱలోఁగి యబ్బూమిపతుఁడు, చిత్రరూపంబువోలె నిశ్చేష్టుఁ డయ్యెఁ

గీ. అట్లు నిశ్చలగతిఁ దిరము నెట్టుకేల, కు నరనాథుఁ డచలభక్తిఁ నతుఁడు గాఁగ
నమ్మహోదారతేజంబు నక్షిమార్గ, మునకుఁ గోచరముగఁ జేసి యనుపదంబ.

సీ. చంద్రజ్యోత్స్నాలలితశిఖా స్తనమంతలముఁ బోలు, వెలిగుబ్బమూపురం బలమువాని
మెండిగుబ్బరిచక్కి నండి యు నఖిలంబుఁ, దాఁగయై యున్న చందంబువానిఁ
జెనుబాముతెడ్డిగంబున మించిన యాచ లావణ్యశక్తి తెవోలె నమరువాని
ధవళితచర్మానములసితుఁడై చంద్రికా, ప్రాపితహిమాచలమూర్తి హెచ్చువాని

గీ. జడలఁ దుఱిమిన రేకేనియొడల నడిరము
నమృతసేకంబుచేతఁ బ్రాణములు నడచు
విధుశిఖామాలికలు చేతు వేసపార
మునకు మోదించువేల్పుఁ గన్గొనియె నృపుఁడు. 113

ఉ. ఆమునిమానసాంబుజవిహారమరందవశేంద్రనిష్కా
స్వామిఁ బ్రియామయాత్మఁ బలుమలప్రియములు జగిన్నవాను నా
శామకీర్తిసచరమ్మహామోహపాండవశిరమహాస్వమహా ఫా
లామృతభాసమాశిఁ గొనియాడె మహీరమణుండు ప్రమొక్కుచున్. 114

క. తనుఁ బ్రస్తుతించుభూవిభుఁ, గని కరుణారసము దొలుక గౌరీవిభుఁ డ
ల్లనఁ జేరఁ బిలిచి యిట్లని, యె నిబిడపశ నాంశువులు ముఖేందునిఁ బొదువన్.

క ఇటు ర మ్మర్భక! నీమది, ఘటియిల్లినచింత విడువు కలిగెడు నీకున్
గుటిలభవబంధపాశ, స్ఫుటనసమర్థుండు సద్గురుఁడు వెదవనుమీ! 116

క. నాచేతఁ బనుపువడి శై, వాచార్యవతంసుఁ డుద్భటాహ్వయుఁ డిప్పుడీ
భూచక్రంబున నున్నాఁ, డాచతురాత్మకుఁడు నీకు నగు గురుఁ డధిపా. 117

క. అనువృత్తాంతంబుం గలి, గినకలఁ గని మేలుకాంచి క్షితిపతి చిత్తం
బున నానందాద్భుతములు, కనుపట్టఁగ నుండె నంతఁ గడచనె నిశయున్.

శా. ప్రాతర్వేళ సమస్తకృత్యములు నిర్వర్తించి ధాత్రీవిభుం
డాతారాధిపమౌళి రాత్రి కలయం దాయాయిచందంబులం
బ్రీతిం బల్కినపల్కు లార్యులకుఁ జేపన్ జెప్పినన్ వారలున్
జేతోవీథుల విస్మయిల్లి నృపునాశీర్వాదముల్ మున్నుఁగాన్. 119

చ. పలుకఁదగు రిట్లు వింటివె నృపాలశిఖామణి! నిశ్చలంబుగాఁ
దెలిసినవాఁడ వీవు భవదీయమనోరథముల్ ఫలించుటల్
తలఁప విచిత్రమే గిరిసుతాహృదయేశుఁడు భక్తదైవతా
రల కరచేతిలోనిమణిరత్నము గొంగుపసిండి యారయన్. 120

క. కలలోనఁ గంటిఁ జంద్రశ,కలభూషణు వచుట యొక్కకడిఁదియె నీకుం
గలశంభుభక్తి యేరికిఁ, గల దిప్పటికాలమున జగన్నుతచరిత్రా! 121

వ. ఈవు కృతపుణ్యుండ వీవుతలంచినసంకల్పంబు నిర్వికల్పంబుగా ఫలియించు సం
శయంబు వలవదని ధరాబృందారకులు భూపురందరుచేత సంభావితులై యథే
చ్ఛంబుగా జని రంత ముంజభోజుండు దాఁగన్నసుస్వప్నంబునకు నచ్చెరువందు
చు నిది నిక్కంబగునో కాదో యనుచు శంకరుండు నాపాలం గృపాలుం డగునో
కాఁడో యనుచు ననేకప్రకారంబుల మనోరథపరంపరాపరతంత్రుండై యుండె
నక్కాలంబున నొక్కనాఁడు ముక్కంటియానతిఁ దలమోచి. 122

సీ. పుట్టె నేగురుభర్త భువనాద్భుతము గాఁగ, నాగేంద్రహారుమానసమువలన
నుండె నేయాచార్యమండలేశ్వరుఁడు భూ,మండనంబగు ముదిగొండయందుఁ
గట్టె నేదేశికాగ్రణి చేతఁ గంకణం, బలఖేచరులదైన్య మపనయింపఁ
గాంచె నేయారాధ్యపంచాననుం డన్య,మతవిభేదక్రియాచతురబుద్ధి
గీ. గరిమ నెలకొల్పె నేమయ్య గారితోఁడు
తరలకుంతంగ ధర శైవధర్మవృత్తి
యట్టి శ్రీమదుద్భటస్వామి యరుగుదెంచె
రాజకుంజరుఁడగు ముంజభోజుఁ గుఱిఁచి. 123

మ. భసితోద్ధూళితదేహకాంతులు శరత్ప్రాలేయభానుప్రభం
బసచేయన్ బహుశైవలక్షణములన్ భాసిల్లుట న్మూర్తిశాం
తిపయుల్లాసము నాఁ దలిర్చి యట ధాత్రీనాథునాస్థానకం
గసమీపంబున నిల్చె నుద్భటుఁడు శ్రీకంఠాపరాకారుఁడై. 124

క. చట్టలుఁ డా నురక భువిం, బుట్టినక్రియఁ దేజరిల్లుపుణ్యాని గురురా
ట్పట్టాభిషిక్తుఁ గన్నుల,పుట్టువునకు ఫలము గాఁగ భూపతి గాంచెన్. 125

సీ. ధరణీశ! విను లింగధారణంబునకును, వివరింతుఁ గాలంబు విశదఫణితిఁ
గడుయోగ్యములు శరత్కాలవైశాఖకుల్, జ్యేష్ఠఫాల్గునమార్గశీర్షసంజ్ఞి
తంబులు నెలలు మధ్యమములు మాఘంబు, నాషాఢమాసంబు నగుఁ గనిష్ఠ
ములు చైత్రమును బుష్యమును భాద్రపదమును, శ్రావణంబును నపరంబు లయ్యె
గీ. నుత్తమంబగు సూర్యచంద్రోపరాగ
కాలముల నిందిరంబగుకాలమైన
ధవళపక్షంబు బహుళపక్షవశమైనఁ
బంచమియు గ్రాహ్యములు సుమ్ము భవునిఁ బూన. 145
గీ. చవితి నవమిని షష్ఠి సప్తమిని బున్నమను జతుర్దశి దీక్షకు ననువు గాదు
కడమతిథు లుత్తమములు శంకరు భజింప, నింకనక్షత్రయోగ్యత నేర్పరింతు.
సీ. మంచిది రోహిణి ముఖ లెస్సయది యుత్తమము పునర్వసువు పుష్య మగుమఘాంబు
మృగశీర్షమును గ్రాహ్య మగు హస్త పరిస్తుత, పఠితంబును స్వాతినూరాధ యుత్త
రోత్తరాఫల్గును లుత్తరాషాఢయు, శాస్త్రోక్తములు సాధుసమ్మతములు
రేవతి ముఖ్యంబు భావింప మూలయు, న్నాఫంబు హరదీక్ష కవని నాథ
గీ. తానుబందునఁ జరమైనరాశి విడిచి, మానితంబగు నచలితంబైనయదియ
గురుబుధోదయకాలంబు లురగహార,ధారణమునకుఁ దగఁ జాపదూరగతుల. 147
చ. ధరణిప! ఇట్లు దోషరహితంబగుకాలమునందు నంబికే
శ్వరు ధరియించుపుణ్యుఁడు రసాస్థలిఁ జేతఁదుబంటి ద్రొవ్వి పెం
పరయఁగఁ బూర్వభాగమున నానుషిరాస్యముఁ బూడ్చి యందుపై
నిరవుగ నొక్కవేది రచియించఁదగుఁ నలుమూల లేర్పడన్. 148
క. ఆయరుఁగుమీఁద వాఁకిళ్లాయతముగ నాలు గమర నతిరమ్యముగాఁ
జేయందగు శృంగారా,ధేయంబగు మంటపంబు ధీరవిచారా! 149
క. విలసితగోమయజలములు, నలికినతన్మంటపమున నైదగుసగ్గం
బుల బియ్యముచే స్థండిల, మలవడఁగవలయు నుజ్జ్వలాలంక్రియతోన్. 150
గీ. మహితపుష్పోపచారసామగ్రిచేత, నిగ్గుదేరెడి ముత్యాలముగ్గుచేత
ధూపదీపాక్షతాదిబహూపచార,రచనచే నొప్పునందు సంరంభ మెసఁగ. 151
ఆ. కనకకృతములొండెఁ గాక వెండివయొండెఁ, గాక రాగివొండెఁ గాక మృణ్మ
యంబులొండెఁ గల్గినవి పంచకలశంబు, లమరమూర్తి నిలుపనగు నరేంద్ర! 152

చ. అలఘునవాంశుకాకృతములై తగుతత్కలశంబు లన్నిటిం
గొలఁకునఁ జెర్వునం గలయుకుత్సితతోయములందు వేళకుం
గలచూపి మంత్రపూర్వకముగాఁ గొని నిండఁగఁ బోసి వానిలోఁ
పలమణు లెవ్వియైన నిడి పై నవతంతుగవాక్షముద్రికల్. 153

క. సవరించి చూతపల్లవ,నవదూర్వాంకురకనత్కనకవారదళా
దివిశేషభద్రవస్తువు, లవిరళముగ నిడఁగవలయు నందులలోనన్. 154

వ. ఇట్లు తీర్థాంబుపూరితంబుగాఁ దక్షమంచితకలశపంచకంబున "ఓం మాపస్స్వా" యనువేదమంత్రం బావహించి సకలమంత్రసారంబును మునిజనమనఃకమలకర్ణికాపుష్పంధయంబు నగుపంచాక్షరం బున్ముఖంబుగావించి యీశానతత్పురుషాఘోరవామదేవసద్యోజాతంబు లనంబరఁగువామదేవువదనంబులకు నలంకరణంబులైయైదును నాలుగు నెనిమిదియుఁ బదుమూఁడు నెనిమిదియు ననఁగలుగుసంఖ్యాంప్రఖ్యాతంబులై విశిష్టంబులగునయ్యష్టాత్రింశత్కళాసంస్మరణంబు సేయుచుఁ బూర్వోక్తంబగుతండులస్థండిలంబునన్నుత్తరాభిముఖుండై గురూత్తముండు కృతహోముండును, స్వస్తికపరిశస్తుండును, విభూతిపట్టభాసురుండును నగుశిష్యునకు నంగన్యాసకరన్యాసంబు లాచరించి త్రివారంబు తత్కలశవారి నతనియుత్తమాంగంబు ప్రోక్షించి యుత్తుణంబ. 155

సీ. ఆపంచకలశంబులందు నొక్కటి శివకుంభంబుగాఁ బూని కొంకి తీర్థ
సలిలధారలు చల్లి తొలఁచి గంధాక్షతంబులచేతఁ బూజించి నలుచెఱఁగుల
నాల్గుకుండలు నించి నడిమికుంభంబున, క్షీరంబు పోసి ప్రాక్ప్రస్థితంబు
దక్షిణస్థితము నుత్తరసంస్థితంబును, బశ్చిమస్థితము నై పరగువాని
గీ. తోను జెరుఁగును నెయ్యిని దేనియయును,బంచదారయుఁ గ్రమమువఁ జొనకొల్పి
హెచ్చి యష్టాంగధూపంబు లిచ్చి శంఖ,కాహళాదికములు మ్రోఁతగడలుకొనఁగ.

వ. స్వస్తికవిస్తృతంబగు కూర్మాసనంబు విర్మించి ప్రాణప్రతిష్ఠాగరిష్ఠంబులగు మంత్రంబులు తంత్రపూర్వకముగా నువన్యసించుచు శంఖముద్రామురికృతకరాంబుజుండై తచ్ఛిష్యు నుద్దేశించి "ఆవయో స్విద్ధిర" యనుచుఁ దన్మస్తంబు హస్తంబునం గుస్తరింపుచు "నయమ్మే హస్తో భగవా" ననువేదమంత్రంబుతోడ నీరంధ్రతేజోవిరాజితంబును అశేషపాశతుత్రుటనాకర్తృణిమూర్తియును, విజ్ఞానపరిజ్ఞాపరిదర్శనదీపాంకురంబును, గంధపుష్పాద్యుపచారపూజితంబును హృద్య

శైవేద్యప్రశస్తంబునగు జ్యోతిర్లింగంబును "నకదాచిద్వియోజయేత్" త్రసుమం
బుష్పాంజలిపూర్వకంబుగా వినయైకధురీణుండగు శతనికి సద్గురుండు ప్రాణలిం
గంబు చేయవలయు నిది లింగధారణప్రకారంబు. 157

క. అన విని హర్షాశ్రులు కనుఁగొనలం దడుకొత్త రాజు గురురాజునకుం
బునరభివాదనములు ధృతి, నొనరిచి యిట్లనియె వినయ నూతనమానసుఁడై. 158

చ. తెలిసితి లింగధారణవిధిన్ గురువల్లభ! గుర్వనుజ్ఞకున్
దొలఁగక శిష్యుఁ డెల్లపుడు ధూర్జటిలింగము నెట్టితావులన్
నెలకొనఁ జేయఁగావలయు నీమది నగ్గణించి యాదరం
బొలయఁగఁ జెప్పవే యనుచు నుద్భటుఁడున్ నృపుఁ బల్కె నీక్రియన్. 159

గీ. పొక్కిలందునైన భుజమధ్యముననైనఁ, గేలుదమ్మినైన మౌళినైనఁ
గంఠసీమనైనఁ గజకంతు ధరియింపఁదగు నృపాల! నాభిదిగువఁ దక్క. 160

క. నావుడుఁ దద్గురుమణితో, భూవిభుఁ డిట్లనియె భోగిభూషణ యమృత
ప్లావిత యగునీవచన,శ్రీ వీనులఁబొరసెఁ గంటిఁ జిరసౌఖ్యంబుల్. 161

గీ. భక్తులకువారియెడఁ గల్పపాదపంబు, పాదపంబుగనియున్నని నొత్తియడుగ నొంద
భవితభవపాశక్షధారణప్రాప్తమైన, పుణ్య మెయ్యది వివరించి ప్రాపు మనుడు.

క. సర్వాంగస్థలయందును, సర్వేశుని లింగమూర్తి సౌభాగ్యకళా
నిర్వాహకు ధరియించిన,సర్వజ్ఞుల కిందు నందు సౌఖ్యము దొరకున్. 163

సీ. హరకంఠముఖులు సంయములును మనువులు, నెలకొల్పి శిరమునఁ గెలనునందు
బ్రహ్మవిష్ణుసురేశపావకాదులు దాల్చి, రుత్తమాంగంబుల నూర్ధ్వరేతు
లక్షపాదశిలాదహారదత్తముఖ్యులు, వహియించిరి సుదుర్గ వామదేవు
శక్తులు నందికేశపరిభృత్యాత్మవేదులు పూని యురముల నలికనయను

ఆ. కోమటుసామి భృంగి కుంజరాస్యుఁడు మొదలైనభక్తవరులు హరుఁ ధరించి
రధికభక్తియుక్తి నాత్మీయకరపద్మ,పుటములందు భూమి భువననాథ! 164

ఉ. అన్నృపుతోడ నిట్లనియె నాగమతత్త్వవిదుండు దేశికుం
డెన్నఁడు నేర్చినాఁడవు మహీవర! శైవరహస్యముల్ గనన్
మొన్నఁటివాఁడ వింతియ విమూఢుల కీసమయంబు దుర్లభం
బెన్న మహావివేకనిధి వీవు కృతార్థుఁడ వెన్నిరీతులన్. 165

గీ. కపిలవర్ణను గృష్ణవర్ణయుఁ గంబునిభయు
ధూమ్రమయును జాతపల్లవతామ్రరుచియు

నైనగోవులు గడివెట్ట నందితెచ్చి
భూతి చేయంగవలయుఁ బ్రభూతవహ్ని. 166

సీ. సంతతైశ్వర్యముల్ సమకూర్చుటకుఁ దానె, హేతువై యునికి విభూతి యనఁగఁ
గవిసి పాతకములఁ గదిసి మెసఁగఁ జాలి, ప్రఖ్యాతి గలుగుట భస్మ మనఁగ
శరదిందుచంద్రికాసారకాంతులు మీఱి, భాసనంబొందుట భసిత మనఁగ
శాకినీఢాకినీసర్పాదిభయము చేరఁగనీక రక్షింప రక్ష యనఁగ

గీ. నాపదలనెల్ల క్షరణంబు నందఁజేయుఁ, జాలుమహిమఁ బ్రకాశించి క్షార మనఁగ
బూది యాహ్వాయపంచకంబునఁ దలిర్చు, ఫాలలోచనఫాలనేపథ్యకలన. 167

వ. వెండియుఁ గపిలకృష్ణధవళరక్తధూమ్రవర్ణంబులఁ దగుపూర్వోక్తధేనువులు నం దయు సుభద్రయు సురభియు సుమనయు సుశీలయు ననఁబరగు పేరిగోత్రంబు ల నావిర్భవించి ప్రఖ్యాతయగుట విభూతి భూతనాథుండు సద్యోజాతంబున వహియింపుట విభూతి యనియును, వామదేవంబున ధరియింపుట భసితం బ యును, నఘోరంబున భరియింపుట భస్మంబనియును, తత్పురుషంబున నవధరిం పుట క్షారంబనియును నీశానంబున నెలకొలుపుట రక్షయనియును ప్రసిద్ధియై వర్తిల్లుచు పోలాక్షులక్ష్మీదరహసితసుధానిష్యందంబు నానందం బగు వినుము 168

సీ. కైశోనఁదగు స్వాశాలంబుల విభూతి, నైమిత్తికములఁ బూనఁగవలయు
భసితంబు రక్ష దాల్పఁగ యోగ్య మాయాయి, యర్హాకృత్యంబులయందు భస్మ
మనువగుఁ బూయఁ బ్రాయశ్చిత్తముల మోక్ష, విధుల సంభావ్యమై క్షారమ
మిది భూతినిర్ణయం బిఁక విను రుద్రాక్ష, మహిమ నెన్నంతు నిర్మలగుణాఢ్య!

గీ, అలికనయనుండు మున్ను సురారిపురము
లోరదృష్టికిరాఁ జూచుచుండ నతని
నయనముల రాలుబాష్పసంతతులు ధరణి
వ్రాలి రుద్రాక్షములుగాఁగఁ బ్రబలె నధిప!. 169

సీ. శిఖ నొక్కటియు మూఁడు శిరమునముప్పది, యాఱు మస్తముచుట్టునందుఁ గంఠ
పీఠి ముప్పదిరెండుఁ బ్రథులవక్షోవీథి, నేఁబది పదునొండు నేను బాహా
శాఖల షట్త్రయసంఖ్యలఁ జేతుల, నొండొండు నాఱాఱు నొండుచెవుల
నవతియాం బదియును నాల్గు రెండును సూప, గీతసూత్రంబున విధిసముక్త

గీ, మార్గమున రుద్రమణులు ధీమంతులైన, వారలకుఁ దాల్పవలయు భూతలనాథ
యెన్ని దాల్చినఁ దత్ఫలం బెన్నఁ దరమె?, ... 170

ఉ. కలఁచినఁ గన్న విన్నఁ గరతామరసంబుల నంటినం దనూ
ఫలకమునం గడాల్చిన నభంగురమూర్తి కురంగలోచనా
కలకలసత్ప్రసాదకలసద్విలమానకటాక్షవీక్షణం
బులఁ బరితుష్టిఁ జేయుఁ దుదిఁ బూరుషు రుద్రిమణుల్ నృపాగ్రణీ! 171

క. అన విని చకితాత్ముండై, జననాథుఁడు గురుకులాధిశ్రీ నుద్భటు న
త్సనలఁ బనియించి దీక్షకు, ననుకూలుం డగుచునుం డె నక్కాలమునన్. 172

చ. కుసుమితకాశ మంబుధరగోపనమారవభిన్నకాశ మ
ల్లసితమరాళి సస్యఫలలాభవిజృంభితపామరాళి శ్రీ
నస్యమరసారసంబు హృతవిభ్రమసింధురసారసంబునై
యసదృశలీలఁ బొల్చె శరదాగమ మాగమసార్వమార్గమై. 173

సీ. కలవపూఁగోల యలచేఁటికలికినారి, నెనయుపుండ్రేక్షుధనువుతో నెక్కుఁబెట్టి
దర్పకుం డేచి విరహిచిత్తములు గలఁచి, గారవెట్టుచునుండుఁ దత్కాలమునను.

గీ. తోఁచి కలఁగినకొలఁకులనెల్లఁ దేర్చె, తనరుకుంభజునున్నతి ధార్తరాష్ట్రి
వినుతమై యొప్పెఁ గుంభజవిలసనంబు, ధార్తరాష్ట్రిలచేఁ బ్రస్తుతంబు గాఁగ.

చ. కలువచకత్ర్యదాని వాఁడికంబుగఁ గైకొని పద్మకాననం
బులకడ సంప్రగల్భికసుమోప్సితయుంచలకెక్కు మొత్తముల్
జలితములయ్యెఁ గాప్రనఁ బ్రచారముఁ జూపి పరిభ్రమించి రా
త్రుల శరదాగమంబున మరుచ్ఛిశుత్రుల్ విభురత్మిఁ దోఁగుచున్. 176

క. కరిసెన్ గరిమద మంచులు, మొరసెన్ రాజనమువొండమ కుక్కవడిరయో పే
రిసెం జలదంబులు దివి, నెరసెన్ యామినులఁ జంద్రనిర్మలరోచుల్. 177

సీ. పెంచి పగరలమీఁద దండెత్తునృపుల
సైన్యహయఖురజాతరజశ్చయము ఉమకుఁ
చూర్ణిపిఘండైన వారాశి నలుగఁ జేయఁ
గాంచి చక్కిన గతి నదుల్ కార్శ్యమొందె. 178

చ. మెఱుఁగులు దీటుకొల్పచనుమిట్టలఁ గమ్మజవాదితావులన్
బిఱిఁదికిఁ ద్రోయువాసనల బేడిసమీలహసించుకన్నులన్
వఱలుకృషీవలాత్మజలవారణఁ బాడుచు రిందువంశజుల్
చెఱకుల జనంబుఁ గలచేలకడన్ శరదాగమంబునన్. 179

గీ. సకలజనులకు లోచనోత్సవము సేయఁ, జాలుతత్కాలమున రాజచంద్రమూర్తి
ముంజభోజుండు శివలింగమును ధరింప, యత్నమొనరించె నుద్భటుననుమతమున.

శా. పాటింపందగు నానువిన్నపము హృచ్ఛాస్త్రంబులం జాహ్నవీ
జూటుం దాల్చెడ శుద్ధపంచమి మహీశు ల్వేగ మీ రచ్చి నా
ఘోటుల్ సత్కృప సేయఁగావలయు నంచున్ విశ్వవిశ్వంభరన్
జాటంబంచె నతండు గాఁబరులచే శైవోత్తమశ్రేణికిన్. 181

ఉ. అన్నపువిన్నపంబు హృదయంబుల మిక్కిలిఁ బూని ప్రాప్తపం
చాననసన్నిభుల్ శమదమాఢ్యులు దేశికపుంగవుల్ దృఢ
జ్ఞానులు నేలయీనినపరిచారములన్ జనుదెంచి రాత్మతే
జోనిహతంబులై నొరిగి నూర్యమరీచులు విన్నవోవఁగాన్. 182

ఉ. మిక్కిలికన్ను చేత నొకమేటిత్రిశూలము పాఁపసొమ్ములన్
జక్కఁగవింటిజోదుమయి సానపురాచినచందనంబు మే
నెక్కఁగ గాఁగ నుండునొకయింతియుఁ గల్గినవేల్పు దామయై
యక్కమనీయమూర్తులు ప్రియంబున పల్లకి కేఁగి రయ్యెడన్. 183

క. ఈయందమ్ముల వచ్చిన, యాయయ్యలపదసరోరుహములు గడిగి భూ
నాయకుఁడు పూజచేసె ము,దాయత్తస్వాంతుఁ డగుచు సంచితభక్తిన్. 184

గీ. ఇట్లు భయభక్తు లమర నిర్ధరితార్చ, నములఁ దను సంతసిలఁ జేయునలినవైరి
కులశిఖామణిమహేశునికొడుకు సకల, దేశికులు దీవనలఁ బ్రస్తుతింతు రిట్లు. 185

సీ. సింధుబల్లహుకీర్తి శ్రీపతిపండితు, మఱియాద భూపదమాచిదేవు
నట్లు మహాకాలసంభవువన పల్లక, ల్కొదబ్రహ్మ శేవఁ గక్కయవిధమున
శ్రీలదబ్రహ్మయ్యచొప్పున బిబ్బబా, చనలీల వీరనాచాఁకుపోల్క
కదిరెరెమ్మయగారికైవడిఁ దెలుఁగేశు, మహాణాయ్యచందాన మాచిరాజు

గీ. కరణి మాళిగమారయ్యగతిఁ దెలుంగు
జొమ్మనార్యునివడువున సురియచౌడు
పగిది బసవేశ్వరునిమాడ్కి భక్తియుక్తి
శంభుఁ బూజించి బ్రదుకు రాజన్యచంద్ర! 186

గీ. అనుచు దీవించి భూపాలు నాదరించి
మహిమ నిల కేఁగి రస్గురుమంపలేశు
లమ్మహీభర్త తమ కిచ్చునమితవస్తు
సముదయమునకు మదిఁ బ్రహర్షంబు నిండ. 187

క. అంతట సాగరకాంచీ,కాంతుఁడు శ్రీకంఠుఁ బూనఁ గల్యాణవిధా
కార్తికమగుదినము చనుదే, నెంతయు హర్షించి పురి సమిష్టవిభూతిన్. 188

వ. అలంకరించుటకు ఘణిహారులచేతం జాటించిన. 189

క. కస్తూరి మణితోరణములు, పెట్టిరి ముత్యాలముగ్గు పృథులధ్వజముల్
చుట్టిరి సౌధంబులఁ ద,త్పట్టణమునఁ బౌరులెల్లఁ దమతమయిండ్లన్. 190

క. ఆవేళ బహుళశృంగా,రావాసములై చెలంగె నద్భుతభూతిం
దేవాలయములు సద్గురు,దేవాలయములును భక్తి దేవాలయముల్. 191

సీ. ఆపుణ్యదివసంబునందుఁ బ్రభావతీ,సంభవుం డుచితప్రారంభుఁ డగుచుఁ
గమనీయతీర్థోదకములఁ దానంబాడి, వెన్నెలనునుఁగుల విన్నఁబుచ్చు
రమణీయశుభ్రవస్త్రములు మెచ్చుగఁ గట్టి, భసితాక్షమాలికోద్భాసి యగుచు
నవమాతృప్రతిచ్ఛ నతులమూర్తుల శైవ,లాంఛనధరుల నల్లన భజించి
గీ. శంభులింగంబులకుఁ బ్రపూజలు ఘటించి
తనగురూత్తమునచేఁ బ్రసాదంబు వడసి
యరిగె బహుతూర్యరవము లంబరము వొదువ
భర్గసేతుకుఁ దగుమంటపంబు గుఱిచి. 192

వ. అట్లు చనిచని యాఖండలకోదండదండంబునం దొరఁగుపరిభామండలంబు గండ
డంచునగణితతోరణంబులవలనను శాతమన్యవశిలాశకలకీలితంబులై యాకాలతిమి
రాలంబు విశాలంబుగాఁ గలిగించు నలఘుకలభులవలనను, మధ్యందినమార్తాండ
మండలంబుం గోడగించి విజృంభించు శాతకుంభకుంభంబులవలనను, నాశాపకాశంబు
లు వాసించు కాలాగరుధూపమాలికలవలనను, నలమునిఁగిన విశుద్ధకామధ్వజాంచల
గండూషితమధాంధస్సింధుపయోభరంబును, జగద్వారభాసురంబును, జతురస్ర
విస్తృతవేదికంబును, సమస్తప్రశస్తతీర్థోదకపరిపూరితకలశపంచకంబును, గాం
తాకరార్పితకర్పూరనీరాజనాదివిరాజితంబును, గమ్రప్రముపల్లవపరిముఖనిఖిలభ
ప్రపదార్థసాంద్రవేత్రజీయంబును నగుడీక్షామంటపంబుఁ బ్రవేశించి యథాకా
లంబును యథాశాస్త్రంబును నగునట్లు విభూతిపట్టహోమాదికృత్యంబులు గురు
మూర్తి నతిశ్రద్ధాభక్తి నొనరించి వినిద్రాస్వాంతుండై ధరణీకాంతుండు మహితమం
త్రకథాసారంబుఁ గర్ణపుటీకుటుంబిగా నాకాంక్షించునవసరంబున. 193

క. సాక్షాదళీకాక్షుం డగు,నక్షయపుణ్యాత్ముఁడైన యగ్గురునాథుం
డక్షుద్రమంత్రవిద్యా,దక్షితుఁ జేయం దలంచి రాజోత్తమునిన్. 194

సీ. వామాంకవిన్యస్తవామేతరకరాంబుజయు నవరక్తోత్పలయుతవామ
హస్తయు...నగుతనప్రియకాంత, మెఱుఁగారుపాలిండ్లమీఁదిచాయ
డాకేలు తా మెడ(?) మైకొల్పి చొక్కుచుఁ, బరశువు మృగమును వరము నితర
శయముల ధరియించి సాంద్రసర్వాకల్ప,భాసమానాంగుఁడై పరిఢవిల్లి
గీ, లలితనూత్కారణాంశులు తొలుకరించు, మేనఁ బుష్పాస్త్రవిలసనోన్మేష మమర
హరిపద్మాసనాసీనుఁడైన ,పార్వతీశుఁ బ్రసాదపంచాక్షరీశుఁ బొగడి. 195
చ. పరశువు ఖడ్గముల్ నిశితబాణము శూలము దక్షిణస్ఫుర
త్కరములపైఁ దనర్ప హితఖండనఖేటధనుష్కపాలముల్
బరువడి వామహస్తములపైఁ జెలఁగన్ నలువారుమేను భీ
కరవదనంబుఁ ద్ర్యక్షములు గాంచనవర్ణజటల్ తలిర్పఁగాన్. 196
చ. కరయుగళంబునన్ భుజయుగంబునఁ గర్ణయుగంబునం బదాం
బురుహయుగంబునం గటిని బొల్పుగళంబునఁ బార్శ్వసీమలన్
శిరమునఁ గుక్షి నాల్గువది జిహ్వఁ గరాబ్జములన్ వహించుశ్రీ
ధరితు నఘోరమూర్తి మనుభర్త నఘాంతిమఁ బ్రస్తుతింపుచున్. 197
వ. వెండియుఁ దక్కినశివమంత్రంబులం గలసారంబుఁ బరిగ్రహించి గురుండు
శిష్యునకు నుపదేశించిన. 198
చ. ఒనర నిశావసానసముయోదితభాస్కరునందు.నుండి చ
య్యన దిగి దీప్తి పుల్లజలజాంతరమూం దగఁ జొచ్చునట్లు పు
ణ్యనిధి యనంగ నొప్పు గురునాథుమొగంబున నుండి మంత్రవి
ద్య నృపుమొగంబుఁ జొచ్చె విమలాకృతి నగ్నికణావదాతమై. 199
క. గురుమంత్రవిద్యచే నృపు, కరస్థలాధీనకాలకంధరలింగో
దరముఁ బ్రవేశించె మనో,హరమగునొకదివ్యతేజ మప్పుడు భంగన్. 200
వ. ఇట్లు కృతలింగధారణుండై ధతణీరమణుం డజగవబాణాసనపూజాపరా
యణుండై. 201
క. త్రిణయన! భక్తసులభ! స,త్యనిలింపాత్మక! దయావివర్ధన! నాపై
ననురాగం బొదవఁగఁ జ,య్యన నీలింగంబునందు హత్తుము జేస్కన్. 202
క. అలధరణీధరకరవర,నిలయా! మహైశ్వర్యధుర్య! నిటలాక్ష! విని
ర్మలదేహ! పార్వతీప్రియ!, నెలకొను మీయాననమున నెయ్యముతోడన్. 203

క. గానప్రియ! విష్ణుకళత్రా! నిరుపమ! నిత్య! రాజరాజసఖ! హరా!
నానాభుజగహార! గైకొను, భానుశశాంకాగ్నినేత్ర! పాద్యము దీనిన్. 2

క. మధుమథనదృగర్పితపద, విధిశీర్షసరోజభేదవిధిచణహస్తా!
విధుకాంతవర్ణ! శివ! జగదధినాథ! పరిగ్రహింపు మర్ఘ్యము దీనిన్. 205

క. అణిమాదిగుణాన్విత! భవ!, ఫణివల్లభహార! దివిజభర్తృనమస్యా!
గణనాథ! నీలలోహిత!, ప్రణుతాచమనీయకంబుఁ బాటింపు దయన్. 206

క. తుహినగిరిదుహితృపాణి,గ్రహణప్రీతాత్మ! భూతగణవృతరాజీ
వహితశతకోటితేజో,మహిత మదిం బొడము విహితమజ్జనలబ్ధిన్. 207

క. అజ్ఞానతిమిరభాస్కర!, విజ్ఞానవిలాసజనక! విశ్వేశ్వర! స
ర్వజ్ఞ! నిజభక్తవత్సల!, ప్రాజ్ఞాధిక! కొమ్ము వస్త్రరాజము దీనిన్. 208

క. విపరీతవిక్రమఫణివర!, ఉపనిషదర్థస్వరూప! యోగిజనధ్యే
యపద! సువర్ణకృతం బగు,నుపవీతముఁ దాల్పు మిదె సముజ్జ్వలమూర్తీ! 209

క. జన్మజరామృత్యురహిత!,చిన్మయ! లోకేశ! యీశ! శీతాంశుకళా
భృన్మకుట! గంధ మిదె ప్రేమ నమ్మి మన్నించి కొనుము మఖవిధ్వంసీ!. 210

క, పవనశిఖితరణిశశిజల,సవనకృదాకాశభూమిసంభృతమూర్తీ
భవభూధరభిదుర! సదా,శివ! యీయక్షతలమీఁదఁ జిత్తం బిడవే. 211

క. పంచానన! రుచిధిక్కృత,పంచానన! విజిత! దేవపతిసంస్తుత్యా!
పంచాననావతర! హర!, పంచప్రేతేశ! పుష్పము లుంచెదఁ గొనుమీ!. 212

క. శ్రీకంఠ! విశ్వవైభవ!, ప్రాకట... మనూత్తరనివేశరతా!
లోకాధీశ్వర! సురసింధ్వాకల్ప! పరిధూప మిది ప్రియంబునఁ గొనవే!. 213

క. పాపహర! దేవదేవ! విరూపాక్ష! కృపాకటాక్ష! రుద్ర! మహేశా!
తాపత్రయ సంహారక!, దీపము లర్పింతు దయ మదిం గనుఁగొనుమీ!. 214

క. దండధరమథన! కుండలి,కుండల! దివిషన్మహీధరికోదండ! సుధీ
మండలనీరజవనమార్తాండా! నైవేద్య మిది ముదంబునఁ గొనవే. 215

క. లంబోదరజనక! బుధాలంబ! విరూపాక్ష! మోక్షలక్ష్మీప్రద! చ
ర్మాంబర! యంబరకుంతల!, తాంబూలము మీకు నర్పితంబగు చూచేన్. 216

క. అక్షీణపుణ్య! పవనాధ్యక్ష! మహోక్షేంద్రవాహ! ధరణీరథ! ప
ద్మాక్షశుగ! నేఁ జేయు ప్రదక్షిణములు చిత్తగింపు జయ నిగమహయా!. 217

క. శ్రీకంధర! మునివల్లభ!, మాకాలితవనీవసంత! మలహర! రమణీ
యాకార! నమోవాక్యము, చేకొను నే నీకొనర్తుఁ జిరతరభక్తిన్. 218

క. అని షోడశోపచారము,ల నిటలనేత్రుని భజించి లాలితపుణ్యాం
బునిధి యగుముంజభోజుఁడు, గనుఁగొనియెన్ దక్షిణంబు కల్యాణంబుల్.

క. జితపాశదేశికోత్తమ, కృతదీక్షుం డగుట నిట్లు కృతకృత్యుండై
క్షితివల్లభుండు రేఁడవ, శితికంఠుఁడు పోలె నఖిలసేవితుఁ డయ్యెన్. 220

గీ. ఉక్తదక్షిణ నారాధ్యు భక్తిఁ దలఁచి, సకలజంగమగురురాజశైవసముద
యముల సన్మానసపర్యల నలరఁజేసి, నిత్యసౌభాగ్యమయమూర్తి నెగడె నృపుఁడు.

ఉ. మానితమూర్తి భూపతి యుమాపతి నీగతిఁ బ్రాణలింగముం
గా నొనరించి పుణ్యములకందునఁ గాంచి దయార్ద్రచిత్తుఁడై
మానుషలోకముం బెనుచు మంజులకీర్తులు మిన్నుముట్ట వి
ద్యానిధి యుద్భటుం గురుకులాగ్రణి రాజ్యధురీణుఁ జేయుచున్. 222

క. ఫలు దుది విధాత యాదిగఁ, గలవిశ్వమునందుఁ గాలకంఠుఁడు గౌరీ
లలనామనోహరుని మదిఁ, దెలిసి యతం డేలు వసుమతీవలయంబున్. 223

సీ. భూరివివేకంబు పుట్టినప్పుడె పుట్టెఁ, గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
బంధమోక్షకేళియుఁ బుట్టినప్పుడె పుట్టెఁ, గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
పుణ్యంబుఁ దెలివియుఁ బుట్టినప్పుడె పుట్టెఁ, గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
భూతదయాప్తియుఁ బుట్టినప్పుడె పుట్టెఁ, గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
గీ. బుద్ధియును బుట్టినప్పుడె పుట్టె నెవరుఁ, గలసి కాకున్న నొరులకుఁ గలదె యిట్టు
లనుచు నఖిలంబుఁ దనుఁ గొనియాడుచుండ, బల్లహోదులరీతిఁ బ్రాభవముఁ దాల్చె.

శా. కామక్రోధములం ద్యజించి మమతన్ ఖండించి శైవాగమ
ప్రామాణ్యంబు పరిగ్రహించి ధరణీ భక్తాళిసంరక్షణన్
సామర్థ్యంబున యోగివర్తనమునన్ సంపూర్ణవిజ్ఞానసం
ధామాన్యస్థితి మించె భూపతి సమస్తంబున్ మదిన్ మెచ్చఁగాన్. 225

మ. అరిసంహారము శైవనిర్ణయకథావ్యాసక్తియున్ సద్గుణ
స్ఫురదత్యద్భుతధర్మసంగతియు నేపార్చున్ వెలిన్ లోన ని
ర్భరతన్ బెంపువహింప రాజసమునన్ భాసిల్లు నావల్లకీ
పుర మింపొందఁగ ముంజభోజుఁడు బుధాంభోజాతహంసాకృతిన్. 226

క. నలినీపత్రము వంటివి,సలిలకణంబట్ల తగులు చాలించి ధరా
స్థలి నిట్లు ప్రోచుహిమకర, కులసంభవుఁ జైనరాజగురుఁ డీకరణిన్. 227

క. సత్క్షేత్రంబునఁ బదమున, నిక్షిప్తంబైనవిత్తు నెతి నీరొంద నా
ఋక్షిణమంత్రవిద్య మ,హాక్షణకరలీలఁ బొదలె నవనీశ్వరుఁడున్. 228

వ. ఇట్లి శిష్యునిం జూచి గురుం డిట్లనియె. 229

చ. వమనుఖమోదిరైయె వినయసంగతుఁడై శుచితాభిరాముఁడై
యమరిననీ తెలుంగు సుశుభాభ్యుదయం బగు మాద్భ శేరితా
హ్మమతవు మీఁదనుం బ్రబలినట్టి తెలుంగుసు గూర్చి నాశితే
శముసకుఁ బోసినట్టి సలిలంబు విధంబున భూపురందరా. 230

సీ. సమపక్షపాతనిశ్చలభక్తియుక్తిధ,ర్మార్థకామంబుల నాదరించి
దుష్టనిగ్రహమును శిష్టరక్షణమును, నిత్యకృత్యములుగా నిర్వహించి
సత్క్రియందనాదిసారవిదూరభోగంబు, లొలసి యెల్లనిగాఁగ నొందఁ జాలి
అప్రమత్తత్వంబు నంది బాహ్యాభ్యంతరములశాత్రవులగర్వం బడంచి

గీ. జలధివలయితవసుమతీస్థలము నొక్కపురముఁ బ్రోచు తెఱంగునఁ బ్రోవ జెల్లు
రొప్ప నినుఁ బోలనేర్చునే యొక్కరుండు, భూరిరుచిరాజ! శ్రీముంజభూజరాజ!

క. నీవంటిశిష్యకులమున, నావంటిగురుండు నిత్యనవ్యయశశ్శ్రీ
శ్రీకంటియఘుపఘోనిధి,నావంటివకరణిఁ గడుందు నరనాథమణీ! 232

క. శిష్యుఁడు పాపము చేసిన, దూష్యస్థితి గురునిఁ జెందుఁ దోరపువేడ్కన్
శిష్యుఁడు పుణ్యము సేయ న,దూష్యస్థితి గురునిఁ జెందుఁ దోరపువేడ్కన్. 233

వ. కావున శిష్యునిపుణ్యపాపంబులు గురునిఁజెలయుటియ కావన యుత్తమశిష్యుండు గలుగుట గురునిభాగ్యంబు శిష్యుం డనుత్తముం డగుట గురునిదౌర్భాగ్యంబు యని వేదవిదులు చెప్పుదు రీవు సచ్ఛిష్యుండ వగుటం జేసి మా కత్యుత్తమంబయ్యె నదెయెయునంగాక. 234

ఉ. ఏలరె? మున్ను భూపతుల నేకులు రామయయాతిముఖ్యులీ
నేలయ నీవు ప్రోచునది నేలయ యిట్టియశంబు నిట్టిదుం
త్రాలతరప్రభావమున దనర్చిరె లొందిరె నీక్రియన్ మహీ
పాలలలామ! నీకయినభాగ్యము వర్ణనసేయ శక్యమే? 235

శా. నీవున్ జేరమభూనరాదులగతిన్ నేత్రక్రియోద్భాసిలో
కావాసుం గరిచర్మవాసు భవునైకారాధ్యు నిమ్మెనితో

సేవావృత్తిఁ బ్రసన్నుఁ జేసి దిశలన్ శ్రీపూర్ణసత్కీర్తి స
త్ప్రాకాశంబున నిల్పఁగాఁ గలవు తథ్యం బిందువంశాగ్రణీ. 286

ఉ. అసమయుఁ గృతప్రణాముఁ డయి యగ్గురు నిట్లని పల్కె మంజుభా
జన్నృపతి యిట్లనం దగునె శైవగురూత్తమ! నీకృపారసం
బునఁ దగఁ జెట్టుగట్టి నను వొందుట చిత్రమె మంగళంబు తె
ల్లము సుకృతాధిపుం గొలుచులాభము గల్గినఁ గీర్తి గల్గదే ?. 237

చ. చెలఁగి పవిత్రనిశ్శేషంబుగా నన్నుఁ, బ్రోచునీపరిభాషణమునన కాదె
ఇట్టివైభవంబు నిట్టిసౌభాగ్యంబు, దొరకె నాకు నిఖిలగురువరేణ్య. 238

మ. వారక వేల్పు నాకే యుపవాసఫలం బెడలించునట్లు ని
స్సారము లైన యిజ్జగతిసౌఖ్యములన్ మది దూర్వ్య మొందె వి
స్తారియఘంబు దూరమని శంక వహించియు మాయనుజ్ఞతం
దారక పూని నాఁకు వసుధాభరమున్ గురుచంద్రశేఖరా! 239

ఉ. సేవకలోకముం బొదలఁజేయుటకై చరకల్పభూరుహ
శ్రీ వహియించు నీపదముఁ జేరినవాఁడఁ గృతార్థుఁ జేసి సం
భావనఁ బ్రోవు నన్ను భవబంధము పైఁ దగు లూడ్చి నావుడున్
భూవరుఁ గ్రమ్మఱం బలుకు భూసుతుఁ డుద్భటమూర్తి యీక్రియన్. 240

అన్న! విశ్వాస మొనరించు మస్మదీయ,వాక్యమున సంశయము మాని వసుధఁ బెద్ద
కాల మభిరక్షణము చేసి కడు భజింపఁ,గలవు కైలాసనాథు శ్రీకంఠు నభవు.

అని యుద్భటారాధ్యుండు ప్రియశిష్యుం డగు పరిభావతీశనయు వైరాగ్యంబునకుఁ బరిహారంబు గఱపి రాజయోగిలక్షణంబులం బ్రేక్షణీయుండ వగు మని నియమింపుడు నప్పుడమిఱేఁడును "గురో రాజ్ఞాం నలంఘయేత్" తను న్యాయంబున నశేష భుజాభుజగాధినాథుమై ధరావరారోహ విశ్రమింపం జేసి ప్రజాపాలనసమర్థుం డయ్యె నిట్లు. 242

ఇందుశేఖరముచే నేమూర్తి దీపించు, నామూర్తి దాసరై యతిశయిల్లి
ఇభచర్మపటమున నేమూర్తి గొమరారు, నామూర్తి దాసరై వారవు చూపి
యిల రథంబుగఁ బన్ని యేమూర్తి జయమొందు, నామూర్తి దాసరై యాసువు మిగిలి
యిక్షుధనుర్మూర్తి నేమూర్తి పైఁబోయు, నామూర్తి దాసరై యాయము గల్గి
యొన్న యుద్భటగురునాథు నుగ్రకంఠు
కరటికంఠీరవస్వామిచరణయుగళి

తనకు నిహపరఫలసిద్ధిజనని గాఁగ
భూమిఁ బాలించు శ్రీముంజభోజమూర్తి. 243

క. వరహృదయకమలకర్ణిక, గురుచరణద్వయము నిలిపి కువలయరక్షా
చరణమునఁ బొదలుఁ బ్రమథే,శ్వరతనయుఁడు ముంజభోజజనవిభుఁ డెలమిన్.

క. చరలింగమూర్తియగు నా,గురుదేవుని సింహపీఠిఁ గోరిక నిడి త
చ్చరణాంభోరుహములకును, బరిచర్య యొనర్చు నవనిపతి యనుదినమున్. 245

ఉ. అంత మనంబులోనఁ బ్రియమారఁ దలంచు మహాత్ముఁ డుద్భటుం
డంతకవైరి తప్పిలిచి యాత్మఁ గఠోరతరోక్తి శప్తుఁడై
చింతఁ గలంగు ఖేచరులఁ జేర్చు మదాకృతి నంచుఁ దొల్లి యా
త్యంతదయార్ద్రచిత్తుఁడయి యాగతి నాడినమాట లేకిరియన్. 246

మ. నిలిచెం ధారుణి శైవధర్మము సమున్మేషంబుతో దుర్మతం
బులు బౌద్ధాగమముఖ్యముల్ సడలె శ్రీపూర్ణాత్ముఁడై శంభుప
జ్జలజాతద్వయభృంగ మీతఁ డన నోజన్ ముంజభోజక్షమా
లలనాధీశుఁడు నాదుశిష్యుఁ డని యుల్లాసంబు నొందెం ధృతిన్. 247

క. మఱియుం దక్కినపను లర,మఱ యొకయింతయును లేక మలహరునాజ్ఞన్
నెఱి ఫలియించె ధరాస్థలి, నుఱక వసింపంగ నాకు నుచితం బగునే? 248

మ. తలదాలుంక లలాటనేత్రపటుతీవ్రక్రూరశాపానలా
ర్చులచేఁ బేలుచు నానిమిత్తమున దూరాచంబులం బాయఁగాఁ
గల మంచుం గడుఁ గాంతులన్ బొదలుతద్గంధర్వులన్ బ్రోవ వా
రలు నోలిన్ సమయాబ్దముల్ గడపి రోర్వం జాలి నీచత్వమున్. 249

చ. అని కృతనిశ్చయుం డగుచు నగ్రుజుకుంజరుఁ డొక్కనాఁడు పా
వనసలిలంబులం దడిసి వచ్చి విశుద్ధతరస్థలంబునం
దనుపమభస్మరుద్రమణు లాదిగఁ గల్గిన శైవచిహ్నముల్
మన మలరంగఁ దాల్చి పురమర్ధనలింగముఁ బ్రాణలింగమున్. 250

శా. హస్తాబ్జంబున సంగ్రహించి వరపద్మాసీనుఁడై జాగ్రదే
దస్తారాధిపభానుభానువులకున్ దానైక్యుఁడై యొప్పుత
న్నిస్తంద్రోజ్జ్వలమూర్తిపై విషయముల్ నెక్కల్పి యోగంబుచే
మస్తోద్భేదము చేసి జీవితముసంబంధంబుఁ ద్రోచెన్ వెసన్. 251

సీ. ఆమహాయోగిబ్రహ్మరంధ్రాంతరంబు, వెడలె శతకోటిరవిదీప్తివిలసనంబు
గలుగు తేజం బొకండు తత్కరతలేశ,లింగమును గూడి హరుఁ జొందె లీల నెగసి.

క. జితభవబంధనులగు త,త్సుతు లధికులు శాస్త్రసరణితోఁ దత్తనువున్
చతురత శైవజ్ఞానా,హుతిగా భావించి రంత యోగ్యప్రాజ్ఞుల్. 253

ఉ. అప్రమహనీయమూర్తితనువందలిధూమము సర్వదిక్కులన్
గ్రమ్ముచు మీఁద రాలు నమరద్రుమనిర్గతపుష్పవృష్టిగం
ధమ్ములతావి గెల్చి వటధామవిహారుల నప్పిశాచబృం
దమ్ములఁ గప్పె నీలజలదప్రతిపక్షమహాస్వహాయమై. 254

గీ. సిద్ధరసమున వేధించు చెనఁటిలోహ,దళము లమలసువర్ణత్వకలన వెలుఁగు
నట్లు ఖేచరు లుద్భటునంగధూమ,సంగమునఁ జేసి శంభువేషములఁ గనిరి. 255

సీ. బాలపరివాళరుక్ప్రాటచ్ఛరంబులో,జడల సైంధవశకల్ బెడఁగుకొనఁగ
బంధురపరిణద్ధకంధరాంతరములఁ, బసిమిడేరెడిచేఁదువిసము లమర
ఘనకటాటాభవక్షఃపీఠికలమీఁద, వెరకొన్న పెనుపాఁపసరులు బెరయ
శరదభ్రవిభ్రమాకారవిగ్రహంబులఁ, గంతుభస్మాంగరాగము గ్రమ్మ
గీ. వఱలు డాకాళ్లయందు నైవస్వతప్ర
తాపసంక్షోభకరబిరుదప్రకీర్ణ
ముద్ర లింపొందఁ దద్రుద్రమూర్తిఁ దాల్చి
నిలిచె గంధర్వతతి వెండిరుచులు చెలఁగి. 256

గీ. అగురుం డిట్లు దేవరయందు నైన,రాత్రి గంధర్వపతి చిత్రరథుఁడు వచ్చె
తెలివితోఁ డుత నెందైనఁ దిరుగ నటకి,తంబు చని వేమఱలి వచేందరింబు డాయ.

క. కాయలురాల్చనమావిడి,సోయగమున నిట్లు మిత్రకాన్యం బగుచున్
దూయనితద్భ్యాజముఁ గని, హా యనుచున్ గుండె పగిలి యతివిహ్వలుఁడై. 258

మ. పిలుచుం జుట్టల బంటులన్ సుభటులన్ బేర్గ్రిచ్చి యందంద లోఁ
గలఁగుం జూఁడు విధాత నన్నుఁ గరుణం గావంగ రావే మురా
చలకోదండ! యటంచు మొఱ్ఱిక్కుఁ జేరలున్ సర్వంసహన్ గన్నుఁగో
నల నశ్రుల్ జడిమూవ బిట్టొరలు గంధర్వేశ్వరుం డంతయున్. 259

ఉ. మోచితి నుగ్రశాపభరమున్ శతదివ్యసమంబు లన్నియున్
జూచితి నష్టభోగములు చూచినవారలు నవ్వ నుద్భట
శ్రీచరణాంగధూమములు చెందుట గానమి యీమనంతకున్
గాచి వృకాలి కిచ్చినపరికారము దోఁచె మదీయసిద్ధికిన్. 260

క. తమతలఁచినయత్నంబులు, సమకూరుచునుండు నెపుడు సత్కర్ములకున్
దమతలఁచినయత్నంబులు, సమకూరవు దుష్టకర్మసంఘములకున్. 26

క. సమ్మతి శంకరువాక్యము, నెమ్మనమునఁ బట్టపాటు నిష్ఫలమయి నా
కుమ్మలికంబు ఘటించెఁ బ్రియమ్మగు నీ నన్ను నేఁప నబ్జజ! నీకున్. 26

వ. అని యనేకప్రకారంబుల విశేషమనోరథుండై చిత్రరథుం డాక్రందనంబు సేయ నయ్యర్ధరాత్రంబునందు గురువియోగవ్యథాదోధూయమానమానసుండై యాక్రందించుచుఁ బ్రగల్భవేదనల నపగతనిద్రుండగు ముంజభోజనరేంద్రుం డయ్యార్తఘోషం బాకర్ణించి చంచలించి యిది యేమివరిదేవనంబొక్కో? ఇప్పితృవనభూమినుండి యెడుగక విడువనిజాలంబై యతిజాలింబగుచు సముద్రఘోషంబునుం బోలె భీషణంబగుచు వీతెంచుచున్నయది దీని నరయుదముగాక యని కాలభైరవంబగు కరాళకరవాలంబు కేలం గీలించి శైలశృంగంబు డిగ్గ సింగంపుఁగొదమయుం బోలె హర్మ్యంబు డిగ్గనుతికి సితికిదనంబు వోఁ జేసి తత్కృపాణప్రభాపటలంబులం దమస్సముదయంబు విరియింపుచు నొక్కరుండ యుత్కంఠతో నిద్రావేగంబున రుద్రభూమి డాయం జని తద్రోదనంబునకు హేతుకారణంబును నిశాచరు మదార్తప్రభావాతిశయంబునంజేసి కనుంగొని జాలి యతని నుద్దేశించి యిట్లనియె. 263

ఉ. ఎవ్వాఁడ వీవు ధైర్యమతి యేడ్చెద విచ్చట నెద్ది కారణం
బెవ్వాఁడు నిన్ను నిష్కృపత నిం టముచేసెను నేఁటిదాఁక నే
నెవ్వరి నిట్లు దుర్దశల కిక్కగఁ గన్గొనఁ జెప్పుమన్న వాఁ
డవ్విభుతోడ నిట్లనియె నల్లన గద్గదకంఠనాళుఁడై. 264

క. ఏమని చెప్పుదుఁ జెప్పిన, నేమి యొనర్పంగఁ జాలు దీవిధి భువన
స్వామి యగునట్టియీశ్వరు,చే మును నియమింపఁబడితిఁ జిరపుణ్యనిధీ. 265

క. ఏపుణ్యసాధ్వికడుపున, నోపురుషవతంస పుట్టువొందితి నాహృ
త్తాపంబు మాపె నీపలు, కాపాదితనవసుధారసావిష్కృతియై. 266

చ. అనఘవిచార! నాదు తెఱఁ గంతయుఁ జెప్పెద నీదువేరు పెం
పును వివరింపు నా కనుడు భూవరుఁ డిట్లను ముంజభోజుఁ డన్
జనపతి నేను విశ్వవిబుధసంఘనుతంబగు నిష్ప్రరంబు నా
యునికి పగన్ మదీయగురుఁ డుద్భటుఁ డారయ భూతపుంగవా. 267

వ. ఏను గురువియోగంబునం జేసి గాసిల్లి విసుగుచు నిర్నిద్రదుఃఖంబున నిద్రలేక
యేకతంబ యొక్కశాఖాస్థలంబున మేను వైచియుండునవసరంబున నీయాక్రం
దనం బమందం బగుచు వినంబడిన దీని నరయుదముగాక యని సత్వరంబుగా
వచ్చితిఁ జోద్యంబుగాదు నీతెఱం గెఱింగింపు మనుడు నయ్యంబరచరుండు
హర్షాడంబరంబులు మనంబునఁ బెనఁగొన ససంభ్రమంబుగాఁ బలితెంచి
కృతవందనుండై భూపురందరున కిట్లనియె. 268

క. జనవర! మును వారువలనన్, వినియుండుదు నీప్రశస్తి వినుటకు ఫలమై
కనుఁగవకుం దోఁచితి వికఁ, గనుఁగొంటిని శాపమోక్షకల్యాణంబున్. 269

సీ. వినవయ్య! భూప సావృత్తాంతమెల్ల గంధర్వనాథుఁడఁ జిత్రరథుఁ డనంగఁ
బరగినవాఁడ ము న్నరమేశ్వరున కొక్క, నెపమున ద్రోహినై కుపితుఁడైన
యద్దేవుకినుకఁ జయ్యనఁ బిశాచాకృతిఁ, జేరితి నాతోడివారు నేను
జేరి తత్కృపకల్పి శ్రీయుద్భటారాధ్య,గురుకనుధామంబు వొరయునాఁడె
గీ. శాపమోక్షంబు గాంచునిశ్చయము వడసి, యావటంబున నుండితి నిన్నినాళ్లు
కర్మమునఁ జేసి యిప్పుడు వర్గంబువారు, ముక్తులయిచన నాకిట్లు మోసమయ్యె.

ఉ. ఆగురుసార్వభౌమునకుఁ బ్రాణముపాణియు నైననిన్ను హృ
ద్రాగముతోడఁ గంటి వసుధావర! నెవ్వగ తెల్లఁ బాసె నీ
వేగతినైన నాకయినయీదురవస్థఁ దొలంగఁజేయు గు
ర్వాగమదర్శితంబయినయాత్రైజపావనవైభవంబునన్. 271

మ. మదనధ్వంసిమనంబునం బొడమి సామర్థ్యంబుచే సాధుస
మ్మదలక్ష్మిం బొదలించి విశ్వజనతాసామ్యస్థితిన్ మించి దు
ర్మదవాదిద్విపసింహమైన భవదారాధ్యుండు నాకైనతు
చ్ఛదశం దీర్ప నుపేక్షఁ జేసె నకటా! సర్వజ్ఞుఁ డైయుండియున్. 272

గీ. ఆవి సద్భటమూర్తి కామారిచేత, నేనుమొదలైన ఖచరులనెల్ల శాప
ముక్తులుగఁ జేయుఁడని తలమోచి వచ్చి, నన్నుపేక్షించె నేఁడిట్టు వరవరేణ్య

చ. ఎఱుఁగనివాఁడు గాఁడు నిఖిలేంగితవేది భవద్గురుండు తా
మఱచెనొకాక యేను వటమందిరసీమఁ దొలంగి దిక్కులన్
గుఱిచి బుభుక్షనై చనుట కొంత దలంపక వేగిరించి యే
డ్తెఱ శివునందు నయ్యె జగతీవర! యేమనవచ్చు నాయెడన్, 274

చ. కలుషవిదూర! యేనొకటిఁ గంటి మనంబున మత్ప్రచారమున్
దెలియనివాఁడు గాఁడు భవదీయగురుండు మదీయదుర్దశా

కలనఁ దోలంగఁజేయఁగలకార్యము నీతల మోవ నుండి కీ
ర్తులఁ బొదలించుపాటె ననుఁ బ్రోవక మానెవు ముక్తిలబ్ధిచేన్. 275

సీ. శరణాగతత్రాణసంరక్షణంబుచే, వచ్చుపుణ్యంబు కైవసము సేయు
దుఃఖాతురత్వంబు దొడికిన నోనాఁడ, నామాటఁ జేయుదృఢప్రతిజ్ఞఁ
దగుటకు సకలభూతాళి ప్రభూతహర్షంబున నచ్చెరువడుచునుండఁ
బ్రిబ్బిన శేరబ్బురంబున మజ్జారె!, బళిబళి యనుగడు పావవేగఁ

గీ. గిన్నరులు పన్నగులు సిద్ధఖేచరులును, బోల విద్యాధరులు గూడి పొగడుపలుకు
లురుతరంబయ్యె దిక్కులు నొరసి మించి, చూచుజనులకు నానందశోభ చెంద.

వ. ఇట్లు మంథానమహీధరమధ్యమానసుధాపయోధిధ్వానంబు విడంబింప నమ్మహీ
మహేంద్రుండు గంధర్వరక్షణార్థంబై ప్రాణబంధంబుతోడ నవంధ్యసంధాధురం
ధరత్వంబు సంబంధింపఁజేసి గురుచరణస్మరణపారీణుండై కరాళకరవాలంబుఁ
గేలఁ గీలించి శశాంకశేఖరుంగుఱించి. 277

శా. ఓకందర్పవిరోధి! యోపురహరా! యోహస్తిచర్మాంబరా!
యోకాంతాశ్రితదేహ! యోశశిధరా! యోపద్మగర్భార్చితా!
యోగభ్రాంతవిహార! యోహరిహరా! యోమేరుబాణాసనా!
ఆకర్ణింపుము నావిన్నపము దేవా! వామదేవా! శివా! 278

సీ. కారణంబులు నీవ కార్యజాలము నీవ, భావజ్ఞుఁడవు నీవ భావ మీవ
జనకుండవును నీవ జన్యవస్తువు నీవ, ప్రాపకుండవు నీవ ప్రాప్య మీవ
ఆధారమును నీవ యాధేయమును నీవ, భోక్తవ్యమును నీవ భోక్త వీవ
రక్షకుఁడవు నీవ రక్షణీయము నీవ, హార్యంబు నీవ సంహర్త వీవ

గీ. పూజకుఁడ వీవ పూజ్యంపుఁబోడవు నీవ, వాచకుఁడ వీవ తలపోయ వాచ్య మీవ
జ్ఞానమును నీవ చూడంగ జ్ఞాని వీవ, నిటలలోచన! సకలంబు నీవ నీవ. 279

మ. వనజాంభోజము లోచనత్రితయభాస్వల్లీలతోఁ గూడఁ బ
ద్మదళాక్షీమణి యొత్తు మేనఁ దిరమై మత్తిల్లఁగన్ రూపసం
పద సొంపొంపిరుల రూపదూరవరతన్ భాసిల్లుచున్నట్టి ని
న్నిదమిత్థంబని సన్నుతింప వశమే? యీశాన! యెవ్వారికిన్. 280

సీ. నీయందె పొడముచు నీయందె పొదలుచు, నీయందె విలయించు నిఖిలజగము
సకలచరాచరాసక్తుండ వగు దీవు, రత్నంబులోని సూత్రమును బోలె

రజ్జువునందు సర్పభ్రాంతి పొడకట్టు,కైవడిఁ బ్రకృతి నీపై వసించు
ననఘ! యద్వయ మచ్యుత మాద్య మాద్యంతవి,రహితమై వెలుఁగొందుమహిమ నీవ
గీ. విష్ణుఁ డన రుద్రుఁ డనఁగ వాగ్విభుఁ డనంగఁ
దగినసామాంతరంబులు దాల్చి నీవ
భ్రమము సమకూర్తు వెలుఁగనిప్రాకృతులకు
నీమహత్త్వంబు చిత్రంబు నీలకంఠ!. 231

చ. పనివడి మున్ను ఖేచరులపాటులు మాన్పఁ గడంచి క్రేవతోఁ
గనుఁగొనినాఁడ వుద్భటు జగన్నుతమూర్తి యతండు పూనని
ప్పని గొడ యయ్యెనేని పురభంజన యేమియనంగవచ్చు నీ
యనుపమసత్ప్రభావ మకటా! వికటాచరణంబు చూపదే? 232

మ. అనుచున్ ఖేచరరక్షణార్థ మతిధైర్యస్ఫూర్తి చేపట్టి ప
ట్టినతెంపున్ విడకున్నరాజనకుఁ గంటేకాలుఁ డిప్పంబు నీ
పసుతూలక్షితితోడ రాఁ దొడఁగెఁ దారాగంబుపైనుండి గొ
బ్బున సంఘాధిపవల్లనైకవిచలన్ఫోభీంద్రహారాళియై. 233

మ. నవరత్నద్యుతిపుంజపింజరితనానాదిగ్వితానంబు సి
ద్ధవధూగానవిశేషగుంభితమునఁ బ్రోద్యత్కింకిణీకారవం
బు విచిత్రాంశుకకేతనంబు నగుచున్ బొల్పొందుసుస్నిగ్ధహే
మవిమానంబున వచ్చె నద్భుతుఁడు కామద్వేషి పార్శ్వంబునన్. 234

మ. హరువెంటం జనుదెంచి రత్తఱి విమానారూఢులై సిద్ధకి
న్నరగంధర్వసువర్వచారణమహానాగాధినాధుల్ మహో
హరచామీకరభూషణప్రతతితో నాలోలహారాళితో
సురుకాశ్మీరరసాంగహారములతో నుద్దామహర్షంబుతోన్. 235

వ. వెండియు నకాండచండంబువం దక్కినయక్షరక్షఃకులవరేణ్యులు ననూనతపస్సార
శరణ్యులగు కుంభనికుంభకుంభోదరనందికేశ్వరభృంగిరిటిప్రముఖపారిషదపుంగవు
లును నిందాణీబ్రాహ్మ్యాదిమాతృకలును నింద్రాదిదిక్పాలకులును వామదేవాదితత్త్వజ్ఞు
లును గరుడాద్యండజమండలేశ్వరులును బ్రహ్మాదిప్రధానదైవతంబులును నద్దేవ
తాసార్వభౌమునిపిఱుంద నమందానందకందళితహృదయారవిందులై చనుదేర
నరభసకరాస్ఫాలితభూరిభేరీగభీరభాంకారంబులును రంభాదిత్రిదశపురంధ్రీ
మంధరకల్యాణగానకలాకోలాహలంబులును నమరతపపరిగళితసుమనస్సమూహయు

సంభూతసాంద్రమధురసాస్వాదమదాంధపుష్పంధయఝంకారంబులును దుంబురు నారదప్రముఖముఖనిర్గతనిరర్గళజయజయశబ్దసౌష్ఠవంబులును దిక్కులం బిక్కటిల్ల మహోత్సవంబునం బ్రత్యక్షంబైనయుక్షవాహనునకుం బ్రదక్షిణప్రణామంబు లక్షీణభక్తి నొనర్చి ధరారాధ్యుండు కరకమల పుటఘటనాపాటవంబు నిటలంబు నలంకరింప నంకురితపులకాంకురుండై యుదారస్వరంబున నిట్లనియె. 286

రగడ. శ్రీకంధర! గంధేభముఖజనక, శీతాంశుకళాశోభిజటాభర
శాకోదరవల్లభహారలతా,కలిత! సుఖీజనపద్మదివాకర!
నిటలచటులశిఖినేత్రమహోల్కా,నిర్ధూతాంతక! సమదాఖండల
పటుకరుణారసభరితకటాక్ష,నిపాతకృతార్తీకృతబుధమండల!
శ్రీమత్కైలాసమహీధరవర,శిఖరస్థలవిహరణపారాయణ!
చామీకరభూమీధరబాణా,సన! శిలీముఖనారాయణ!
త్రిపురపురంధ్రీజనఫాలాంచల,తిలకమృగమదవారణకరచ్ఛట!
కపటద్వీపరాడ్ద్వేషికులాధిప,కర్కశచర్మపటీవృతకటితట!
స్మృతభవపాశ మహామునిసేవా,హేవాకసమంచితపదనీరజ
కృత! ఘోరహంకృతిదక్షాధ్వరదళ,గీర్వాణశ్రీఘటపాటనపటు
భుజగీకృతయువతిమహావేసీ,మంతసరణీ,సురుచిరసీమాధ్వన్యాలసద్గుణ!
చటులహిమాచలజామాతృత్వవ,శంవదబుద్ధిసమార్జితనుత్రుణ
మిసమిసమనుబలువిసము సెకలకును, మెసవఁగై కొనఁ గుత్తుక ధరియించితి
నొసల నెసఁగుశిఖిసాసమున మసరుమ,నోభవు మెత్తనిమే నీఱయించితి
బలువగు పరశుప్రపరుషముఖంబునఁ, బరశుమహాసురవరు విదళించితి
జలధరపటలము చెలువము గిరకొను,సామజపతిదర్పం బెడలించితి
పొర మెఱుంగక కవిసినమృత్యువు, పాల నలుగుచుఁ గపాలము సించితి
వారిమగంటిమి నెమరుజలంధరు,వాలుఁగొని కడిమి యుడుగక తుంచితి
వారినిధులు పరి సేకార్ణవమై, వోడియచూపిన వటమైతివి భళి
దారువిపినమునిచపలాక్షులచి,త్తములు గలంచుట కాపట మైతివి
హరివాణీరమణులు ని న్నరయ న,హంకారము చూపిన మిన్నందితి
అరుణజటామండలమధ్యమున న్సు,రాపగ నెలకొనఁ గడుఁ జెన్నొందితి
బహుకాలము తప మొనరించిన ధన,పతి చెలికారము నుపకృతి చేసితి
మిహిపదమగు సొబగున గినిసిన క్రతు,మృగమును బలువెగగొని పడ సేసితి

యోగుల మొగంబులఁ గనఁబడ్డ సవిజ్ఞయాధిపునిఁ గమాకృతుఁగాఁ గాంచితి
వాలుగనేంబులమంత్రిసనుసంపమున, నలిరాజముకిరీటు లగ్గఁ గ్రీడించితి
నాదవనం బెన్నకుఁగాఁ దశాస్యంతరాత,దాలార్గమున నోపశాలయనివశీకితి
కడుఁబిరియమున బాణానుసంధానలఁ, గాచుటకును నిరపర్ధిశృప చిలికితి
బలువిలు గొని విబ్భగముగ మోఁదిన,బలముప్పనవంనసనుఁ జేపట్టితి
దశావళీ మానుపంతుర్మ్యలకపల మెఱుఁగులు, దట్టపుఱుచుసూలవుం జేపట్టితి
నవముక్తాఫలసౌరయాన గిగి,నను మోచిన నందిన బల్లించితి
అవిశేషమై సర్వేశ్వర వంబగు,నయిశ్వర్యశబ్దమునుఁ జెల్లించితి
సకలచరాచరసృష్టిస్థితిలయ.సంధాన నీపాలివదై తగు
నకలంక మహేశ మనుత్తమమగు,నాపరతత్త్వవిభూతియుం నీడగు
నిను వింతఁగని గురుతింపఁగ వా,నీరజభవముఖ్యులు నేర రనఁగ
సనకవపరాశనిబుద్ధులు నాద్భృగ్గను లక్షింతురె నీమహిమఁ గనఁగ
భక్తజనావనపరతంత్రిత చే,పట్టుము నన్ను గుణాత్రియభాస్వర!
భుక్తిముక్తిఫలదాయక శంకర!,భూతేశ్వర!యైశ్వర్యవికస్వర!. 287

క. ఈచందంబునఁ బొగడుచు,హీచకాధీశుమీఁద నీశ్వరుఁడు కృపా
గోచరకటాక్షపాత,మ్మామర్త్యం బొదవఁ బలుకు బలుమృగధణితిన్. 288

క. మెచ్చితి నిను ముమ్మాటికి, నిచ్చెద వర మెద్దియైన నీ వడుగుము శ్రీ
మన్నరిత యనుఁడు భూవరుఁ, డచ్చంద్రకిరీటుఁ బలుకఁ బ్రాంజలి యగుచున్.

చ. కరుణ యొకింత చిత్తమునఁ గల్గినమేటివి నీవు పార్వతీ
శ్వర! తరుణేందుశేఖర! దివస్పతిముఖ్యనిలింపమౌళిని
ష్ఠరతరుపుష్పనిర్గత పరాగవిరాజితపాదపద్మ! ఖే
చరవిభు నీతనిన్ మనుప శాపమువాయ ననుగ్రహింపవే. 290

క. నీయందు నచ్చవించిన,యాయుద్భటగురునిపూన్కి యీడేర్చుటకై
శ్రీయుతుఁ జేయు మికని న్నా,లాయమ్మగఁ దరుణహరిణలాంఛనమకుటా! 291

మ అనుచున్ వేదశిఖాపతంసపదు నయ్యాదీంద్రజాజానిప
ద్వనజాతద్వితయంబుపై నృపుఁడు గంధర్వేశ్వరుం బెట్టి భో
రున దండాకృతి వ్రాలి శంభుఁడును గారుణ్యంబుతో లెమ్ము లె
మ్మని తత్ఖేచరమౌళిఁ జేర్చె వరదానాసక్తముల్ హస్తముల్. 292

ఉ. ఆనిఖిలాధినాథుశుభహస్తము మస్తము సోఁచినంతఁ దే
జోనిధియై మణీమయవిశుద్ధసువర్ణకిరీటహారియై
మానికహారగుచ్ఛరుచిమండలమండితుఁడై వియచ్చరుం
డానిక వేడ్కతోడఁ బ్రిసుఖాకృతిఁ దాల్చె విచిత్రసంపదన్. 293

గీ. రాజగురుభక్తికిని భక్తరాజపాల, శంకరుఁడు గోరికందె నశంవదాత్ముఁ
డగుటకును సర్వభూతంబు లౌర. యనుచు, నచ్యుతావేశ మొదవంగ నభినుతించె.

సీ. అంతట నిఖిలజ్ఞుఁ డగువిరూపాక్షుఁ డత్యనుపమభక్తిసమగ్రుఁ డైన
క్షితిపతిగురుభక్తికిని జిత్తశుద్ధికి, నూనృతపాలనస్ఫురణ కార్త
రక్షణశక్తికిఁ బ్రమదిశస్వాంతుఁడై, పలుకు నవ్విభు మహీపాలచంద్ర
వినుము నీయనవద్యవృత్తంబునకు మోద,మందితిఁ బటుశక్తి నుర్వి నింకఁ

గీ. గొన్నిసమములు పాలించి కూర్మి వెంచి
దిశల నిర్మలసత్కీర్తిఁ దెలివి నించి
నాదుసాలోక్యలక్ష్మి పొందంగఁగలవు
పొమ్ము మది సంశయము మాని పురమునకును. 295

వ. అనునవసరంబున హర్షోత్కర్షంబున నచ్యుతపాత్రభవుండగునుద్భటుం డనుకం
పాసంపదభిరామస్వాంతుండై కృతవందనుండగు నమ్మహీకాంతు నహీనాశీర్వా
దంబుల నాదరించె తక్కినసురకిన్నరగరుడోరగాదులు నాదరంబున నతని
బ్రశంసించిరి చిత్రరథుండును వసుంధరాకళత్రు నగ్గింపుచుఁ గుంభనికుంభప్రభృ
తులగుపరిజనంబుం గూడి నర్తించె నంతకాంతకుండు నంతర్ధానంబు నేసె నిట్లు
చరితార్థుఁడగుముంజభోజుండు నిజనగరంబుఁ బ్రవేశించె నంత. 296

ఉ. నీతియుఁ బెంపు సొంపు నతినిర్మలకీర్తియుఁ దేజమున్ మహా
ఖ్యాతియు వృద్ధిఁబొందఁ జతురంబుధివేష్టితభూస్థలంబు నే
కాతపవారణంబుగఁ బ్రియంబున నేలుచునుండె వైభవో
పేతుఁడు ముంజభోజుఁడు మహేంద్రుఁడు నాకముఁ బోచుకైవడిన్. 297

వ. అనప్పుడు నమ్మహర్షుఁడు హర్షంబున నారోమహర్షణి కిట్లనియె. 298

ఉ. అంచితపుణ్య! లక్ష్మికిఁ గవై తగునుద్భటమూర్తి నిత్యని
ర్వంచితభద్రకీర్తి నఘవారణ! వింటిమి ముక్తికామినీ
చంచలదృగ్విలాసముల సౌఖ్యము గంటిమి పూర్ణశేముషీ
కాంచనగర్భ! నీవలన గాఢతరాఘతమంబుఁ ద్రోచుచున్. 299

వ. మున్నుద్భటారాధ్యులకు సంతానంబు గలదని తన్నిర్యాణకాలంబునం గొంతవివ
రించితి నమ్మహానంశంబు వర్ధిల్లుతెఱంగెఱింగించి మమ్ముఁ గృతార్థులం జేయవే
యనుడు నతం డమ్మహర్షుల కిట్లనియె. 300

మ. వినుఁడీ మామకదేశికోత్తముఁడు సద్విద్యావిమర్శాత్మకుం
డనఘుం డాధ్యుఁడు సర్వశాస్త్రవిదుఁ డౌవ్యానుండు సానందముం
దనరన్ నన్నుఁ గృతార్థుఁ జేయఁగను నిత్యం బీశ్వరధ్యానపూ
జనముం దత్సుతభక్తబాంధవకథాసద్గోష్ఠి బంధించినన్. 301

మ. పరమానందరసాబ్ధిఁ దేలి కరుణాపారీణ నా కిష్టమా
హారుభక్తావనసత్కథాశ్రీఁగణ మాజ్ఞాపించి జన్మాంబుధిన్
దరణంబొందఁగఁ జేయవే యనిన సాధన్యుఁడు నేతత్కథన్
వరమందైకినఁ బల్కె మున్నటుల నే వర్ణింతు మీ కిప్పుడున్. 302

శా. ఆగంధర్వులశాపకారణముచే నార్యాకళోత్పత్తిందు త
త్త్యాగంబున్ బరమిచ్చి వారికిని సాత్మద్యోద్భవుం గూర్చి తా
రాగంబందునఁ బల్కె నుద్భట త్రిలోకారాధ్య! నీ విప్పు డు
ద్వేగం బొప్పఁగ మత్ప్రదేశికగుణావిష్టుండ వై యొప్పగన్. 303

ఉ. భూనుతమైనకాశి యనుపుణ్యమహానగరంబునందునన్
దేనును విశ్వనాథుఁ డన నిల్చితి వద్భుతయోగశక్తికన్
మానుషరూపివై విబుధమానసకోటులు విస్మితాత్ములై
నీనిజదివ్యదీప్తిఁ గని నివ్వెఱగందుచు నుండి రెందఱున్. 304

వ. అట్లుగావున. 305

శా. మాయాంశంబున నుద్భవించి చతురామ్నాయాగమాద్యంతర
స్థాయిప్రస్ఫుటవీరశైవవిధిసిద్ధాంతంబు నర్థిక్యులన్
వ్యాయం బొప్పఁగఁ జేసి మానవహృదానందంబుగా శిష్యులు
బ్రాపించం బొందఁ గటాక్షదీక్షలను సంరక్షించు భద్రాత్మకా! 306
శా. నీవంశం బభివృద్ధిఁ బొందు జగతి న్నీ తేజసంతాన
ద్భావం బొప్ప ననేకు లార్యు లతులప్రఖ్యాతకీర్తు ల్మహా
శైవస్థాపితవేదశాస్త్రవిదులై శాసింతు రారాధ్యతన్
శివిన్ లోకములందు నాదుకృప రెట్టింపంగ నారంభమున్. 307
క. కావున మదాజ్ఞఁ గైకొని, భావింప నయోనిజననపద్ధతి దెలుపన్
గావింపుము గంధర్వులఁ, బ్రోవంగ శైవాగ్నిధూమమును నైక్యమునన్. 308
గీ. అనిన నాఁ గాక యని శివునాజ్ఞ...కుపాహోయియుండఁ డమరుకమ్ము నన్నియెడల
ననిన నట్లని వర మిాయ నంత విశ్వనాథు ఘర్మజలంబున నవతరించె. 309
ఉ. అంతట వేదవేద్యు లగు నార్యు లరస్థిరలింగపేటికా
భ్యంతరహేమసూత్రపుటనం...ఖితబ్రహ్మతేజమున్
కంటకలింగసౌష్ఠవము గర్భగృహస్థితదివ్యరూపమున్
వింతగఁ జూచి చూచి మది విస్మయమొందుచుఁ జిత్రరూపులై. 310
క. ఈమహిమ యెట్టిదో మన,కామితమున్ గూర్చఁ దలఁచి కాశీపతి దాఁ
జేరిన ప్రత్యక్షంబై, పామరులను బ్రోవఁ గుతుకభావముఁ దాల్చెన్. 311
మ. అనుచున్ మానము తోచ విశ్వపతి నాత్మప్రశంసనం జేర్చినం
తన గన్నొత్తుచు ఘటిల్లె ... ... కు నాధ్యానంబు...తోఁచని
ర్మలిరయున్ మామకహంశ నుద్భటు సమాఖ్యారాధ్యశబ్దంబు చూ
చిన తద్బ్రహ్మముఖోద్భవోత్తముచే విఖ్యాతిఁ జెందెన్ ధరిన్. 312
ఉ. శంక యొకింత లేక ద్విజసంఘము లెల్లెడఁ గూడి పాపముల్
నింక షడక్షరీమనుప్రసీమను తో నుపదేశ మొంది ప
ట్టాభిషేకజపూజలన్ వనిపి పానమై తగు కన్యకాదిశ
ష్యాంకరదానముల్ ఒసఁగి వర్ధిలుఁ డీగురుమూర్తి దీవనన్. 313
క. అని కాశీవిశ్వేశ్వరుఁ, డనుపమమృదుమధురఫణితి నాడిన వాదం
బున మేలుకాంచి యుద్భటుఁ, గని తచ్చరణముల వ్రాలి కాంక్షఁ నుతించెన్.
శా. ఆవార్తల్ విని రాజమంత్రిసచివవ్యాపారముఖ్యుల్ ప్రభుల్
శైవోద్ధారునిఁ గోటిమన్మథసమాకారాంగునిన్ ఉద్భటున్

సేవిం చీశ్వరమంత్రదీక్షల భక్తిఁ బొంది గ్రామాలయ
ప్రాపీర్యంబుకు దానముల్ ఒసఁగ నారాధ్యప్రభుం డర్థిలెన్. 315

ఉ. ఉత్తరశైవదీక్షల గురూత్తముఁ డుద్భటుఁ డీద్విజాళియం
దుత్తము లిష్టలింగు లని యూక్తులు చెప్పియు లింగధారణల్
కుత్తుకలందుఁ గొంచుబడఁ గూర్పఁగ రాజులు మంత్రివర్గముల్
చిత్తములుబ్బ జిగుర్పఁగను శిష్యులునై గురుపూజ చేయఁగాన్. 316

చ. గురుచరలింగపూజ లొనఁగూర్పఁగ నుద్భటు కంతఁ గంతుసం
హరుఁడు ప్రసన్నరూపమున నన్నియుఁ దానయి నిత్యనేమముల్
జరుపఁగ వచ్చి తత్క్రియను సాంగముగా నొనరింపఁ జేసి యీ
కరణి నదృశ్యుఁడై వెలుఁగఁగా మహిమాన్వితుఁ డయ్యె నుర్వరన్. 317

గీ. తద్భవులలో సుబుద్ధి యన్ ధరణిసురుఁడు
సుగుణమణిగుణసౌభాగ్య సుందరి యను
పేరుగలిగినకూఁతురుఁ బెండ్లి చేసె
నుద్భటారాధ్యునకు నీశ్వరుంతు దెలుప. 318

వ. అట్లు గావున. 319

శా. శ్రీకంఠాపరమూర్తి దుర్మతలతాశ్రేణీలవిత్రింబు ను
శ్లోకున్ సంతత తత్త్వదర్శనపరున్ శుద్ధాత్ము నాచార్యచూ
డాకల్పంబు వినమ్రకల్పకము వేదాంతార్థనేతృత్వల
క్ష్మీకంజాసను సాంద్రభక్తిఁ గొలుతున్ శ్రీయుద్భటారాధ్యులన్. 320

మ. జనియించెన్ హరుమానసంబునఁ బిశాచత్వంబు మాన్పించి ది
వ్యనికాయంబుల శంభుమూర్తిఁ గనఁ జేయంజాలెఁ గైలాసశై
లనివాసంబునఁ గట్టెఁ బట్టము బుధశ్లాఘాప్రశస్తిం దటన్
జననపరిభవప్రద్యుమ్నముక్తి కతని శక్యంబె వర్ణింపఁగాన్. 321

సీ. పరశామాకరలబ్ధశబ్దతరంగవృత్తలచేఁ, బోలె విజ్ఞానవిస్ఫూర్తిఁ గాంచి
దృఢసత్ప్రభావవత్తీర్థోదకములచేఁ, బోలెఁ బావనవృత్తిఁ బొందఁజాలి
శారదారంభవిస్తృతేందురుచులచేఁ, బోలె నాహ్లాదంబు చాలఁ దాల్చి
చారుప్రభాసాంద్రజాతిరత్నములచేఁ, బోలె నలంకీర్తియాత్రీల మెఱసి

గీ. నరలు నిఖిలజగంబు లెవ్వానివిమలభవ్యగుణములచే నక్షత్రభాగ్యశాలి
వివిధసేవకసంకల్పదివ్యజనురక్షి, యుద్భటస్వామి యచ్యుతోద్యోగి వెలయు 322

సీ. ఆధ్యనీనులు చతురామ్నాయవీథికి, కాందిశీకులు పరనిందగు లెంచి
ధారావాహులు పుణ్యపరిపాకకలనచే, మర్మదర్శులు తత్త్వసారదృష్టి
కర్మఠు లఖిలసత్కర్మకల్పన గూర్చి, దానశౌండులు పెట్టఁ దగినవారలల
జాగరూకులు శంభుసంపూజనాకేళి, నైష్ఠికు లనవద్యనిష్ఠకలిమి
గీ. సకలదేశికరాజన్యమకుటమూర్త్న,రత్నకోరకమై బుధారాధ్యుఁడైన
యుద్భటారాధ్యవంశపయోధిఁ బుట్టె,నట్టిగురుచంద్రు లఖిలధర్మార్థవిదులు. 323

వ. ఇట్లఖిలజగద్గీయమానంబగు నమ్మహాభాగువంశంబ బతిశయసౌభాగ్యభాగ్యజన
కంబై క్రమక్రమంబునఁ బహుమాసత్త్వయాససంవత్సరంబు లతిక్రమించి వివేకం
బునకు నాకరంబును, విభవంబునకుఁ బ్రభవంబును, ధర్మంబునకుఁ గూర్మియు,
భద్రంబునకు ముద్రియు, బుణ్యంబునకు శరణ్యంబు నై పినాకశరాసనశాసనం
బున నాంగీరసబార్హస్పత్యభారద్వాజగోత్రంబునకుఁ బాత్రంబయ్యె నందు
కల్లోలినీపల్లవికునందు హల్లకోల్లాసకరుండగు వేల్పుపాలుపున విశాలాక్షీవల్ల
భుండు...మల్లికార్జునగురుం డుదయించు నతండు. 324

మ. ప్రణమద్భూపకిరీటకోటిఘటితప్రాక్షిప్తరత్నచ్ఛటా
ఘృణికిమ్మీరితపాదపద్ముఁడు బుధశ్రేణుంకరుం డింద్రవా
రణసంతానంచలరంగరంగదురుసారస్ఫారసత్కీర్తి ని
...మతత్త్వపారగుఁడు శ్రీరమ్యుండు సౌమ్యుం డిలన్. 325

క. ఆమల్లికార్జునగురుస్వామికిఁ బోలియగురుండు జనియించి దిశా
సామజకర్ణపుటీతట,చామరలలితాయమానసాంద్రయశుం డై. 326

సీ. శాంకరీదేవికి షణ్ముఖుండునుబోలె, నాపోలినార్యునర్ధాంగలక్ష్మి
యైనశాంకరికి స్వయంభువుగారు జన్మించు భద్రాంబికానేత యగుచు
... ... శ్రీభవానీభర్తయై మహోత్సాహనమున
గల్గువారలకు శంకరదేశికస్వామి, యావిర్భవించు నాయల్లుమతికి
గీ. గౌరమాప్రాణనాథుండు కంబయతుఁడు, సోమనాథయ్య యాయనసూనుఁ డొప్పు
లింగనారాధ్యుఁ డారాధ్యశేఖరవిభుఁడు, మల్లికావల్లభుఁడు కీర్తిపల్లవుండు. 327

శా. మానాథప్రణతాత్ముఁ డాత్మవిదుఁ డామ్నాయార్థసారైకసా
వనజిహ్వాంచలుఁ డంచితస్మృతికథావ్యాసుండు చార్వాకజై
ననదీపల్లభకుంభసంభవుఁడు జన్మం బొందు మల్లయ్యలిం
గనకున్ మల్లనకుం గుమారుఁడయి గంగాంబామనోభర్తయై. 328

ధైర్యుఁ డనుపర్వతపర్వసత్వైకి సత్ప్రభా
పాల్యుఁ డౌదార్యగుణుఁ డపారకృపాధరితంత్రబుద్ధి సం
పర్వాణనైనరత్నతరుభంగదదానగుణాఢ్యుఁ డుర్వరా
పార్వతినైన పార్వతికి భర్త బస(వ)మల్లికార్జునుం డిలన్. 323

కం. ఆగమవిద్యాత్మకుఁ డగు, నాగమునకు నాథుఁ డగుచు నానావిధస
ద్భోగము సేవింపఁజేయు పుణ్యుఁ డు, రాగము మాన్యుఁ డాయ్యెఁ బతి దానన్.

కం. విజయపతులకుఁ గలిగెడు, భూజనమందారశాఖి పురహరపూజా
భావితుఁడు పుణ్యఫల, శ్రీజన్మస్థలము చంద్రశేఖరుఁ డెలమిన్. 331

మ. గంగామౌళిపదాబ్జభృంగము మరుత్కాంతేష బావ స్థలో
త్తుంగస్థితపయోధరద్వయమతటీకోరుమ్మలవాటీమచ
ర్చాంగీకారసమూర్తినిధి త్రైవాణాగ్రముఖ్యుండు వే
దాంగార్థజ్ఞుఁడు చంద్రశేఖరుఁడు భవ్యప్రాభవుం డుర్వరన్. 332

సీ. చపలరోమోల్లాసంబుఁ గూర్పని తేజియయ్యు, దోషాకరత్వంబు దొరకఁ డెచట
విపులవాగ్వృత్తి దర్వీకరేశ్వరుఁ డయ్యు, జిహ్మసంచారంబు సేయఁ డెచట
కమలావివర్ధనోత్కంఠిత సూర్యుం డయ్యు, రాజదూరస్థితిఁ గోరఁ డెచట
దివ్యభోగస్ఫూర్తి దేవతాధిపుఁ డయ్యు, గోత్రవిభేదంబు (గూర్పఁ డెచట)

గీ. ... ... సురశాఖి యయ్యుఁ, గొయ్యాదనమున వర్తింపఁగోరఁ డెచట
సకలమంత్రరహస్యసిద్ధాంతవేది, చంద్రశేఖరగురురాజచక్రవర్తి. 333

శా. సాక్షాత్ శ్రీజనగిరికీర్తి పరమాత్మ ద్రాక్షాసమాన్వితా
యుగ్మోరోన్నతి చంద్రశేఖర ... ...
...ధ్య ...జాన్వాసి సు(తు)లఁ గాంచెన్ బుత్రులన్ మన్మనా
రాధ్యా ... ... పాత్రియయుక్తతుల్యన్. 334

క. ఇది యుత ... ... తిచేఁ డం
బొనరించు న ... , ... ఖిలమంగళసిద్ధున్. 335

క. సారమతుల్యులసజ్జనులు, వారికవస్తోత్రమున పఠింప రసమా
సామల (పొల)సూగులు, ... నవనీతు దాకఁ బొంగఁగా గేర్పనోకో!. 336

వ. కావున మహా ..... మాహేశ్వరాచార్యోత్తములు గావున
మద్భటారాధ్యుల చరితంబు వినుటకుఁ గాంక్ష చేసితిరి ఏను
నుపన్యసించితి నిందున గుణంబు పరిగ్రహించి ... ... తని సూత
శౌనకాదులకు మేదురామోదంబు సంపాదితంబు చేసి వారిచేత సంభావితుం
డయ్యె నిశ్చయంబుగం జనియె నని. ౮:

క. ఈకథఁ జదివిన వ్రాసిన, లోకులు భవబంధములకు లో ...
... ... నమహా, లోకంబున నుండఁగలరు లోకులు మెచ్చ

మ. అనహంకారనిరంకుశప్రతిభదివ్యశ్రీ సద్యస్తుల
స్తనకుంభద్వయగంధసారనవము ద్రాక్షాప్రానల్పశో
భనకీర్తిప్రియ విప్రరాజనపరా భా ... ...
... వాసిత్వవంశ శంభుపదసేవాపావనాత్మకా! ౩:

కో. ...నటందసమ నేత్రిజాతకీ, తటకోటి నిజటూలనినదధారాదజిహ్వో
ద్భటఘోరభాంకార, స్ఫుటఘటనా యాచకాఘుకోకతమ్రిటనా! ౩.

మా. ...శాలసుధీమణిజాలసంస్తుతసాంద్రకృపా
హార్యచలాచజితాంబుజబాంధవ, హారహిమోరసుధా...
హారసురాశరమహారసుకీర్తి, హాస్ఫటికేద్రిగ్రహాకులని
స్సార ... ..., రకసన్య సుధానిధీ. ౩.

గద్యము.

ఇది శ్రీమద్దేవేశ్వరగురువరేణ్యచరణారవిందసత్పరిణత సకలకళాభరణ
రామనార్యసుపుత్త్రి సకవిజనమిత్రి కుమారభారతీ
బిరుదాశ్రితమ రామలింగనామధేయ ప్రణీతంబైన
శ్రీమదుద్భటారాధ్యచరిత్రం బను మహా
ప్రబంధంబునందు సర్వంబును
తృతీయాశ్వాసము
సంపూర్ణము.